ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, ఫిబ్రవరి **21, 2002**

**11శా. స. VII స. వాల్యూం -- I నంబరు -- 4**

శకసంవత్సరము – **1923,** ఫాల్గుణం – **2**

*FRIDAY, THE 21st FEBRUARY, 2002*

11 L.A. VII S. VOL-- I No. - 4
2 - PHALGUN , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

LEGISLATURE SECRETARIAT
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : నాల్గవ రోజు )**
**గురువారము, ఫిబ్రవరి 21, 2002**
**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
(రాష్ట్రంలో నెలకొనివున్న కరవు పరిస్థితుల దృష్ట్యా పనికి ఆహారం పథకాన్ని జూన్ నెలాఖరుదాకా పొడిగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రభుత్వ తీర్మానంతో సహా)

2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు
   1. రాష్ట్రంలో న్యూమోనిక్ ప్లేగ్ వ్యాప్తి నిరోధకానికి తీసుకోవలసిన చర్యల గురించి
   2. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో వైస్‌ఛాన్సలర్ల నియామకం మరియు కార్యనిర్వాహకమండళ్లు తిరిగి ఏర్పాటు గురించి
6. 304వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము
   రాష్ట్రంలో కుటుంబనియంత్రణ అమలు గురించి
7. 2002–2003 సం .నకు బడ్జెట్ సమర్పణ

--------

**(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)**

**(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)**

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**

**అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవుల భర్తీ**

ప్రశ్న నెం.37(3845)

సర్వశ్రీ అయ్యాజీ వేమ మానేపల్లి (నగరం), కె.హరిబాబు(విశాఖపట్నం), ఎం.ఎస్.పార్ధసారధి(కదిరి), జి.రామకృష్ణారెడ్డి(పెద్దపల్లి), ఎం.ధర్మారావు(హన్మకొండ)

గౌరవనీయులైన న్యాయ, కోర్టుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని జిల్లా కోర్టులలో జిల్లా వారీగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (క్యాడర్) పోస్టులు ఖాళీగా వున్నవి ఎన్ని?

ఆ) పైన పేర్కొన్న పోస్టుల కోసం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, మహిళలకు ఏవేని రిజర్వేషన్ వుందా?

ఇ) పై ఖాళీ పోస్టులను ప్రభుత్వం ఎప్పటిలోగా భర్తీ చేస్తుంది?

ఈ ) అయితే ఆ నియామకం పదోన్నతి లేదా నేరు నియామకం ద్వారా జరుగుతుందా?

**న్యాయ, కోర్టుల శాఖ మంత్రి (శ్రీ పి.చంద్రశేఖర్)**

అ) ఆరు (6)

ఆ) లేదండి

ఇ) త్వరలో భర్తీ చేయడమవుతుంది

ఈ ) పదోన్నతి ద్వారా నియామకాలు జరుగుతాయి

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నియామకం రెండు విధాలుగా వుంటుంది. (1) టెన్యూర్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, (2) క్యాడర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు. నేను అడిగేది, రాష్ట్ర వ్యాప్తంగా వున్న జిల్లా స్థాయి కోర్టులో వున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులు ఎన్ని ఖాళీగా వున్నాయి, వాటిలో ఎస్.సి./ఎస్.టి./బి.సి./ వుమన్‌లకు రిజర్వేషన్లు వున్నాయా? అయితే గత ప్రభుత్వాలనుంచి ఈ ప్రభుత్వం వరకు టెన్యూర్ పోస్టులలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల నియామకం చేసే విషయంలో ఏ విధమైన రిజర్వేషన్‌ను పాటించడం లేదు. దాని విషయంలో కొత్తగా ఆలోచన చేసి సబార్డినేట్ జడ్జ్ కోర్టులోను, జిల్లా స్థాయి అడిషనల్ జిల్లా జడ్జ్ కోర్టులోనూ వున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నియామకం విషయంలో దళిత వర్గాలకు, రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుంచి ఈ రోజు వరకు కూడా రిజర్వేషన్ కల్పించడం గురించి ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం తీసుకోవడం జరగలేదు.

ఈ రోజు ఈ రాష్ట్రంలో వున్న ప్రభుత్వం దళిత వర్గాల సంక్షేమం కోసం ఆలోచన చేసే ప్రభుత్వం కాబట్టి ఈ ప్రభుత్వం కొత్తగా ఆలోచన చేసి దళితులకు, వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి, గిరిజనులకు, మహిళలకు, సబార్డినేట్ జడ్జ్ కోర్టులోనూ, జిల్లా జడ్జ్ కోర్టులోనూ జిల్లా స్థాయి అడిషనల్ కోర్టులోనూ వున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎపాయింట్‌మెంట్ విషయంలో కొత్తగా ఆలోచన చేసి, వారికి కూడా -- ప్యానెల్ టెన్యూర్ పోస్టులను 3 సంవత్సరాల కాల పరిమితితో నియామకం చేస్తారు -- అందులో ఎస్.సి., ఎస్.టి., బి.సి. లకు రిజర్వేషన్ పాటించే అవకాశం వుందా అని అడుగుతున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్ : అధ్యక్షా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులు జిల్లా కోర్టులో వుండేవి గ్రేడ్ 1 పోస్టులు. జిల్లా కోర్టులో ఎన్ని పోస్టులు వేకెంట్‌గా వున్నాయని అడిగారు, క్యాడర్ పోస్టులు 6 ఖాళీగా వున్నాయి. టెన్యూర్ పోస్టులకు సంబంధించి ప్రక్క కోర్టులో వుండే వారిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టుకోవడం జరుగుతుంది, టెన్యూర్ పోస్టులలో రిజర్వేషన్ పాటిస్తున్నాము. ఎందుకంటే జోనల్ సిస్టమ్ పెట్టుకున్నాము. జిల్లా కోర్టులకు సంబంధించి కొంత కన్‌ఫ్యూజన్ వచ్చి, జోనల్ సిస్టమ్ పెట్టుకున్నాము. జోనల్ సిస్టమ్‌లో రిజర్వేషన్ పెట్టుకున్నాము, ఖచ్చితంగా అమలు చేస్తున్నాము. ప్రపోజల్స్ మాత్రం జిల్లా జడ్జ్ పంపిస్తారు. గవర్నమెంట్‌కు ఏమీ సంబంధం వుండదు. జిల్లా కలక్టర్, గవర్నమెంట్‌కు పంపిస్తారు. వన్ ఎమాంగ్ ది ప్యానెల్ వారి బయోడేటాలను చూసి, ఎపాయింట్‌మెంట్ చేయడం జరుగుతుంది.

శ్రీ అయ్యాజీ వేము, మానేపల్లి : అధ్యక్షా, ప్యానెల్ తయారుచేసే దాంట్లో 3 వర్గాలకు చెందిన వారి పేర్లను పిలవడంతో, రాజకీయంగా పలుకుబడి వుండే వ్యక్తులను మాత్రమే నియమించడం జరుగుతోంది. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టు ఫలానా చోట వుందని నిర్ధారించడానికి వీలు వుంటుందా అనేది ఖచ్చితంగా చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, క్వశ్చన్‌లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లేని కోర్టుల సంఖ్య జిల్లాలవారీగా ఎంత అని అడిగాము. వారు ఆ వివరాలు ఇవ్వలేదు. అదే రకంగా మొత్తం ఖాళీల సంఖ్య ఎంత? ఈ జిల్లా జడ్జెస్ ఎవరైతే వున్నారో, వారు హైకోర్టుకు పదోన్నతి పొందవలసిన వారు చాలా మంది వున్నారు. మనం ప్రభుత్వం తరపున ఖాళీలను పూర్తి చేయడం కోసం, క్యాడర్ పోస్టులలో వున్న ఖాళీలలో 1/3 కూడా ఫిలప్ చేయ లేదు. వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం తరపున చర్యలు తీసుకున్నారా, లేకపోతే ఎప్పుడు తీసుకుంటారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం): అధ్యక్షా, అసలు ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు చాలా తక్కువగా ఇస్తున్న మాట వాస్తవం. అందులో రెండవ ప్రశ్నకు సంబంధించి whether there is any reservation for S.C., S.T., B.C. and women అంటే 'నో సర్' అని క్లియర్‌గా చెప్పారు. ఒకవైపు గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి ఈ రిజర్వేషన్లు ప్రైవేటు రంగానికి కూడా వర్తింపజేస్తే బాగుంటుందని ఒక చక్కటి సందేశాన్ని ఇచ్చిన సందర్భంలో కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన, దళిత, గిరిజన వర్గాలకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఈ ప్రశ్న మీద కనీసం కన్సిడర్ చేస్తామనే మాట చెప్పకపోవడం చాలా విచారకరం. అందుకని రిజర్వేషన్‌ను పాటించేలా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు (సిద్దిపేట): అధ్యక్షా, వేముగారు చెప్పింది నూటికి నూరుపాళ్లు కరెక్ట్. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించకపోవడం వల్ల బలహీన వర్గాలకు కాని, దళిత వర్గాలకు కాని ప్రాధాన్యం లేని సందర్భాలు చాలా వస్తున్నాయి. అది కల్పించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది అనేది ప్రక్కన పెడితే, డెఫినెట్‌గా సామాన్యులకు న్యాయం జరగాలంటే -- గిర్‌గ్లానీ కమిషన్ చాలా సీరియస్‌గా పాయింట్ అవుట్ చేసింది వారి రిపోర్ట్‌లో, న్యాయ శాఖలో సిక్స్‌పాయింట్ ఫార్ములాను చాలా దారుణంగా ఉల్లంఘిస్తున్నారని. ఇందులో సిక్స్ పాయింట్ ఫార్ములాను గిర్‌గ్లానీ రిపోర్ట్ ఆధారంగా ఇంప్లిమెంట్ చేయడానికి గవర్నమెంట్ ఏమైనా ఇనీషియేషన్ తీసుకుంటుందా లేకపోతే పాత ప్రకారం చేస్తారా?

డా. జి.కుతూహలమ్మ (వేపంజేరి): అధ్యక్షా, జిల్లా కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను ఎప్పటి నుంచి తీసుకుంటున్నారు? అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎస్.సి, ఎస్.టి., మహిళా వర్గాలలో క్వాలిఫై అయిన వారు రాష్ట్రం మొత్తం మీద వున్నారు. వారిని రెండవ సారైనా, ఈ ప్రశ్న ఉత్పన్నమైన తరువాతైనా నియమించేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్): గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో స్పష్టత లేదు. ఎస్.సి., ఎస్.టి. రిజర్వ్‌డ్ క్యాటగిరీస్ వారికి సంబంధించినంత వరకు అర్హులైన వారు లేరని అనడం విచారకరం. ఎందుకంటే, మోర్ దేన్ 5 ఇయర్స్ ఎ.పి.పి.ఒ.కు సరిపోతుంది, మోర్ దేన్ 3 ఇయర్స్‌కు మొఫసిల్ కోర్టులో పనిచేసే వారికి సరిపోతుంది. ఈ రోజు అభ్యర్థులు ఎక్కువ మంది వున్నారు. నేను మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. ఒక ఎ.పి.పి.ఒ. మా నల్గొండ జిల్లాలోనే 2, 3 మెజిస్ట్రేట్ కోర్టులు తిరుగుతున్న పరిస్థితులు వున్నాయి. వారానికి రెండు రోజులు, మూడు రోజులు తిరుగుతున్న సందర్భం వుంది. ఇట్లా అయితే మీరు క్రైమ్‌ను ఎట్లా నివారిస్తారు? మీ అంతట మీరే నివారిస్తారా? కోర్టులో కేసులు ఎట్లా డిస్పోజ్ అవుతాయి?

ఈ విషయం మీరు అర్థం చేసుకోరు. ప్రత్యేకించి బలహీన వర్గాలకు సంబంధించిన విషయంలో, జుడిషియరీలో మాత్రమే క్లియర్‌గా ఇవ్వడం లేదు. ఇంతకు ముందర కమీషన్ రిపోర్ట్ గురించి చెప్పారు. కనీసం మంత్రిగారు బలహీన వర్గాల వారి పేరుతో ఎన్నికయ్యారు కాబట్టి క్లియర్‌గా ఈ విషయాన్ని చూడకపోతే అన్యాయం జరిగినట్లే అవుతుంది.

శ్రీ పి.చంద్రశేఖర్ : అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు చెప్పిన దానికి, మేము పార్టీ పేరు మీదే ఎన్నికయ్యాము, బలహీన వర్గాల పేరు మీద కాదు. రాజకీయ పార్టీ పేరు మీద కొట్లాడతాము కాని, కులాల పేరు మీద కాదు, అది తప్పు. ఇక్కడ కొంత కన్‌ఫ్యూజన్ క్రియేట్ అయింది. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్ అంటే అది గ్రేడ్-1 పోస్టు. దీంట్లో 3, 4 రకాలున్నాయి. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్ 2, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్ 1. ఎ.పి.పి.ఒ., సీనియర్ ఎ.పి.పి.ఒ., మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ఉంటారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్ 2 సబార్డినేట్ జడ్జ్ కోర్టులో వుంటారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్ 1 జిల్లా కోర్టులో వుంటారు.

ఇక్కడ ప్రశ్న జిల్లా కోర్టులలో ఖాళీగా వున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గురించి అడిగారు. గ్రేడ్ 1కు సంబంధించి ఆన్సర్ ఇవ్వడం జరిగింది. జిల్లాల వారీగా ఆన్సర్ చెప్పడం జరిగింది. 6 పోస్టులు ఖాళీగా వున్నాయని క్లియర్‌గా చెప్పడం జరిగింది. అడిషనల్ సెషన్స్ కోర్టు, ఏలూరు, అడిషనల్ సెషన్స్ కోర్టు, వరంగల్లు, అడిషనల్ సెషన్స్ కోర్టు, కరీంనగర్, అడిషనల్ సెషన్స్ కోర్టు, మహబూబ్‌నగర్, అడిషనల్ సెషన్స్ కోర్టు, రంగారెడ్డిలలో ఆ పోస్టులు ఖాళీగా వున్నాయి.

ఉ.8.40

దీనిలో ఏలూరు కేసు అపాయింట్‌మెంట్ కోసం కోర్టులో పెండింగ్‌లో ఉంది. అదివరకూ వారు తనకు ఇవ్వాలని వెళ్లారు. మ్యాటర్ పెండింగ్‌లో ఉంది. మిగతా వారికి డిపిసి కూర్చుని గ్రేడ్ 2 నుండి ప్రమోషన్ ఇస్తారు. ఆ రిజర్వేషన్ విషయంలో కన్‌ఫ్యూజన్ ఉంది. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్2 పోస్టుకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ 30 శాతం. మిగతా 70 శాతం ఏపి2 ప్రమోషన్ ఇస్తారు. తప్పకుండా ఆ 30 శాతంలో ఏపి2కి 100 శాతం రోస్టర్ సిస్టం మెయిన్‌టైన్ చేయడం జరుగుతుంది. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్ 1 పోస్టుకు ప్రమోషన్ ద్వారా మాత్రమే తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి ప్రమోషన్‌లో రిజర్వేషన్ ఉన్నవారు ఆటోమ్యాటిక్‌గా వస్తారు. సెపరేట్‌గా క్యాస్ట్‌వైజ్ రోస్టర్‌వైజ్ ఉండదు. సీనియారిటి పైన వస్తారు కాబట్టి చెప్పడం జరిగింది. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ జిల్లా కోర్ట్‌లో ఉండే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌కు రిజర్వేషన్ లేదు. కాని ప్రమోషన్ మీద గ్రేడ్2 వస్తే వారు ఆటోమ్యాటిక్‌గా వస్తారు. కాబట్టి రిజర్వేషన్ మెయిన్‌టైన్ అవుతుంది. మిగతా టెన్యూర్ పోస్టులకు వస్తే చేయడం జరిగింది. దానిలో రిజర్వేషన్ సిస్టం మెయిన్‌టైన్ చేస్తున్నాము. జిల్లా స్థాయి పెట్టినప్పుడు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్ట్ ఉన్నప్పుడు అక్కడ లా ఆఫీసర్‌ని అపాయింట్ చేయాలంటే, మహిళలు లేనప్పుడు కంపల్‌సరీగా చేయలేము. ప్యానల్‌లో పేరు లేకపోతే ఏమీ చేయలేము.

కాబట్టి జోనల్ సిస్టమ్ పెట్టాము. ఎంటైర్ జోన్‌లో ఏ జిల్లాలోకానీ ఏ కోర్ట్‌కానీ టోటల్ స్ట్రెంగ్త్ వల్ల జోన్ తీసుకొని దానిలో రిజర్వేషన్ మెయిన్‌టైన్ చేయడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాము. ఆ ప్రకారంగా చేయడం జరుగుతుంది. దానిలో ఎలాంటి ఇబ్బంది లేదు. ప్రత్యేకంగా మహిళలకు కోర్ట్ పెట్టడం జరిగింది. మహిళా క్యాటగిరిని మెయిన్‌టైన్ చేస్తున్నాము. జోనల్‌వైజ్ చేస్తున్నాము కాబట్టి ఏ జిల్లాలో పోస్ట్ వస్తుందో తెలియదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: జిల్లా జడ్జెస్‌కు హైకోర్ట్‌లో పదోన్నతి కోసం వారి కోటా పూర్తిగా లేదు. వారు ఇక్కడ నుండి అక్కడకు ప్రమోట్ అయితే ఇక్కడ ఖాళీలు అవుతాయి. ఇక్కడ ఎక్కువ మంది చేయడానికి వీలు ఉంది. కాబట్టి ఆ జడ్జెస్ ప్యానల్ పంపించడం లేదు. హైకోర్ట్‌లో జిల్లా జడ్జస్ అంటే ప్రమోషన్ కావాలి. దానిలో 1/3వవంతు కూడా ఈనాడు భర్తి కాలేదు.

ఇక్కడ ఖాళీలు అవుతాయి.  ఎప్పుడూ ఖాళీలు ఉండే పరిస్థితి రాకుండా ఒకటేసారి అదీ, ఇది  రెండూ చేయమనండి.  దాని గురించి చెప్పమనండి.

శ్రీ పి. చంద్రశేఖర్ః  జిల్లా జడ్జెస్ ప్రమోషన్ హైకోర్ట్‌ది.  మన ప్రభుత్వానికి సంబంధం లేదు.  జిల్లా జడ్జ్‌గా పని చేసే వారి నుండి హైకోర్ట్ అపాయిట్‌మెంట్ చేయడం సీనియారిటి ప్రకారంగా హైకోర్ట్‌లో డిపిసి కూర్చుని వారి ప్యానల్ తయారుచేసుకుంటారు.  దీని తరువాత ప్రభుత్వం కు పంపిస్తారు.  ఫలానా వారిని ప్రమోట్ చేయండని చెప్పడానికి ప్రభుత్వానికి ఏ అధికారమూ లేదు.  జిల్లా జడ్జెస్ ఎవరు ప్రమోషన్ మీద రావాలనేది హైకోర్ట్‌లో ఉంటుంది.  వారు పంపిస్తారు.  మనం యాక్సెప్ట్ చేస్తాము.  ఎన్ని పేర్లు వస్తే అన్ని పేర్లు వస్తాయి.  అది సెంట్రల్ గవర్నమెంట్‌కు పోవలసి వస్తుంది.   హైకోర్ట్‌వారు పంపిస్తే మనకు ఏ విషయంలోనూ అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః  నేను అడిగిన ప్రశ్నను పక్కనపెట్టి వేరేది చెబుతున్నారు...

శ్రీ పి. చంద్రశేఖర్ః  అడిగినదానికి జవాబు చెబుతున్నాను.  వేరేవి అడిగితే మావద్ద సమాచారం ఎక్కడ ఉంటుంది.  ఆ ప్రశ్నను సెపరేట్‌గా వేయమనండి.  ఇక్కడ ప్రశ్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ గురించి అడగడం జరిగింది.  మొత్తం లా డిపార్ట్‌మెంట్ గురించి అంటే బడ్జెట్‌లో మాట్లాడమనండి.  నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః  ఇది రిలవెంట్ ప్రశ్న.  ఈనాడు చాలా కోర్ట్‌లలో  జడ్జెస్ లేరు.  కాబట్టి చాలావరకూ కేసులు పేరుకు పోయాయి.  అడిషనల్ లా జడ్జస్, డిస్ట్రిక్ట్ జడ్జస్ ఒకేసారి ఖాళీలు కాకుండా ఒకటేసారి కాంప్రెహెన్సివ్‌గా ఆలోచన చేయాలని అడుగుతున్నాను.  ప్రభుత్వ రెస్పాన్సిబిలిటి ఇది...

మేడమ్ స్పీకర్ః  ప్రశ్న జడ్జెస్‌కి సంబంధించింది కాదు.  మీరు అడిగిన దానికి వారివద్ద సమాచారం ఉండాలికదా? డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీ పి. చంద్రశేఖర్ః  సభ్యులు ఇచ్చిన సూచనను హైకోర్ట్‌కు తెలియచేస్తాము.  వారు చూసుకుంటారు.  రిజర్వేషన్‌లో ఎటువంటి ఇబ్బందీ లేదు.  క్యాడర్ పోస్ట్‌కి మాత్రం సంబంధించింది చెప్పడం జరిగింది.  ఆరు పోస్టులు ఖాళీలు అయినాయి. ప్రమోషన్‌కి సంబంధించినవి.  చేస్తాము.

శ్రీ కె. చంద్రశేఖరరావుః  నాకు సరిగ్గా జవాబు రాలేదు...

శ్రీ పి. చంద్రశేఖర్ః  ప్రత్యేకించి ఫలానా కోర్ట్‌లో పోస్ట్ చేయడానికి వీలుంటుందని వారన్నారు.  జోనల్ సిస్టం అడిగారు. చెప్పాను.  జోనల్ సిస్టం పెడతాము.  తెలంగాణా ప్రాంతం అంటే ఆ జోనల్‌లో ఆ ప్రాంతం వారు అపాయింట్‌మెంట్ అవుతారు. వేరే వారు అవ్వడానికి వీలు లేదు.  గెజిటెడ్ ఆఫీసర్ పోస్ట్ జోనల్ అపాయింట్‌మెంట్ జరుగుతుంది.  టెన్యూర్ పోస్ట్ మాత్రం ఏ జిల్లాకు అయితే వారికే అవుతుంది.  వేరే జిల్లాకుగానీ, ఇంకొక జిల్లాకుగాని అవ్వడానికి లేదు.  క్యాడర్ పోస్ట్‌మాత్రమే ప్రమోషన్ మీద వేరే జిల్లాకు వెళతారు.

శ్రీ కె. చంద్రశేఖరరావుః  నా ప్రశ్న చాలా సింపుల్.  ప్రభుత్వం అపాయింట్ చేసిన గిర్‌గ్లానీ కమీషన్ న్యాయశాఖలో సిక్స్ పాయింట్ ఫార్ములా గ్రాస్ వాయిలేషన్ ఉందని స్పష్టంగా చెప్పారు.  న్యాయశాఖలో నియామకాలకు సంబంధించిన ప్రశ్న. ప్రభుత్వం ఏమయినా యాక్షన్ ఇనీషియెట్ చేశారాలేదా.  ఇది చాలా సింపుల్ క్వశ్చన్.

శ్రీ పి. చంద్రశేఖర్ః  అపాయింట్‌మెంట్స్ న్యాయశాఖలో చాలా ఉన్నాయి.  వారు క్లరికల్ అడుగుతున్నారా?  అసలు ఏది అడుగుతున్నారు.  అది క్లియర్‌గా అడగమనండి....

శ్రీ కె. చంద్రశేఖరరావుః  అన్ని అపాయింట్‌మెంట్స్....

మేడమ్ స్పీకర్ః  ప్రశ్నకుసంబంధించింది చెప్పగలరు.  మొత్తం అడగరాదు. ..

శ్రీ పి. చంద్రశేఖర్ః  వారు చెప్పింది రిపోర్ట్ చూసి పరిశీలిస్తాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః  రిజర్వేషన్ కల్పించడం లేదు.  మేము రిక్వెస్ట్ చేశాము.  సమాధానం లేదు...

శ్రీ పి. చంద్రశేఖర్ః  నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది.  చెప్పేటప్పుడు వినరు.  నేను చెప్పాను.  రిజర్వేషన్ సిస్టం గురించి చెప్పాను.  నేను రిపీట్ చేస్తున్నాను.  ఇప్పుడయినా వారిని వినమనండి.  జిల్లా కోర్ట్‌లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్ట్అని గ్రేడ్1 అవి ఎలా భర్తీ చేస్తారంటే బై ప్రమోషన్ ఫ్రమ్  అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,  గ్రేడ్2 పోస్ట్‌కు రిజర్వేషన్ ఉంది. దాని ప్రకారంగా చేస్తున్నాము. గ్రేడ్1 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కాదు.  అపాయింట్‌మెంట్ రోస్టర్ ప్రకారంగా వారంతా ప్రమోషన్‌లో వస్తారు.  గ్రేడ్1 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ లేదు.

( అంతరాయం)

## 'పనికి ఆహార కార్యక్రమము' ను పొడిగించుట

ప్రశ్న నం .38 (4166 )

Sri Gadde Babu Rao (Cheepurupalli) - Will the Hon'ble Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that employment has been provided to labourers under food for work programme.
b) Whether there is any proposal with the Government to extend the said programme upto July.
c) Whether the same has been forwarded to the Central Government; and
d) If so, the details thereon?

MINISTER FOR REVENUE(SRI P.ASHOK GAJAPATHI RAJU):

a) Yes.

b) Government of India have sanctioned programme upto 31st March, 2002. The State Government has requested the Government of India to extend the programme upto 15th June, 2002.
c) Yes.
d) The Government of India was requested to extend the programme upto 15-6-2002. As the next monsoon rain will start after 15-06-2002, the Government of India was requested to extend the programme upto 15-06-2002 only.

శ్రీ గద్దె బాబూరావుః ఇది చాలా అవసరమయిన విషయం. తమకు తెలిసిన విషయం. పనికి ఆహార పథకం కార్యక్రమం రాష్ట్రంలో అతి ముఖ్యమయినది. ఇప్పుడు అతివృష్టివలన, అనావృష్టి వలన కరువు ఉన్న ఈ పరిస్థితుల్లో ఈ పనికి ఆహారం పథకం ఒక వరంలాగా ఉంది. ఈనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కేంద్రం నుండి బియ్యాన్ని తెచ్చి పేదలను ఆదుకోవడం జరుగుతోంది. ఈ కరువు రోజులలో ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ పథకం లేనట్లయితే ఊళ్లూళ్లు వలస వెళ్లేవారు. ఈనాడు వారందరిని విజయనంతంగా వలస పోకుండా చూడగలుగుతున్నాము. దీనివల్ల మట్టిరోడ్లు, గ్రామీణ రోడ్లు, లింక్‌ఛానల్స్, ఫీడర్ ఛానల్స్ మొదలయినవి చేసుకోవడం జరిగింది. దీనివల్ల ఇప్పటివరకు రు.51లక్షల పనులు శాంక్షన్ అయినాయి. అందులో రు.38 లక్షల పనులు గ్రౌండ్ చేయడం జరిగింది.

( అంతరాయం )

ఉ.8.50

నన్ను ప్రశ్న అడగనివ్వండి. నిన్న రెడ్యానాయక్ గారి నాయకత్వంలో ఆ జిల్లాకి సంబంధించిన ఎమ్.ఎల్.ఏ. లందరూ, ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చి ఈ పథకం బాగా ఉందని, అన్ని పార్టీల ఎమ్.ఎల్.ఏ.లము కలిసి పని చేసుకొంటున్నామని చాలా అభివృద్ధి చేశామని చెప్పారు. వారి జిల్లాకి ఎక్కువగా బియ్యం ఇవ్వండని కోరారు. ఈ పథకాన్ని మార్చి వరకు పొడిగించామని అన్నారు. ఈ పథకాన్ని జూన్, జూలై వరకు పొడిగించడానికి మీరు కేంద్ర ప్రభుత్వానికి ఏమైన ప్రతిపాదన పంపించారా? పంపిస్తే వారిచ్చిన సమాధానం ఏమిటి? అవసరమైతే మనం ఒక రిజొల్యూషన్‌ని పాస్ చేసి చేయాలని కోరుతున్నాను.

కర్నాటక రాష్ట్రంలో ఒక లక్ష టన్నుల బియ్యాన్ని వాడుకోకుండా ఉండి, వారు మన రాష్ట్రం వచ్చి ముఖ్యమంత్రి గార్ని మీరు ఏ విధంగా వాడుకొంటున్నారని అడిగి తెలుసుకొంటున్నారు. ఈ పథకాన్ని జూలై వరకు పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, ఈ పథకాన్ని పొడిగించమని మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. వారు తొలుత డిసెంబరు వరకు పొడిగించారు. తరువాత మార్చ్ వరకు పొడిగించారు. మేము జూన్ వరకు పొడిగించమని అడుగుతున్నాము. And we are still requesting them and we hope that they will oblige so that we will be able to generate more works and we are satisfied that within the same year we will be able to generate man-hours. The rest whatever the Member has said, we have no objection and we have no differences on that.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్) :- అధ్యక్షా, నా అభిప్రాయంలో పనికి ఆహార పథకం మంచి పథకం అని చెపుతున్నాను. ఈ పథకాన్ని పెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యంగా వాజ్‌పేయి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పథకాన్ని పొడిగించాలి. మా కాంగ్రెస్ సభ్యులను చిన్న చూపు చూస్తున్నారు. అడిగినంత ఇవ్వడం లేదు. అందుకని ముఖ్యమంత్రి గార్ని స్వయంగా కలిసి మా జిల్లాకి ఎక్కువ ఇవ్వమని అడిగాము. మా ప్రాంతంలో హ్యామ్‌లెట్స్, తండాలు ఎక్కువగా ఉన్నాయి. రోడ్లు కావాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీలు ఇంతవరకు ఇవ్వలేదు. కనీసం పనికి ఆహార పథకాన్ని ఇవ్వమని అడిగాము. దీంట్లో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగినట్లు పేపర్‌లో వచ్చింది. ప్రొక్లేన్స్ వాడకుండా కూలీలకు పని కల్పించాలి. ముఖ్యమంత్రి గారు స్పందించి అందరికీ సమానంగా ఇవ్వాలి . ప్రజా ప్రతినిధులకు, జడ్.పి.టి.సి.,

మండలాధ్యక్షులకు, ఎమ్.ఎల్.ఏ. లకు ఇవ్వండి. పథకం బాగా జరిగేట్లు చూడండి. వారి అనుంగు శిష్యులకే ఇచ్చుకొంటూ, మా పై చిన్న చూపు చూడవద్దని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఈ పనికి ఆహార పథకం మంచిది. దీని ద్వారా ప్రజలకు ఉపాధి జరుగుతోంది. రోజూ కూలీకి వస్తుంటే రోజూ పది కేజీల బియ్యం ఇవ్వాల్సి ఉంది. మా కరీంనగర్ జిల్లాలో 15 రోజులైన తరువాత కూలీలకు బియ్యం ఇవ్వడం జరుగుతోంది. ఈ పథకం ద్వారా తిండి లేని వారు ఉపాధి కోసం పనికి వెళుతున్నారు. బియ్యాన్ని ఒకసారి డీలర్స్ ద్వారా, మరో మారు కాంట్రాక్టర్లు కూపన్స్ ద్వారా పంపిస్తున్నారు. కొన్ని చోట్ల ఇట్లా చేయడం వల్ల ఇబ్బందులు జరిగి కూలీలకు డైలీ బియ్యం ఇవ్వడానికి ఇబ్బంది అవుతోంది. దీని ద్వారా అవకతవకలు ఇరిగే అవకాశం ఉంది. కాబట్టి సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జి.ఉమ(తెనాలి) :- అధ్యక్షా, మా గుంటూరు జిల్లాలో రాజకీయాలకు అతీతముగా, పార్టీలకు అతీతంగా, శాసనసభ్యులందరం ఈ పథకాన్ని ఎంతో చక్కగా ఉపయోగించుకొంటున్నాము. డెల్టా ప్రాంతములో మినుము పంట తీసిన తరువాత రైతులకు ఉపయోగపడే డొంకలు బాగు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈ పథకం కనీసం జూన్ వరకైనా పొడిగించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగార్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(నరసన్నపేట) :- అధ్యక్షా, పనికి ఆహార పథకం పెట్టారు బాగుంది. పని అయిడెంటిఫై చేసిన తరువాత, పని ప్రారంభించిన నెల రోజుల తరువాత బియ్యం ఇస్తున్నారు. పేద వారికి బియ్యం వందశాతం ఇందులో చేరడం లేదు.

(అంతరాయం)

వాస్తవాన్ని అంగీకరించకపోతే ఎట్లా? ఈ సమస్యకు పరిష్కారం కనుక్కోవాలి. రూ. 5.60 పైసలకు ఏ బీద వాడికి బియ్యం ఇచ్చే సిస్టం ప్రస్తుతానికి క్రింది స్థాయిలో లేదు. నెల రోజుల పని జరిగిన తరువాత సూపర్వైజర్ పని కొలిస్తే, వారు బియ్యం గింజలిస్తే వారు తీసుకొనే పరిస్థితి లేరు. బియ్యం నేరుగా మిల్స్‌కి వెళుతోంది. అందరూ పంచుకొంటున్నారు. రూ.5.60 పైసలకు బియ్యం ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారో , ఆ ఫేర్ ప్రైస్ షాప్స్ ద్వారా బీదవారికి వైట్ కార్డు హోల్డర్స్‌కి రూ.5.60 పైసలుకు ఇప్పించండి. ఆ వచ్చిన డబ్బుతో మీరు ఈ కార్యక్రమం చేయండి. పని అయిడెంటిఫై చేయడం లేదు. తినే వారు తినడానికే కొంతమంది ఉపాధిగా పెట్టుకొన్నారు. నిజంగా పని జరిగినా, రూ.5.60 పైసలకు కూలీలకి బియ్యం అందించే పరిస్థితి లేదు. ఇది ఆలోచన చేయాలి. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ఏమైనా ఉన్నాయా ? దీన్ని మాడిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ కార్యక్రమం గురించి ఆలోచిస్తే, రాష్ట్రంలో 930 మండలాల్లో కరవు రావడంతో కేంద్రాన్ని డబ్బు సహాయం చేయమని కోరడం జరిగింది. కేంద్రం తన వద్ద డబ్బు లేదని ' పనికి ఆహార పథకం ' క్రింద బియ్యం ఇస్తామని చెప్పారు. మొదటి విడతగా మూడు లక్షల మెట్రిక్ టన్నులు, ఇప్పటి వరకు 16 లక్షల50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం తీసుకు రాగలిగాము. ప్రతిసారి మూడు నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వస్తున్నాయంటే ఇక్కడ నుండి ఢిల్లీలోని వారితో ఫాలోఅప్ చేయడం, ప్రధాన మంత్రి గారు నేరుగా జోక్యం చేసుకోవడం జరిగింది. మిత్రులు చెప్పినట్లు కేంద్రం నుండి అగ్రికల్చర్ సెక్రెటరీ గారు ఇక్కడకు వచ్చి చాలా గ్రామాలు తిరిగి, నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు తెలుసుకొన్నారు. వారు ఫలానా ఫలానా ఊళ్లో పనిచేయడం జరిగిందని, ఈ బియ్యం ఇచ్చారని చూపించారు. ఆయన ఆంధ్ర రాష్ట్రములో పనికి ఆహార పథకం బాగా అమలౌతోందని, ఈ రాష్ట్రానికి పూర్తిగా సహకరించాలని వ్రాయడం జరిగింది. ఈ రోజు నాలుగు లక్షల టన్నులు తెస్తున్నామంటే నేను 15,16 పర్యాయాలు ఫోన్ చేసి, అన్ని చోట్లా ఫాలో అప్ చేయడం జరుగుతోంది. రాష్ట్రములో కరవు, పేదరికం ఉంది. కనీసం బియ్యం వస్తే రాబోయే ఒక సంవత్సరం వీరందరికి ఉపయోగపడుతుంది. కనీసం లేబర్ రెండు

పూటల తిండి తినగల్గుతారని ఆలోచిస్తున్నాము. మీ దగ్గర ఎక్కడైనా మిస్‌యూజ్ అవుతోందా అని చాలా మంది కాంగ్రేస్ పార్టీ ఎమ్.ఎల్.ఏ.లను అడిగాము. కాస్త వెనకు ముందు బియ్యం వస్తోందే తప్ప ఎక్కడా మిస్‌యూజ్ కాలేదని వారు నాదగ్గర చెప్పారని తెలియజేస్తున్నాను.

ఉ.9 .00

మీరు ఏదయితే చెప్పారో ఆ పేర్లు రాసి యివ్వండి. నేను తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను. కొంత మంది కావాలని ఫీల్డ్‌లో వుంటే ఒకటి మాట్లాడుతున్నారు, ఇక్కడ వుండి ఒకటి మాట్లాడుతున్నారు. కావాలనే ఈ పథకం బాగా జరుగుతూ వుంటే దానిని రానీయకుండా చేయాలని తప్ప యింకోటి కాదని నేను తెలియజేసుకుంటున్నాను.

నేను ఒక ఏజన్సీ కాదు 4,5 ఏజన్సీలను ఫీల్డ్‌లో పెట్టాను. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ గాని, ఇండిపెండెంట్ స్టాఫ్ ఇంజనీరింగ్ స్టాఫ్‌ని 10 శాతం వర్క్ వెరిఫై చేయమని చెప్పాము . వారు చేశారు. అదేవిధంగా విజెలెన్స్ డిపార్ట్‌మెంట్‌ని నెలవారీగా యిన్ని కేసులు అని తీసుకుని వెరిఫై చేయమని చెప్పాము. వారు వెరిఫై చేశారు. ఆ విధంగా చెక్ చేసి యిప్పుడు చాలా వరకు ఈ పనిలో చాలా మంది పైన కేసులు పెట్టడం జరిగింది.

అందులో ఎమ్ఆర్ఓ లపైన 3, ఎమ్‌డిఓల పైన 20, విఎఓ లపైన 3, విడిఓ లపైన 1, డెప్యూటీలపై 4, ఐఎస్‌పి డిర్ట్‌మెంట్‌లో ఎఇ లు– 4, ఎఇ పంచాయత్ రాజీ –121, ఎఇ ఆర్ అండ్ బి –3, ఎఇ ఆర్‌డబ్ల్యు ఎస్ –3, ఎమ్ఇఓ –1, ఎమ్ఆర్ఐ –1, ఇఎసిఎస్ –1, వనసంరక్షణ సమితి –1, అటెండర్ –1, మండల ఇంజనీరింగ్ స్టాఫ్ –1, ఫారెస్ట్ సెక్షనాఫీసర్స్ – 5 చొప్పున ఈ విధంగా మొత్తం చూసినట్లయితే 247 మీద కేసులు పెట్టడం జరిగింది. అదే విధంగా ఫెయిర్‌ప్రెయిస్ షాప్స్ –62 పై యాక్షను తీసుకుంటున్నాము. రైస్ మిల్లర్స్ – 35 మంది పై కేసులు పెట్టాము. నేను కోరేదేమంటే మీరు సమాచారం రిటెన్‌లో యివ్వండి.

ఇటీవల 'డయల్ యువర్ సిఎమ్' కార్యక్రమంలో నేను ఈ ఇష్యూ గురించి మాట్లాడటం జరిగింది. అందులో కనీసం ఒక్కరు కూడా ఈ విషయాలపై వారు చెప్పిన విధంగా చెప్పలేదు. చాలా మంది పని చాలా బాగా జరుగుతోంది అన్నారు. మాకు చాలా సంతోషంగా వుంది అన్నారు. రాబోయే రోజులలో కూడా అంటే జూన్ వరకు పనులు జరుగుతాయి. గ్రామాలలో రోడ్లు, మురికి కాలువలకు, అప్రోచ్ రోడ్స్, నీరు – మీరు క్రింద చాలా కార్యక్రమాలు జరుగుతున్నాయి ఆ విధంగా చాలా మంది ముందుకు వచ్చారు.

మీరు మీటింగులు ఎక్కడ పెట్టారో చెప్పమన్నారు. ఎక్కడో కాదు అన్ని జిల్లాలలోనూ మీటింగులు పెట్టడం జరిగింది . రాష్ట్ర స్థాయిలో కూడా మీటింగులు పెట్టమని చాలా స్పష్టమైన ఆదేశాలు యిచ్చాము. అలాగే ఆల్ పార్టీ మీటింగులు జిల్లాలో చూసినట్లయితే – కృష్ణా జిల్లాలో తేదీ. 29–9 నెలలో,తేదీ 23–11 నెలలో శోభనాద్రీశ్వర రావు మీటింగులు నిర్వహించారు. అలాగే నిజామాబాద్‌లో తేదీ 26 – సెప్టెంబరు నెలలో, తేదీ 17 – అక్టోబరులో మరియు తేదీ. 11 – జనవరిలో, తేదీ. 25 – జనవరిలో , తేదీ 6– ఫిబ్రవరిలో శ్రీనివాసులు రెడ్డి గారు మీటింగు పెట్టారు. కరీంనగర్‌లో తేదీ. 5– అక్టోబరులో, తేదీ. 5– అక్టోబరు, తేదీ.11– డిసెంబరులో మీటింగు పెట్టారు. అలాగే తూర్పు గోదావరిలో తేదీ 28– సెప్టెంబర్, తేదీ 17–అక్టోబరు, తేదీ.15–డిసెంబరులో , తేదీ 23–జనవరిలో పెట్టారు. ఖమ్మంలో తేదీ.23 –సెప్టెంబరు, తేదీ.17– నవంబరు లో మీటింగు పెట్టారు. మెదక్‌లో తేదీ 28– సెప్టెంబరులో, తేదీ 31–అక్టోబరులో , తేదీ23– జనవరి 2002 లో ఒక మీటింగు పెట్టారు. అనంతపురంలో తేదీ23– సెప్టెంబరులో, తేదీ.29– నవంబరులో, తేదీ 28–డిసెంబరులో మీటింగులు పెట్టారు. కర్నూలు జిల్లాలో తేది. 29–అక్టోబరులో పెట్టారు. గుంటూరులో తేదీ. 14– అక్టోబరులో ,తేదీ.31 – అక్టోబరులో మీటింగులు పెట్టారు. నల్గొండలో తేదీ. 16 – అక్టోబరు, తేదీ 26 –నవంబరు, తేదీ. 4 – డిసెంబరులో పెట్టారు. కడపలో తేదీ. 15 – అక్టోబరు,

తేదీ.12 –నవంబరు, తేదీ. 8 – డిసెంబరులో మీటింగులు పెట్టారు. వరంగల్ జిల్లాలో ఇంకా అన్ని జిల్లాలలో మీటింగులు పెట్టడం జరిగింది. ప్రతి చోటా మూడు నాలుగు మీటింగులు పెట్టడం జరిగింది.

దయచేసి ఈ రోజు మీరు ఒక విషయం ఆలోచించండి. మీరు రాజకీయ ప్రయోజనాల కోసం కావాలని బాగా జరిగే ప్రోగ్రాములను చెడగొట్టాలని దీనిలో అడ్డు పుల్లలు వేయవద్దని నేను మిమ్ములనందరినీ కోరుతున్నాను. ఎందుకంటే ఈ రోజు కేంద్రం మనకు డబ్బులు యివ్వలేమని బియ్యాన్ని యిస్తామని చెప్పింది. అయితే ఆ విధంగా చెప్పినప్పటికీ బియ్యాన్ని కూడా నేను గట్టిగా అడిగితే కాదనలేదు. వేరే రాష్ట్రాల వారు తీసుకోలేక పోయారు. మన ఆంధ్ర రాష్ట్రం మాత్రమే తీసుకుంది. నేను మిమ్మల్నందరినీ కోరేది మీరూ రండి, నేనూ మీతో వస్తాను. లేదా మీరు రాసి యివ్వండి. వెరిఫై చెసి ఎవరయినా సరే నిర్దాక్షిణ్యంగా తప్పు చేసిన వారిపై యాక్షను తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

కొన్ని చోట్ల ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా యివ్వమని అడిగాము. వారికి పని అవగానే టోకెన్స్ యివ్వమని చెప్పాము. డిస్ట్రిబ్యూషన్ లో కొంత ఆలశ్యం జరుగుతున్న మాట వాస్తవం . అందుకే వాళ్లకు కూపన్స్ యివ్వడం జరిగింది. దాని మూలంగా వారు ఎప్పుడయినా తీసుకోవచ్చు. అదే విధంగా అదే రోజు డిస్ట్రిబ్యూషన్ చేయాలని అడిగాను. అయితే ముందుగా కొందరు మాకు బియ్యమే కావాలండి, మొదటి రోజు బియ్యం కావాలండీ, అలా యిస్తే తరువాత నాలుగు రోజులకు యిచ్చినా ఫరవా లేదన్నారు. తరువాత వారం రోజులకు యిచ్చినా ఫరవాలేదన్నారు. వారడిగిన విధంగానే అరేంజ్ చేశాము. ఏమయినా ఈ అసెంబ్లీ అయిపోయే లోపు మీరు రాసి యిచ్చినట్లయితే వారిపై మేము యాక్షను తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఈ పథకం మార్చి వరకు వుంటుందని అశోక్ గారు చెప్పారు. మార్చి వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎక్స్‌టెండ్ చేసింది. ఇప్పటికే మనం పనికి ఆహార పథకం క్రింద పదహారున్నర లక్షల టన్నుల బియ్యాన్ని తెచ్చాము. ఇంకా అయిదో పదో లక్షల టన్ను బియ్యాన్ని తేవాలనుకుంటున్నాము. దీనిని జూన్ వరకు తీసుకుందామనుకుంటున్నాము. ఎందుకంటే జూన్‌లో గానీ మనకు వర్షాలు పడవు. అప్పటి వరకు పనులు వుండవు. కనుక మనం వారికి పనులు కల్పించవలసిన అవసరం వుంది ఆస్తులు క్రియేట్ చేసుకో వలసిన అవసరం వుంది కాబట్టి జూన్ వరకు ఈ పథకాన్ని అడుగుతున్నాము. జూన్‌కి చాలా సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం వుంటుంది.

నిన్న కూడా నేను అసెంబ్లీలో చెప్పాను, ఒకొక్క నియోజక వర్గంలో ఒక కోటి రూపాయలు సిమెంట్ పనులు కూడా చేసుకోవాలని చెప్పాను. దీని కోసం 30 శాతం ప్రజలను విరాళం కట్టమని అన్నారు. 35 శాతం బియ్యం యిస్తాము. 35 శాతం గవర్నమెంటు డబ్బులు యిస్తాము. దీనికి ఎవరు ముందుకు వస్తే వారికి యివ్వడం జరుగుతుంది. 35 శాతం బ్యాంకులో కడితే డిపాజిట్ చూపితే వారికి యిస్తామన్నాము. దానికి కూడా కొన్ని నియోజక వర్గాలలో రూ. 7కోట్లు, చొప్పున కట్టారు. అందువల్ల అక్కడ అన్నీ యివ్వలేదు . అందువల్ల ఒక్కొక్క నియోజక వర్గంలో ఒక కోటి రూపాయల చొప్పున సీలింగు పెట్టమని, 30 శాతం మీరు కడితే, 35 శాతం మేము యిస్తున్నాము. ఈ విధంగా మంచి పనులు జరుగుతూ వుంటే ఈ పనులకు అడ్డు పెట్టకండని అడుగుతున్నాను. కనుక దయచేసి ఈ విషయాలను జనరలైజ్ చేయవద్దని తెలియజేస్తున్నాను. దానిని మీ అందరూ గుర్తు పెట్టుకోవలసిందిగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :– అధ్యక్షా, ఈ రైస్ వర్క్స్ ఎంత వుందో, ఎలాట్‌మెంట్స్ ఎంత? సెంట్రల్ గవర్నమెంట్ ఏమయినా రూల్స్, నార్మ్స్ ఫ్రేం చేసిందా? దానిని మీరు ఫాలో అవుతున్నారా? అదే విధంగా మాచింగ్ గ్రాంట్ రూ.923 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుంది అన్నారు. ఈ రూ. 900 కోట్లు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం యిచ్చిన పదహారున్నర లక్షల టన్నుల బియ్యం విలువ , కిలో రూ.5.60 చొప్పున రూ. 910 కోట్ల రూపాయలు మొత్తం రూ. 1850 కోట్లు పనులు యిప్పుడు తీసుకున్నారా?

అదేవిధంగా మా రామకృష్ణా రెడ్డి గారు అడిగిన ప్రశ్న – చాలా ప్రాంతాలలో ఈ వీక్లీ వీక్లీ తీసుకునే పద్ధతిలో మనం అల్టిమేట్‌గా యిచ్చాము. ఈ పనులకు 55 లక్షల టన్నుల బియ్యం అక్కడ ఎలాట్ అయ్యాయి. కానీ రియల్‌గా కేవలం లిఫ్ట్

చేసుకున్నది కేవలం 30 వేల టన్నులు మాత్రమే. అదీ నెలరోజుల పైన అయింది ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఎంత వచ్చింది? ఎందుకు ఈ గ్యాప్ వచ్చింది? కరీంనగర్‌ను ఉదాహరణగా తీసుకొంటే దీనికి బాధ్యులు ఎవరు? ఆ విషయాలను ఒకసారి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః- అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు ఈ విషయంలో ఫిర్యాదులు యిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నేను మీ ద్వారా ముఖ్య మంత్రి గారిని కోరేదేమంటే పోయిన సెషన్‌లో ఈ విషయానికి సంబంధించిన సుమారు 8, 10 ఫిర్యాదులు నేను యిచ్చాను. అన్ని ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నట్లుగా సమాధానం వచ్చింది . కానీ దీనికి మాత్రం రాలేదు. ఒక విషయం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పనులు గుర్తించి చెప్పాలన్న నిబంధనను డీవియేట్ అవడం మూలంగా తప్పుడు పనులకు ఇచ్చి, ఎంత పని జరిగితే అంత బియ్యం యివ్వకుండా జరిగింది. ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా చెప్పాము. మనం గుర్తించే పనుల వద్ద కమిటీ ఓవర్‌లుక్ చేశారు. అందువల్ల నష్టము జరిగింది. ఆ విషయాన్ని ముఖ్య మంత్రి గారు గమనించాలని కోరుతున్నాను. వారు ఈ విషయంలో ఏదో ప్రతిపక్షాలు అంటున్నారు దానిని ఒప్పుకోవడానికి సిద్ధంగా లేము అని కాకుండా పరిశీలించాలని కోరుతున్నాము.

మీరు కమిటీని గ్రామ స్థాయి నుంచి, జిల్లా స్థాయి వరకు వేశారు. దానిని పునరుద్ధరించి సమీక్షించేటువంటి అవకాశం జిల్లా మంత్రులకు యివ్వడం మూలంగా ఎవరెవరికి పనులు అయ్యాయి, ఎంత శాతం పనులు జరిగాయి తెలుస్తుంది. అవకతవకలు వున్నాయంటే మీరు వినడం లేదు. అందువల్ల అవకతవకలు వస్తున్నాయని పేపర్లలో వస్తున్నది, దానిని మీరు గమనించి తగు చర్యలు తీసుకో వలసిందిగా కోరుతున్నాను.

డా. ఎమ్. వి . మైసూరా రెడ్డి (కమలాపురం)ః- అధ్యక్షా, నేను మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నది, కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించిన పనులు మంజూరు, గైడ్‌లైన్స్ గురించి యిచ్చిన దాని ప్రకారం జిల్లా కలెక్టర్ ద్వారా అంటే జిల్లా కలెక్టర్ 50 శాతం పనులు మంజూరు చేయాలి. 50 శాతం వర్క్స్ జిల్లా కలెక్టర్ మంజూరు చేయడానికి జిల్లా మంత్రు లను ఇన్‌చార్జ్ పెట్టారు. జిల్లా మంత్రుల చేత చేయిస్తున్న మాట వాస్తవమా?
ఉ.9.10

జిల్లా పంచాయితీ అంటే మనకు జిల్లా పరిషత్తు , 25 శాతం పనులు మంజూరు చేసేందుకు జిల్లా పరిషత్తుకు ఇవ్వాలి, అన్నీ జిల్లా పరిషత్తులకు ఇచ్చినారా? లేదా? గ్రామ పంచాయితీకి కూడా 25 శాతం పనులు మంజూరు చేసేందుకు ఇవ్వాలి in accordance with population norms to be certrified by the District Collectors concerned. అట్లాగే గ్రామ పంచాయితీలకు ఇచ్చారా? కలెక్టర్స్ ద్వారా పనులు మంజూరు చేయించకుండా మంత్రిగారు శాంక్షన్ చేసేటట్లు ఉత్తర్వులు వేశారా? ఈ మూడు ప్రశ్నలకు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి . అశోకగజపతిరాజు: అధ్యక్షా, ఈ హౌస్‌లో ఈ సబ్జెక్టు పైన ఫుల్‌ప్లెడ్జిడు చర్చ రాబోతుంది. వారు చాలా విషయాలు లేవనెత్తడం జరిగింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా నార్మ్స్ కూడా అడిగారు. ఇప్పటికే 16.5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఇచ్చారు. చివర 4 లక్షల మెట్రిక్ టన్నులు విడుదల చేసేటప్పుడు ఈ నార్మ్స్ ఇవ్వడం జరిగింది. 50 శాతం జిల్లా కలెక్టరు, 25 శాతం జిల్లా పరిషత్తు, 25 శాతం గ్రామ పంచాయితీ ఇవ్వాలి, అంతకు ముందు స్టేట్ గవర్నమెంటుకు ఫ్లెక్సిబులిటి హెచ్చుగా వుండేది. అయితే గైడ్ లైన్సు స్కీమ్ ఫార్మలేట్ చేసేటప్పుడే గైడ్ లైన్సు గౌరవ శాసన సభ్యులకు ఈ సభలోనే 2,3 సెషన్సుకు ముందు అంద చేయడం జరిగింది. ప్రతి జిల్లాలో మీటింగ్‌లు

అవుతున్నాయి. ఆల్ పార్టీ మీటింగ్ జిల్లా, రాష్ట్ర స్థాయి లెవెల్లో వుంది తరుచుగా కలుస్తూ వర్కింగ్ ప్రాబ్లమ్స్‌ని...........................

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్సు ఫిబ్రవరి, 7వ తేదీ 2002 సంవత్సరంలో వచ్చాయి. ఫిబ్రవరి 7, తరువాత మంత్రులు జిల్లాలలో చాలా పనులు మంజూరు చేశారు. ఈ నార్మ్స్‌కు వ్యతిరేకం కాదా?

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, ఈ నార్మ్స్ డేటు వారే చెబుతున్నారు. బియ్యాన్ని పెట్టుకొని కూర్చొలేదు అంతకు ముందే పనులు చేస్తూనే వచ్చాము. ఇప్పుడు కరీంనగర్ జిల్లా చూస్తే 99.96 శాతం రైస్ యుటిలైజ్ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో 104.6 శాతం రైస్ యుటిలైజ్ చేశారు. Rice allotteld in Karimnagar, if you see, it is 55900 tons, rice lifted is 33517 tons and rice distributed to workers is 39500 tons. All the works are put on internet. It is a very transparent system. అయితే కొందరు శాసన సభ్యులు సర్పంచికి శాంక్షన్ ఇవ్వకూడదు అంటారు. కొందరు మంత్రులకు శాంక్షన్ చేపట్టకూడదు అంటారు. ఈ గైడ్ లైన్సు they are open to everybody. Those guidelines will be given to you. I do not see any other problem. I hope the House would be agreeable in requesting the Government of India to extend the time up to June. That is my submission now.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, సామెత ఒకటి ఉంది. కోడలు కొడుకును కంటానంటే అత్త వద్దు అనదు. చాలా సంతోషం . పనికి ఆహారం పథకం మంచిదే, మాకు ఏమి అభ్యంతరం లేదు. ఈ 1978లోనే ఈ పథకం వచ్చింది, కొత్తగా పెట్టింది కాదు. ఆరోజు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు , చంద్రగిరి శాసన సభ్యునిగా ఈ కార్యక్రమంలో బాగానే ఇంప్లిమెంటు చేయించుకొన్న విషయం ఆయనకు తెలుసు. నేను కొత్తగా చెప్పవలసిన పని లేదు. ఇక్కడ ఉన్న చాలామంది ఆ రోజు ఎంఎల్ఏలు కాకపోతే ఐ కాంట్ హెల్పు ఇట్. ఈ పథకం పేదలను ఆదుకొంటుందని చెప్పి గద్దే బాబురావుగారు అన్నారు. ఈ సమస్య అల్లా ఏమంటే పనికి ఆహాం పథకం సక్రమంగా జరిగితే ఇబ్బంది లేదు. కాని ఇది తెలుగు దేశం పార్టీకి సంబంధించిన బోజన పథకం అయిపోయింది, అదే బాధ . ముఖ్యమంత్రిగారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా టీమ్ వచ్చింది అన్నారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా కండక్టెడు టూరు తీసుకుపోయారు. వాళ్లకి కావలసిన చోటకు తీసుకుపోయి చూపించారు. కొంతమంది లేబర్ ఇళ్లను కూడా చూపించారు. చాలా బాగుందని చెప్పి అనిపించుకున్నారు. ఆ కండెక్టెడు టూరులో గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు సంబంధించిన టీమ్ వాళ్లు సంతోషపడి వుంటే సంతోష పడి వుండవచ్చు నేను దానిని కాదనడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సంబందించిన విజిలెన్సు కమీషనర్, ఐ.జి. లెవెల్లో ఉన్న కతారియా , తన స్టేటుమెంటులో పనికి ఆహార ం పథకంలో తాను ఎక్కడెక్కడ చెక్ చేశారో కనీసం 60శాతం పనులు తప్పుగా జరిగాయి ఇవి అన్నీ నిబంధనలకు వ్యతిరేకంగా జరిగాయి, చేయవలసిన పని చేయలేదు మిషన్సుతో పనులు జరిగాయి అనే స్టేటుమెంటు ప్రభుత్వం చూడలేదా? నేను ఏదో ఊరకే అన్యాపదేశంగా చెప్పడం లేదు. 247 మంది ఆఫీసర్సును సస్పెండు చేశామని, 67 రేషన్ దుకాణాల డీలర్లను తీసివేసి చర్య తీసుకున్నామని ప్రభుత్వం చెబుతావుంది. డెయిల్ యువర్ సి.ఎం . ప్రోగ్రాములో వారు అందరు చాలా బాగుంది అన్నారుఅట. డెయిల్ యువర్ సి.ఎం . ప్రోగ్రామ్ ఎంతమటుకు జరుగుతుంది అనే విషయం నేను కొత్తగాచెప్పవలసిన పని లేదు. ఆర్.టి.సి.కి సంబంధించిన డైయిల్ యువర్ సి.ఎం . కార్యక్రమం దేశం అంతా చూశారు. రాష్ట్రం అంతా చూశారు. ఇప్పుడు సమస్య అల్లా ఇది కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన గైడ్ లైన్సు ప్రకారం వీరు ఫాలో అవుతున్నారా? కేంద్ర ప్రభుత్వం కాంప్రహెన్సివ్ గైడ్ లైన్సు ఆఫ్ ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాము 20.9.2001 నుంచి చేయాలి, మనకు అక్టోబర్‌లో మొదలు అయినది. సెప్టెంబరులో ఇచ్చిన ఈ గైడ్ లైన్సు ప్రకారమే చాలా క్యాటగారికల్‌గా 17.2 ప్రకారం The Sarpanch of the Gram Panchayat, in addition to the sanctioning power vested in him

by the Panchayat Rules, shall be competent to sanction works proposed to be taken up under the Food for Work Programme where there is no cash contribution. The Sarpanch shall submit an intend to the Collector through MPDO and DPO for allocation of rice. The Sarpanch has to play a very vital role in sanctioning the works. చాలా క్యాటగారికల్‌గా వుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గైడ్ లైన్ ఇంటర్‌డ్యూస్ చేసి సర్క్యులర్ మెమో నెం .43851/Relief/11/2001 Dated 29-9-2001, ప్యారా 17.2 క్రింద గైడ్ లైన్‌ను 17.3 గైడ్‌లైన్‌గా వీళ్లు యాడ్ చేస్తూ ఇస్తున్నారు. ఇంకొక స్పెషల్ గైడ్‌లైన్ ఇచ్చారు. వీళ్లకి యాడ్ చేసే అధికారం వుందా? వీళ్లు యాడ్ చేశారు అనే విషయం తెలుసు. In addition to the Sarpanch of the Gram Panchayat, the Minister in charge of the district shall also be competent to sanction works proposed to be taken up under Food for Work Programme where there is no cash contribution.

కేంద్ర ప్రభుత్వం మళ్లీ గైడ్‌లైన్ 1222002 నాడు ఇచ్చింది. మొత్తం ప్రోగ్రాములను వీళ్లు-ఈ విధంగా రాజకీయం చేశారు. వీళ్లు సర్పంచని కాని లేకపోతే ప్రజాప్రతినిధులు కాని either sanctioning works or implementation of works ఇన్ వాల్వుచేయడం లేదు. ఇది తెలుదేశం పార్టీకి సంబంధించిన మంత్రులచేత శాంక్షన్ చేయించారు. లేకపోతే వాళ్ల కార్యకర్తలు అడిగిన మేరకు శాంక్షన్ చేశారు. వాళ్ల పార్టీ ప్రజాప్రతినిధులు అడిగిన మేరకు శాంక్షన్ చేశారు. ఎగ్జిక్యూషన్ కూడా వాళ్లతోనే చేయించే కార్యక్రమాలు చేశారు.

ఉ.9.20

చాలాచోట్ల జరిగింది. మంత్రుల పేషీలో జరిగింది. గౌరవ మంత్రిగారు జనార్థనరెడ్డిగారు ఇక్కడ ఉన్నారు. వారి పేషీలో వారికి తెలిసో, తెలియకుండానో చాలా చేశారు. వారికి తెలిసి కొన్ని కార్యక్రమాలు చేస్తే, వారికి తెలియకుండా వారి పేషీలో వారి పి.ఎస్., పి.ఎ.లు సొమ్ములు ఆర్జించుకునేందుకు చేసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. పేపర్లలో అవే వచ్చాయి.

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

మేము మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమనండి, మాకు అభ్యంతరం లేదు. కొన్ని వందల, వేల ఇన్సిడెంట్స్ చూపిస్తాను. అధ్యక్షా, వీరికి లేని అధికారాన్ని, కేంద్రప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను తుంగలో త్రొక్కి, వీరి అధికారాన్ని ఆసరాగా తీసుకుని 29(9) అనే మరొక పేరా యాడ్ చేశారు. ఈవిధంగా యాడ్ చేశారనే విషయం కేంద్రప్రభుత్వం దృష్టికిరాగా కేంద్రప్రభుత్వం 12.2.2002 నాడు మరలా ఒక మెమొ ఇవ్వటం జరిగింది. మెమొ.43851ను రీఇటరేట్ చేస్తూ, ఆ ప్రకారం స్టేట్ గవర్నమెంట్ ఏవైనా పనులు ఎలొకేట్ చేసినా The Government of India in the reference cited have allocated additional quantity of 4 lakh metric tons of rice free of cost for organizing the employment generation programme in the following manner. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పనులుగాని, మరొక డిపార్ట్‌మెంట్ పనులుగాని ఏమైనా ఉంటే అవి శాంక్షన్ చేయవలసినది స్టేట్‌గవర్నమెంట్. State Government through the Collectors of notified districts 50% పనులు చేసుకోమని చెప్పింది. Collectors have been given the powers by the Government of India. రాష్ట్రానికి చెందిన మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, జిల్లా మంత్రులు పనులు ఎలొకేట్ చేసుకుంటూ పోతుంటే అన్యాయం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ భోజన పథకంగా ఇది జరుగుతోందని గమనించి దీనిని ఆపటానికి కేంద్రప్రభుత్వం మరలా ఒక గైడ్‌లైన్స్ ఇవ్వటం జరిగింది. ప్రభుత్వం చేసే పనుల్లో 50% పనులు చేసుకోమని అన్నారు. స్టేట్ గవర్నమెంట్ ఆయా నోటిఫైడ్ జిల్లాల కలెక్టర్ల ద్వారా 50% పనులు చేసుకోమన్నారు. జిల్లాపరిషత్‌లకు 25% ఇచ్చారు. కనీసం ఇప్పుడైనా గ్రామపంచాయితీలకు ఇవ్వవలసిన కోటా తగ్గకుండా చూడాలి. Grama Panchayats, in accordance with the population norms to be certified by the District Collector concerned. 25% ఇవ్వమని చెబుతున్నాము. ఇది

సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన మెమొ. 12వ తేదీ సెంట్రల్ గవర్నమెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇచ్చిన లేటెస్ట్ మెమొను ఫాలో చేస్తుంది తప్ప మరొకటి కాదు. గడచిన మూడు మాసాలుగా మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు నూటికి నూరుపాళ్లు ఎలాట్‌మెంట్స్ తప్పుల తడకలతో చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ భోజన కార్యక్రమంగా ఈ కార్యక్రమం మారింది. విజిలెన్స్ కమిషన్‌కు సంబంధించిన కఠారియా తన రిపోర్ట్‌లో 60% పనులు తప్పులుగా తేలాయని చెప్పిన తరువాత కూడా ఈ గవర్నమెంట్ ఏమిచేసింది? ఇక్కడ ఎన్నో రకాలుగా ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి, అన్యాయం జరిగింది. కేంద్రప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బియ్యం తెలుగుదేశం పార్టీకి భోజన పథకంగా మరుతుంది కాబట్టి ఈ అన్యాయాన్ని పూర్తిగా బయటపెట్టటానికి ఒక హౌస్ కమిటీని అప్పాయింట్ చేయండి. ఈ హౌస్ కమిటి ద్వారా అన్ని రకాలైన అవకతవకలు వెలుగులోకి తీసుకురావటానికి వీలుంటుంది. దీనిపై ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, చాలా స్పష్టంగా ఈ హౌస్‌లో వారు చదువుకున్నారనుకుంటాను. కేంద్రప్రభుత్వం గైడ్‌లైన్స్ ఇస్యూ చేయలేదు, రైస్ కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వమే గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసుకున్నది. ఈరోజు వారు చదివిన ఫస్ట్ గైడ్‌లైన్స్, స్కీమ్ గైడ్‌లైన్స్ రాష్ట్ర ప్రభుత్వమే ఫ్రేమ్ చేసింది తప్ప కేంద్రప్రభుత్వం ఫ్రేమ్ చేయలేదు. ఫస్ట్ గైడ్‌లైన్స్ రాష్ట్రప్రభుత్వమే ఇచ్చింది. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం సర్పంచ్‌కు పూర్తిగా అధికారం ఇచ్చాము. పనులన్నీ సర్పంచ్‌లు చేశారు. ఎక్కడైనా అవసరమైతే మినిస్టర్‌గారు కూడా పనులకు అనుమతి ఇవ్వవచ్చని చెప్పాము. నిన్నటివరకు కేంద్రప్రభుత్వం ఇచ్చింది పూర్తిగా ఇంప్లిమెంట్ చేశాము. 50% కలెక్టర్లద్వారా, 25% గ్రామపంచాయితీలకు, 25% జిల్లాపరిషత్‌లకు ఇవ్వమని చెప్పాము. 12.2.2002 నాడు ఇచ్చిన దాని ప్రకారం చాలా స్పష్టంగా పంచాయితీలకు ఇవ్వాలని జి.ఓ. ఇచ్చాము. జి.ఓ. ఇంప్లిమెంటేషన్ కొరకు కూడా పంపించాము. 12.2.2002 నాడు కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇచ్చినదానిపై రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు చాలా స్పష్టంగా సర్క్యులర్ పంపించటం జరిగింది. వారు మాట్లాడుతూ టి.డి.పి. మినిస్టర్స్ అని అంటున్నారు. తెలుగుదేశం మంత్రులు, ముఖ్యమంత్రి రాష్ట్రానికి మంత్రులు, రాష్ట్రానికి ముఖ్యమంత్రి. మీరు దీనిని యాక్సెప్ట్ చేయలేరు. మీ మంత్రులను, ముఖ్యమంత్రులనే మీరు యాక్సెప్ట్ చేయలేదు. రాష్ట్రానికి వీరు మంత్రులుగాని, మీకు మాత్రం కాదు. మీ మనస్సులో ద్వేషం ఉందని దీన్నిబట్టే అర్థమౌతుంది. ఈనాడు కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలో ఉన్నది. క్రొత్త గైడ్‌లైన్స్ ఇచ్చింది వారు, ఎన్.డి.ఎ. మంత్రులు ఇచ్చారు తప్ప మరొకరు కాదు. అక్కడ బి.జె.పి. మంత్రులు ఉన్నారు. వారిని కూడా ఇంతే అంటారా? వారే ఈమధ్యే క్రొత్త గైడ్‌లైన్స్ కేంద్రప్రభుత్వం ఇచ్చింది. అంతకుముందు మనమే గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసుకున్నాము. వాటిని ఫ్రేమ్ చేసేముందు ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టాము. ప్రతినెలా ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టుకోమన్నాము. ఈ ప్రోగ్రామ్ అందరూ బాగా చేస్తున్నారు. రాజశేఖరరెడ్డిగారు ఈవిధంగా మాట్లాడుతున్నారు. కడప జిల్లాలో ఒక్కసారైనా ఆల్‌పార్టీ మీటింగ్‌లో చెప్పారా? అక్కడ మాత్రం చెప్పటంలేదు, ఇక్కడే చెబుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ వారు ఈరోజు మనస్సాక్షిగా మాట్లాడాలి. వారి నాయకుడు మాట్లాడాడు కాబట్టి మిగిలినవారు తమ అభిప్రాయాలు వెలిబుచ్చలేక బలిపశువులు కాకూడదు. వారిలో చాలామంది నావద్దకు వచ్చి ప్రోగ్రామ్ బ్రహ్మాండంగా ఉందని, బాగా జరుగుతోందని చెప్పారు. వారందరినీ మనస్సాక్షిగా ఆలోచించమని కోరుతున్నాను. వారు చెప్పినట్లు ఇది తెలుగుదేశం పార్టీకి భోజన పథకం కాదు. అదే కనుక వాస్తవమైతే కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లు కూడా పనులు చేయించారు. కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఎమ్.పి.పి.లు పనులు చేయించారు. కనుక దీనిని కాంగ్రెస్ భోజన పథకం అనవచ్చా? కాంగ్రెస్ కాదు, తెలుగుదేశం కాదు, మిగిలిన పార్టీలు కాదు. ఇది పేదవారికి ఉద్దేశించిన పథకం. ఈ సంవత్సరం కరువు వచ్చింది. చాలామంది పనిలేకుండా బాధపడుతున్నారు. రాజశేఖరరెడ్డిగారికి బాధ ఉండవచ్చు. దీనిద్వారా తెలుగుదేశం పార్టీకి మంచి పేరు వస్తుంది కాబట్టి రానీయకుండా చేయాలనే దురుద్దేశ్యంతో చేస్తున్నారు. ఆయనకు ఒక అలవాటు ఉన్నది. ఏది వచ్చినా కఠారియా రిపోర్ట్, విజిలెన్స్ రిపోర్ట్ అంటున్నారు. నాకు ఈ రిపోర్ట్ ఇచ్చారు. మొన్ననే రెవ్యూ చేశాను. ఎంక్వయిరీ చేయమని చెప్పాను. 21 పనులలో తప్పులు జరిగాయని, 8 నుండి 10 పనుల్లో మిస్‌ఛీఫ్ జరిగిందని ఉంది. 356 పనుల్లో కొన్నిచోట్ల అవకతవకలు జరిగితే వాటన్నింటిపై యాక్షన్ తీసుకోమని డిపార్ట్‌మెంట్‌కు పంపించాను. ఎవరినీ వదిలేది లేదు. మిస్‌ఛీఫ్ జరిగినచోట డబ్బులు ఇవ్వవద్దని చెప్పాను. అధికారులకు ఎకౌంటబులిటీ పెట్టాము. వారిపైన కూడా యాక్షన్

తీసుకుంటున్నాము. ఈవిధంగా ముందుకుపోతున్నాము. వారు మాట్లాడుతూ కేంద్రంలో మేము సపోర్ట్ చేసే ప్రభుత్వం ఉంది కాబట్టి ఆంధ్రప్రదేశ్‌కు ఆదుకోమని కేంద్రాన్ని ఎందుకు అడగరని ప్రశ్నించారు. ఆంధ్రరాష్ట్రంలో కరువు ఉందని, ఆంధ్రరాష్ట్రం కష్టాలలో ఉన్నదని, ఆదుకోవాలని కేంద్రాన్ని కోరిన మీదట రూ.16,50,000 మెట్రిక్ టన్స్ బియ్యం ఇచ్చారు. కిలో రూ.5.60 పైసలు వేసుకున్నా ఎంత వస్తుందనేది మీరే ఆలోచించాలి.

ఉ.9.30

ఏదో రాజకీయలబ్ది కోసం మాకు మంచి పేరు వస్తుందన్న కారణంతో ఒక మంచి కార్యక్రమానికి మోకాలడ్డే పరిస్థితి తేవద్దు దయచేసి. రాజశేఖర రెడ్డి గారూ ఇలాంటి పనులు చేస్తే ప్రజలు మిమ్మల్ని మరచిపోరు. రాబోయే రోజుల్లో ప్రజలు మీకు గుణపాఠం చెప్పే పరిస్థితి వస్తుంది. కావాలంటే మీ పార్టీ ఎమ్మెల్యేలందరితో మీటింగ్ పెట్టుకుని ఒక్కొక్కరితో మాట్లాడి వారు ఏమి సమాధానం చెబుతారో తెలుసుకోండి. ఇలాంటి ఒక మంచి కార్యక్రమం కోసం కేంద్రం ఇస్తున్న బియ్యాన్ని ప్రజలకు దక్కకుండా చేయకండి. నేను అన్ని జిల్లాల్లో తిరిగాను. కరీంనగర్, నల్గొండ......ఇలా చాలా జిల్లాలు .... దాదాపుగా అన్ని జిల్లాలు తిరిగాను. అలా జిల్లాల్లో తిరిగినప్పుడు ప్రతి ఒక్కరితో మాట్లాడాను. ఎక్కడ కూడా కంప్లెయింట్స్ చేయలేదు. ప్రతిఒక్కరు కూడా మేము పని చేసుకుంటున్నాము. అందువల్ల ఈరోజు మా ఇళ్లల్లో బియ్యం ఉంది. కనీసం ఐదారు నెలలకు సరిపడ బియ్యం ఐదారు బస్తాల దాకా ఉంది. అందువల్ల మేము కష్టపడి పని చేసుకుని హాయిగా బ్రతకగలుగుతున్నామని ధైర్యంగా చెప్పగలిగే పరిస్థితికొచ్చారు. కాబట్టి అలాంటి పేదప్రజల నోటి కాడి కూడు పోగొట్టవద్దని కోరుకుంటున్నాను. ఏమైనా తప్పులు జరిగితే కరెక్ట్ చేద్దాం. తప్పులు చేసినవాళ్లను పనిష్ చేద్దాం. కాబట్టి ఇటువంటి ఒక మంచి కార్యక్రమాన్ని సక్సెస్‌ఫుల్‌గా కొనసాగడానికి దయచేసి సహకరించాలని కోరుతున్నాను. అవసరమయితే ఇంకా స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయడానికి మంచి సలహాలివ్వండి. అంతేకాని డీవియేట్ చేయవద్దని మరొకసారి కోరుతున్నాను. ఒక మంచి కార్యక్రమాన్ని డైల్యూట్ చేయకండి .అవసరమయితే ఇంకామంచి సలహాలివ్వగలిగితే చాలా సంతోషిస్తాం. ఇంకా బాగా ఇంప్లిమెంట్ చేయడానికి సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎన్.జనార్థన్ రెడ్డిః మేడమ్‌స్పీకర్, ఎవరైనా సభ్యులు ఇతర సభ్యుల మీద అలిగేషన్స్ చేయాలంటే రూల్ 284 క్రింద నోటీసు ఇవ్వవలసివుంటుంది. కాని గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖర రెడ్డి గారు ఆ విధంగా చేయకుండానే అలిగేషన్స్ చేశారు. అది వారి విజ్ఞతకే వదిలి పెడుతున్నాను. మేడమ్ స్పీకర్, నా కాన్‌స్టిట్యుయన్సీలో బిజినపల్లి అనే ఒక మండల హెడ్‌క్వార్టర్‌లో రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఒక మీటింగ్ జరిగింది. వారి సమక్షంలోనే కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు మరియు శాసనసభ్యులు శ్రీ చిన్నారెడ్డి గారు తదితరులు నా మీద నానా దుర్భాషలాడారు. అవి పత్రికలలో కూడా వ్రాయలేని విధంగా ఉన్నాయని పత్రికల వారే వ్రాశారు. నా గురించి నా పేషీ గురించి, ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. అయినా, అప్పుడు నేనేమి మాట్లాడలేదు. అవి వారి విజ్ఞతకే వదిలేశాను. వారి తిట్లే నాకు దీవెనలుగా భావించాను. తరువాత డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో కూడా అదేవిధమైన అలిగేషన్స్ చేశారు. అప్పుడు కూడా ఏమీ మాట్లాడకుండా వారి విజ్ఞతకే వదిలేసి వారి దూషణలే భూషణలుగా భావించాను. వాళ్లు నన్ను, తెలుగుదేశం పార్టీని రాజకీయంగా ఎదుర్కొనలేక అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కన్నుకుట్టి, నా క్యారెక్టర్ అసాసినేషన్ చేయడానికి ప్రయత్నం చేశారు. ఆ ఆరోపణలను రుజువుచేసుకొంటే నేను ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ ఆరోపణలు రుజువుచేసుకోలేకపోతే రాజశేఖరరెడ్డిగారు రాజీనామా చేస్తారా? రాజకీయాల్లో ఉన్న వారు కొన్ని నిబంధనలను పాటించాలి. వనపర్తి శాసనసభ్యులు పనికి ఆహార పథకం క్రింద రెండుకోట్ల రూపాయల ప్రతిపాదను ను పంపించడం జరిగింది. దాంట్లో రూ.80 లక్షల ప్రతిపాదనలను ఆమోదించడం జరిగింది. వారి నియోజకవర్గంలోని 5 మండలాలలో ఒక మండలాధ్యక్షుని కూడా గెలిపించుకోలేక పోయారు. అక్కడ అయిదుగురు కూడా తెలుగుదేశం వారే గెలిచారు. నేను వారికి పనుల మంజూరు విషయంలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇంకా అక్కడి ఎమ్.పి.టి.సి.లకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు కూడా ప్రాధాన్యతనిచ్చి వారు ప్రతిపాదించిన కూలీ సంఘాలకు పనులు కల్పించాలి. ఒక మండలాధ్యక్షుడు కూడా లేని శాసనసభ్యులు తాను చెప్పిందే చెయాలంటే అది సాధ్యమయ్యే పని కాదు. వారు

చెప్పినట్లు మంజూరు చేయలేదని శాసనసభ్యులు తన 'చెంచాలతో' వచ్చి నానా అల్లరి సృష్టించి నాపై అనేక ఆరోపణలు చేయడం జరిగింది. నేను దాదాపు పది సంవత్సరాల పాటు డాక్టరుగా ప్రాక్టీస్ చేసి మంచి పేరు తెచ్చుకొని వేలాది ప్రజల అభిమానముతో మంచి మెజారిటీతో గెలవడం జరుగుతున్నది. అంతేకాని నేను రాజశేఖరరెడ్డి గారి లాగా ప్రజలను భయభ్రాంతులను చేసి గూండాయిజంతోనో, దౌర్జన్యంతోనో గెలవలేదని ప్రజల మద్దతుతోనే గెలిచానని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసుకొంటున్నాను.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, ఈనాడు రాష్ట్రములో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన సందర్భములో వ్యవసాయంపైన ఆధారపడి జీవనం కొనసాగించే వ్యవసాయకూలీలను ఆదుకోడానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా చాలా పెద్దఎత్తున బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ ఆంధ్ర రాష్ట్రములో ఎక్కువగా కరవు బారిన పడిన జిల్లా మా మహబూబ్‌నగర్ జిల్లా. ఈ కరవులు అనేవి మాకు నాలుగు సంవత్సరాల్లో కనీసం మూడు సంవత్సరాలు అలవాటే. వలసలకు ప్రసిద్ధి చెందిన జిల్లా మాది. అలాంటి సందర్భములో పనికి ఆహార పథకం క్రింద మా జిల్లాలో దాదాపుగా గతంలో 8100 మెట్రిక్ టన్నుల బియ్యం వచ్చింది. ఈ మధ్య కొత్తగా వచ్చిన నాలుగు లక్షల టన్నుల్లో పది వేల మెట్రిక్ టన్నులు మెహబుబ్‌నగర్ జిల్లాకి అలాట్ చేశారని చెప్పడం జరిగింది. అటువంటి బియ్యం వస్తే జిల్లాలోని కూలీలకు పని చూపించడానికి.........

మేడమ్ స్పీకర్ :- సమయం లేదు. త్వరగా ముగించండి.అలిగేషన్స్ పైన మాత్రం మాట్లాడండి

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అమ్మా, మేము మాట్లాడేప్పుడే మీకు సమయం గుర్తుకు వస్తుందా? ముఖ్యమంత్రి గారు, మంత్రులుఎంత సేపు మాట్లాడినా అనుమతిస్తారు. మాకొచ్చేప్పటికి మీకు సమయం గుర్తుకు వస్తుంది. సమస్య తీవ్రతను గమనించండి. ముఖ్యమంత్రి గారు మంత్రి గారు ఎంతో ఆవేశపూరితంగా మాట్లాడారు. మమ్మల్ని కూడా కాస్త చెప్పుకోనివ్వండి. మాకూ సమయం ఇవ్వండమ్మా.

మేడమ్ స్పీకర్ :- నో, ఇట్ ఈజ్ నాట్ కరెక్ట్. మీకు అవకాశమిచ్చాను. వారికీ అవకాశమిచ్చాను. అందరికీ అవకాశమిస్తూనే ఉన్నాను. మీకు స్పీకర్‌పైన ఎప్పుడూ మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడమే తెలుసు. దయచేసి కూర్చోండి.

డా.జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, జి.ఓ.లో ఇచ్చిన ప్రకారం సర్పంచ్‌కి అధికారం ఇచ్చారు. దానికి తోడుగా జిల్లా మంత్రి గార్కి కూడా అధికారం ఇచ్చామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. మా జిల్లాలో ఏ ఒక్క సర్పంచ్‌కి కూడా .....

Sri K.Vidyadhara Rao : Madam Speaker I am on a Point of Order,

MADAM SPEAKER : What is your Point of Order ?

SRI K. VIDYADHARA RAO : Madam Speaker, under Rule- 284, the Hon'ble Member is requesting the Chair to give him an opportunity for self-explanation. Madam Speaker, if we go through the debate, we can observe that the Minister had not made any specific allegation against Dr. G. Chinna Reddy or any other Member. But the Hon'ble Leader of the Oppostion in his speech had categorically stated that misappropriation had took place with the Hon'ble Minister for Medical and Health. But the Minister had not made any allegation against Dr. G. Chinna Reddy in his speech. Therefore, it does not warrant any explanation from Dr. G. Chinna Reddy under Rule-284. So, I request athe Chair to give a fair ruling on this. Madam, if need arises, you can even go through the proceedings. Suppose, if any allegation was made in that against Dr.G. Chinna Reddy, you can give him an opportunity to give his explanation, otherwise, he will not get the same.

ఉ 9.40

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, సర్పంచ్‌కు పూర్తి అధికారాలు లేకుండా జిల్లా వ్యాప్తంగా మంత్రిగారు స్కీమంతా సెంట్రలైజ్ చేసుకున్నారు. వనపర్తి నియోజకవర్గంలో వుండే అయిదు మండలాలలో ఒక మండలంలో కూడా మాకు ప్రెసిడెంట్ లేడని వారు చెప్పడం జరిగింది. ఒక్క దాంట్లో కూడా కాంగ్రెస్ గెలవలేదన్నారు. వున్నటువంటి మండలాల్లో నాలుగు జడ్‌పిటిసి మెంబర్స్ మా వాళ్లు కాదా అని అడుగుతున్నాను. పెదమందడి మండలంలో మేము, బిజెపి కలిసి మా ప్రెసిడెంట్‌ను గెలిపించుకున్నామా లేదా చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను. ఒక మండలంలో కాస్తలో పోయాం, ఇంకొక మండలంలో ఒక్క ఓటుతో పోయాం . మంత్రిగారి మాదిరిగా వేరే పార్టీలో గెలిచే వారిని ప్రలోభ పెట్టే ప్రయత్నం చేయలేదని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

Madam Speaker: Question Hour is over. I will not allow anybody. What is this?

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ఈరోజు సర్పంచుల విషయం చెబుతున్నారు. మెజారిటి సర్పంచులుగా కాంగ్రెస్ వాళ్లున్నారో లేదో చూడాలని కోరుతున్నాను. వనపర్తి నియోజకవర్గంలో దాదాపు 110 పంచాయితీలుంటే, అందులో సుమారు 65 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారున్నారో లేదో చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. అలాంటి సర్పంచులకు అధికారాలు ఇవ్వకుండా మొత్తం స్కీమును సెంట్రలైజ్ చేసి ఒక తెలుగుదేశం నాయకుడో, లేక ఒక ప్రముఖ తెలుగుదేశం పార్టీ కార్యకర్తో ఒక చిత్తు కాగితం మీద పనులు వ్రాసుకుని పోతే దాన్ని మంత్రిగారు ఎండార్స్ చేస్తే, అదే కాగితం జిల్లా కలెక్టర్‌కు రావడం, దానికి సంబంధించి ప్రొసీడింగ్స్‌లో కూడా వుందని మనవి చేస్తున్నాను. ఆ ప్రొసీడింగ్స్ కూడా ఎలా వున్నాయంటే నిజాం నవాబు ఫర్మానా ఇచ్చినట్లుగా, వారు సంతకం చేస్తే ఇచ్చినట్లుగా వున్నాయి. ఒక ఊరిలో ఒకటే విషయానికి సంబంధించి ఐ.డి. డిపార్టుమెంటుకు కొన్ని పనులు ఇస్తారు, పంచాయితీ రాజ్ డిపార్టుమెంటుకు ఇంకొక విధంగా పనులు ఇస్తారు. ఈరోజు రాజశేఖర్ రెడ్డి గారిని ప్రూవ్ చేయమని అంటున్నారు. మంత్రిగారి పేషీలో పది వేల రూపాయలు ఇచ్చి ప్రొసీడింగ్స్ తీసుకున్న విషయం వాస్తవమా? కాదా? నేను దాన్ని రుజువు చేస్తాను.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు.)

వారి బంధువుల ద్వారా కొంత మంది పోయి పనులు తీసుకున్న విషయం నేను ప్రూవ్ చేస్తాను. ఈ విషయాలన్నింటినీ జిల్లా పరిషత్ మీటింగ్‌లో మాట్లాడాము. ఈ పనికి ఆహారం పథకానికి, నా పిహెచ్‌డి డిగ్రీ కి సంబంధం ఏమిటో నాకు తెలియదు గాని, నా పిహెచ్‌డి డిగ్రీ నకిలీదని, దొంగ సర్టిఫికేట్ అని తప్పుడు ఆరోపణలు చేసే స్థాయికి మంత్రిగారు దిగజారారు. ఈ ఆగస్ట్ హౌస్‌లోనే చెబుతున్నాను, నా పిహెచ్‌డి డిగ్రీ నకిలీదని ప్రూవ్ చేయండి, అది ప్రూవ్ అయితే నేను మెంబర్‌షిప్‌కు తక్షణమే రాజీనామా చేసి పోతాను, ఈవిధంగా తప్పుడు ఆరోపణలు చేయవద్దని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. గౌరవ మంత్రివర్యులు అశోక్‌గజపతిరాజు గారు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ మీటింగులో నేను పాల్గొనడం జరిగింది. చిత్తూరు జిల్లాలో 80శాతం బియ్యం ఖర్చు అయి, మహబూబ్‌నగర్ జిల్లాలో కేవలం 17 శాతం మాత్రమే బియ్యం ఖర్చు అయితే ఆనాడు మంత్రిగారిని కోరడం జరిగింది. అధ్యక్షా, మా జిల్లాలో కరువు ఎక్కువగా వుంది, కేవలం 17శాతం మాత్రమే బియ్యం ఖర్చు అయింది, మరి చిత్తూరు జిల్లాలో 80 శాతం బియ్య ఖర్చు అయింది, కారణమేమిటని అడిగాను. దీనిపై రిలీఫ్ కమీషనర్ మాట్లాడుతూ, చిత్తూరు జిల్లాలో స్కీమును పూర్తిగా డీసెంట్రలైజ్ చేశారు, కలెక్టర్‌గారు ప్రతి మండలానికి నోడల్ టీములను ఏర్పాటు చేసి గ్రామ గ్రామంలో గ్రామ సభలను పెట్టి వర్క్స్ అక్కడే ఐడెంటిఫై చేసి బియ్యం ఇవ్వడం వల్ల 80 శాతం ఖర్చు అయిందని, మహబూబ్ నగర్ జిల్లాలో స్కీమును పూర్తిగా సెంట్రలైజ్ చేయడం వల్ల, అవసరం వుందో లేదో ప్రజల నుంచి తెలుసుకోకుండా, కార్యకర్తల ఇష్టానుసారంగా పనులు ఇవ్వడం వల్ల ఆవిధంగా జరిగిందని చెప్పారు. మా జిల్లాలో పూర్తిగా లోపభూయిష్టంగా జరిగింది, తప్పులు జరిగాయి. కాబట్టి దీనిపై ఒక హౌస్ కమిటీ వేయండి, ప్రూవ్ చేయకపోతే మీరు ఏ శిక్ష విధించినా సరే, దాన్ని అనుభవించడానికి నేను సిద్ధంగా వున్నాను. దయచేసి తప్పుగా అర్థం చేసుకోవద్దని మనవి చేస్తున్నాను.

డా.ఎన్. జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, వర్క్సుకు సంబంధించి గౌరవ ఎంఎల్ఏ లుగాని, మండల పరిషత్ అధ్యక్షులు గాని, జడ్పిటిసి లుగాని ప్రపోజల్స్ ఇస్తే వాటిని పరిశీలించి కలెక్టర్గారు శాంక్షన్ చేస్తారు. ఇవన్నీ కూడా ఎస్టిమేట్ అవుతాయి. తర్వాత టెక్నికల్ శాంక్షన్ అవుతాయి. ఎక్కడైనా పొరపాటున ఒకటికి రెండు వస్తే వాటిని వెరిఫై చేయడం జరుగుతుంది. ఎంత పని జరిగితే ఎంత పేమెంటు చేస్తారు. ఎక్కడా కూడా అవకతవకలు జరగడం లేదు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే మా దృష్టికి తీసుకరమ్మని కోరాము, కాని వాళ్లు ఏమీ చెప్పలేదు. 9వ తారీఖున కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మొత్తం జిల్లా అంతా తిరిగి పర్యవేక్షిస్తాం, లోపాలను వెలికితీస్తామని చెప్పారు. కాని ఎందుకో వాళ్లు దాన్ని విరమించుకున్నారు, దాని మర్మమేమిటి వారికే తెలుసు. అధ్యక్షా, మొన్న ఆయన చెప్పారు, ఎవరు ఎవరికి ఇచ్చారంటే నరేందర్ రెడ్డి అని పేరు చెప్పారు. నరేందర్ రెడ్డి ఆయన కారు డ్రైవర్. ఆ నరేందర్ రెడ్డి నా పి.ఏ . కు డబ్బులు ఇస్తారా? ఆయన ప్రక్కన ఎవరు సపోర్టు లేకపోతే చివరికి తన వెంట వుండేటటువంటి వ్యక్తి, తన డ్రైవర్ చెప్పింది విని ఆరోపణ చేయడం సబబు కాదని చెప్పాను. వీళ్లకు కొద్దిగా మైండ్ సెట్ కావలసిన అవసరం వుంది. అనవసర ఆరోపణలు చేయడం,అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Madam Speaker: No, I will not allow anybody. మీరు ఇలా ప్రొలాంగ్ చేస్తే క్వశ్చన్ అవర్ క్లోజ్ చేస్తాను. రాజశేఖర్ రెడ్డిగారూ, మీరు మాట్లాడండి. I call Rajasekhar Reddy garu..................

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మేము స్లోగానే వుంటాం . ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమంలో మా కాంగ్రెస్ పార్టీ వాళ్లు పనులను చేతులతో చేసి వుంటారు, లేదా కూలీలతో చేసి వుంటారు. కాబట్టి మేము స్లో నే . వాళ్ల లాగా ప్రొక్లెయినర్లతో, మిషన్లతో చేయలేదు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిలా మాకు ఆవేశం లేదు, వారి లాగా ఆవేశ పూరిత ప్రసంగాలు చేయలేము. We are too simple people. ఏదైనా వుంటే వున్నది వున్నట్లుగా నేరుగా మాట్లాడతాం . రాజకీయం చేస్తున్నారు, రాజకీయం చేస్తున్నారని వారు చాలా సార్లు అన్నారు. నాకు ఒక విషయం అర్థం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఎప్పటికపుడు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన 20.9 ఒర్జినల్ గైడ్ లైన్స్, అదే విధంగా ఇంతకు ముందున్న పరిస్థితులను బట్టి, తన ఆలోచన సరళిని బట్టి 17.2లో సర్పంచులకు క్లియర్గా శాంక్షనింగ్ అథారిటీ ఇస్తే, 20.9 గైడ్ లైన్స్ను మార్చి మంత్రిగారికి అధికారాలు ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇక్కడ అన్యాయం జరుగుతోందని కేంద్ర ప్రభుత్వానికి తెలిసిన తర్వాత ఏడవ తారీఖున కొత్త గైడ్లైన్స్ ఇస్తే, ఆ గైడ్ లైన్స్ మేరకు తప్పని సరిగా మళ్లీ 17వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం వచ్చిందా? లేదా? వాళ్లు ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారం క్లియర్గా చెప్పడం జరిగింది. గవర్నమెంట్ వర్క్సు ఏవైనా వుంటే ప్రపోజల్స్ డిపార్టుమెంటుకు ఇవ్వండి, ఫుడ్ ఫర్ వర్క్కు సంబంధించి పనులను జిల్లా కలెక్టర్ శాంక్షన్ చేస్తారు, 50శాతం పనులను ఆవిధంగా చేసుకోవడానికి అభ్యంతరం లేదని, అదేవిధంగా జిల్లాపరిషత్ 25శాతం, గ్రామ పంచాయితీలకు 25శాతం పనులు చేసుకోమన్నారు.

ఉ.9.50

ఆ విధమైన గైడ్లైన్స్ మధ్యలో మార్చవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇది రాజకీయం చేయడం అవునా, కాదా? డిస్ట్రిక్ట్ మంత్రులకు, ఇన్ఛార్జ్ మంత్రులకు , వారికి అంతకు ముందు లేని అధికారాన్ని ఇచ్చి, వారి పార్టీకి సంబంధించిన కార్యకర్తలకు మేలు చేయాలనే ఉద్దేశ్యం అవునా, కాదా? ఇది తేలాలని, దీని మీద హౌస్ కమిటీ వేయాలని అడుగుతున్నాము. ఎలక్టెడ్ సర్పంచులను, పంచాయితీరాజ్ కు సంబంధించిన రిప్రజంటేటివ్స్ను, కాంగ్రెసు పార్టీకి సంబంధించిన శాసనసభ్యులకు పూర్తిగా ఇగ్నోర్ చేసి చేయడం రాజకీయం చేయడం అవునా, కాదా? ఎగ్జిక్యూషన్ ఆఫ్ వర్క్సు ఎంతో అన్యాయంగా జరుగుతున్నాయి.

దానిని డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూషన్ అంటూ, డిఇ, ఎఇఇలకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. మా పార్టీకి సంబంధించిన వారితో పనులు చేయించండి. ఓడిపోయిన సర్పంచ్ అయినా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏదో ఒక పేరు చెప్పి, యూజర్స్ అసోసియేషన్స్, డ్వాక్రా గ్రూపులని, మరో గ్రూప్ అని వారి ద్వారా పనులు చేయించి, ఎన్నిక కాబడ్డ సర్పంచ్‌లను ఇగ్నోర్ చేయడం అవుతుందా, కాదా? ఏదైనా పనులు జరగాలంటే గ్రామస్థాయికి సంబంధించిన సర్పంచ్, మెంబర్స్ కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేసేవారు. ఆ కమిటీ ద్వారా పనులు జరిగేవి. అది లోయెస్ట్ లెవెల్‌కు సంబంధించిన ఆల్ ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌కు సంబంధించిన అధికారం . దానిని అశ్రద్ధ చేసి డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూషన్ అని ఎఇ, డిఇలతో కోట్ల రూపాయల పనులు డైరెక్టుగా ఎగ్జిక్యూట్ చేయించడానికి చేతనవుతుందా? ఆ విధంగా పనులు జరుగుతాయా? చాలా తప్పు జరుగుతుంది. పనుల ప్రపోజల్స్ టోటల్‌గా ఇప్పుడు ఇచ్చిన చేంజ్డ్ గైడ్ లైన్స్ ప్రకారం అయినా చేయించండి. డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూషన్ పూర్తిగా తీసివేయండి. మోర్ దేన్ రు.50వేలు అయితే టెండర్స్ పిలవండి, రు.50వేల లోపు అయితే గ్రామస్థాయికి సంబంధించిన సర్పంచ్ ఆధ్వర్యంలో వేసిన కమిటీ ద్వారా చేయించండి. దీనిని రాజకీయాలకు అతీతంగా ఆలోచించమని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. మీ, మా కార్యకర్తలు మొత్తం కలిపి పది శాతం కంటే ఎక్కువ ఉండరు. మిగిలిన తొంబై శాతం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఎవరికి మేలు జరుగుతుంది? ఎవరికి అన్యాయంగా మేలు జరుగుతుంది? ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను ఎవరు భోజనం చేస్తున్నారు? పేద ప్రజలకు రావలసిన కూలి డబ్బులను ఎవరు అన్యాక్రాంతంగా ఆక్రమించుకుంటున్నారు? పనులు కొంచెం పద్ధతిగా జరగాలి. నవంబర్ నెలలో మటుకు వార్తాపత్రికలలో కలెక్ట్ చేసిన న్యూస్ మాత్రమే చదువుతున్నాను. 12-11-2001నాడు మిల్లర్లకు వరం పనికి ఆహార పథకం, పెద్దపల్లి, 14-11-2001 నాడు స్వార్థపరులకు వరం పనికి ఆహారం, అవినీతిమయం ఆహార పథకం, నడిగూడెం, పనికి ఆహార పథకానికి కూపన్ల కొరత, గుర్రంపోడు, పండగ పూట పస్తులు తప్పవా? అందని పనికి ఆహార పథకం, వనపర్తి. 16-11-2001 నేతల పెత్తనం నీరు కారుతున్న ప్రభుత్వ ఉద్దేశ్యం , పనికి ఆహార పథకానికి రాజకీయ చెదలు- డిండి, పనికి ఆహార పథకంలో ప్రక్కదారి పట్టిన కూపన్లు, బ్లాక్ మార్కెట్‌కు తరలిన బియ్యం సీజ్ , 50కేజిల బియ్యం బస్తాధర రు.400లు వజ్రపుకొత్తూరు. 17-11-2001పనికి ఆహార పథకం కాంట్రాక్టర్లకు పోటీ కాటారం మండలం, 18-11-2001 మిల్లర్లకు చేరుతున్న పనికి ఆహార పథకం బియ్యం, నాగర్‌కర్నూల్, పనికి ఆహారపథకంలోను తప్పని దళారుల బెడద, ప్రక్కదారి పడుతున్న బియ్యం, గాంధారి, బియ్యం దుర్వినియోగంలో వెలుగు చూస్తున్న వాస్తవాలు, నారాయణఖేడ్, అవినీతిమయం పనికి ఆహార పథకం, మచిలీపట్టణం, కూపన్లు ఎక్కువ, పంపిణీ అయిన బియ్యం తక్కువ నల్గొండ, కాంట్రాక్టర్ల పరం పనికి ఆహార పథకం , ఎర్రగొండపాలెం. 19-11-2001 అడుగడుగునా చేతి వాటం పర్సెంటేజిలో మాయాజాలం, కాంట్రాక్టర్లకు వరంగా మారిన పనికి ఆహార పథకం, జగిత్యాల, వివాదాస్పదంగా మారిన పనికి ఆహార పథకం, హన్ వాడ, పనికి ఆహార పథకం కొందరికి ఫలహారం , మిర్యాల్గూడ, రేషన్ డీలర్లకు భారీ కమిషన్, పనికి ఆహార పథకానికి అవినీతి చీడ, వైరా, పనికి ఆహారానికి ఇక చెల్లు చీటి, సూర్యాపేట, పనికి ఆహార పథకం పనులకు బియ్యం కరువు, వరరామ చంద్రాపురం, పనికి ఆహార పథకంలో గోల్‌మాల్, హోలగుండ, పనికి ఆహార పథకంలో అక్రమాలు , జరుగుమిల్లి, 20-11-2001 పనికి ఆహార పథకం బియ్యం కోసం లబ్దిదారుల ఇక్కట్లు, రంపచోడవరం, పని చేసినా అందని పనికి ఆహారం బియ్యం, మదునూరు...............

వినండి అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్..............

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఎంత సేపు ఇవ్వాలండీ టైమ్? మీరు వినరా? ఇలా అయితే ఎలాగండీ? ఏమిటండీ? ఎంతసేపు ఇచ్చానండీ టైమ్. మొత్తం చదువుతానంటే ఎలా?

(అంతరాయం)

ఇదేమి పద్ధతి? మీ దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్‌ను పంపించండి. నేను ముఖ్యమంత్రిగారికి పంపిస్తాను.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మీకు దయ ఉండాలి. మీరు, మేము, వాళ్లు మనమంతా అల్టిమేట్‌గా ప్రజలకు సంబంధించిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడాలి.

మేడమ్ స్పీకర్ మీకు అవకాశం ఇచ్చానా, లేదా?

డా॥వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఇన్ని రకాల అక్రమాలు జరుగుతుంటే ప్రజల దృష్టికి, సభ దృష్టికి తేవలసిన అవసరం ఉందా, లేదా? వెంచపల్లిలో పనికి ఆహారం పనులకు బ్రేక్– కోటపల్లి, పర్యవేక్షణ లోపం పనికి ఆహారం పనులకు శాపం – ముందుకు సాగని పనులు.... మొక్కుబడే నివేదికలు – సిరిసిల్ల రూరల్, కూలీలకు బియ్యం కరువై ఆగిన పనికి ఆహారం పనులు – బీమ దేవరపల్లి, పనికి ఆహారం బియ్యం ఎలుకల పరం – అధికారుల నిర్లక్ష్యం అమలులో నిర్లిప్తం – కాశీపేట, పనికి ఆహారంలోపెరుగుతున్న అవినీతి –బోధన్, 21–11–2001 ఇష్టారాజ్యంగా పనికి ఆహార పథకం ప్రతిపాదనలు కొమరోలులో రు.1.8కోట్ల పనులకు వర్కు ఆర్డర్లు –కొమరోలు, 22–11–2001 కూలీల బియ్యానికి ఎసరు పెడుతున్న నాయకులు – మచిలీపట్నం, .........

మేడమ్ స్పీకర్ః వాటీజ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః దిసీజ్ ఆల్ బిలాంగ్స్ టు ఎవ్రీ వన్. ఇది క్వశ్చన్ అవర్. ఇప్పుడు రెండవ ప్రశ్న మాత్రమే జరుగుతుంది. దీని పైన సఫిషియంట్ టైమ్ ఇచ్చారు. కావాలంటే దీని మీద షార్ట్ డిస్కషన్ పెట్టండి. క్వశ్చన్ బిఏసిలో పోస్ట్ అయింది. ఇది ఇంత ప్రొలాంగ్ చేయడం మంచి పద్ధతి కాదు. ఒక మంచి పథకాన్ని నెగెటివ్‌గా చెప్పడం బాగలేదు. ముఖ్యమంత్రిగారు రైస్ తేవడానికి ఎంతో కష్ట పడుతున్నారు. ఈ పథకం వల్ల పేద వారికి న్యాయం జరుగుతుంది. లేనిపోనివి తీసుకువచ్చి రాజకీయం చేయడం బాగాలేదు. ఇది మంచి పథకం కాదని చెప్పడం వల్ల రాష్ట్రానికి నష్టం వస్తుంది. బాధ్యత గల వ్యక్తులు ఇలాంటి విషయాలు మాట్లాడడం మంచిది కాదు. బికాజ్ ఇటీజ్ ఓన్లీ వన్ స్కీమ్. ప్రతి స్థాయిలో మాట్లాడడానికి అవకాశం ఉంది. మండలాలలో, జిల్లాపరిషత్తులలో మాట్లాడడానికి అవకాశం ఉంది.
ఉ. 10.00

ఆల్ పార్టీ మీటింగ్‌లో మాట్లాడే అవకాశం ఉంది. అన్ని విధాలుగా చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉన్నాయి. చాలా నీట్‌గా చేస్తున్న పథకం. అనవసరమైన ఆరోపణలు చేసి, ఇదేదో అయిపోతుందని ప్రయత్నం చేస్తుంటే, you are not going to contribute anything to the State. ముఖ్యమంత్రిగారు కోటాకి ప్రయత్నం చేస్తుంటే అది రాకుండా చేసే ప్రయత్నమే అవుతుంది. పొరపాట్లు ఉంటే చెప్పవచ్చు. కావాలంటే సెపరేట్ డిబేట్ పెట్టండి. We want to continue the Scheme further, madam.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్, గౌరవ మంత్రిగారు దేవేందర్‌గౌడ్‌గారు మేమోదో మాట్లాడితే ప్రోగ్రాం అంతా టోటల్‌గా అవినీతిమయం అయిందని ప్రజలంతా అనుకుంటే, కేంద్రం అనుకుంటే, ప్రోగ్రాం లేకుండా చేస్తారేమోననే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రోగ్రాం మంచిదే. నాలుగు కాలాల పాటు జరగాలి. జూన్ అంటున్నారు. జూన్ కాదు , పర్ క్యాపిటా ఇన్‌కం ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నేషనల్ ఏవరేజ్‌కి రైజ్ అయ్యే వరకూ అవసరమయితే ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు,

మూడు సంవత్సరాలయినా అవసరమైన మేరకు కొనసాగాలనేదే మా ఉద్దేశం. దయచేసి గమనించాలి. ఆరు సంవత్సరాల క్రితం పర్ క్యాపిటా ఇన్‌కం ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మిగతా నేషనల్ ఏవరేజ్ కంటే రు. 300 తక్కువగా ఉండేది. ఈ రోజున గడచిన 7 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నేషనల్ ఏవరేజ్ కంటే రు. 1000 తగ్గింది. దయచేసి గమనించాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: ఇదేమిటండీ? మైక్ ఆఫ్ చేస్తే కోపం వస్తుంది. టైం లిమిట్ ఉండదా? ఎక్కడకు పోతున్నారు? ప్లీజ్ వినండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: వారు మాట్లాడుతుంటే టైం లిమిట్ ఉండదా? మేము మాట్లాడుతుంటేనే ఉండాలా? ఇది చాలా తప్పు మేడమ్. దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడితే టైం లిమిట్ కనబడదా? మేము మాట్లాడితేనే కనిపిస్తుందా? ఇది చాలా తప్పు, మీరు తప్పు చేస్తున్నారు. వారికి కూడా టైం లిమిట్ పెట్టండి.

( అధికార పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరాలు )

మేడమ్ స్పీకర్: రాజశేఖర రెడ్డిగారూ మీకు ఎంత సేపు అవకాశం ఇచ్చాను చెప్పండి?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: మీరు ఇంపార్షియల్‌గా ఉండడమే కాదు, ఇంపార్షియల్‌గా ఉన్నట్లు ప్రపంచానికి కూడా కనిపించాలి. టిడిపి వారు మాట్లాడితే టైం లిమిట్ కనిపించదా? మేము మాట్లాడితేనే కనిపిస్తుందా? ఇది చాలా తప్పు.

MADAM SPEAKER: No, I am very much impartial. అందుకే మీకు అవకాశం ఇచ్చాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరాలు )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: మేము చెప్పేదల్లా, '' పనుల్లో యంత్రాలు–పక్క దారిలో పనికి ఆహారం – గంగాధర,'' ''బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న పనికి ఆహార పథకం బియ్యం – శింగనమల'' – 23.11.01, ''పనికి ఆహార పథకం పక్క దారి పడుతున్న వైనం – వరంగల్'', '' అక్రమంగా రవాణా అవుతున్న పనికి ఆహార పథకం బియ్యం పట్టివేత – అద్దంకి'', '' జన్మభూమి పనులకు బియ్యంతో లింకు – మరి కొన్ని కొత్త పనులు మంజూరు –వరంగల్ '' , '' అధికారులు, నాయకులు ఏకం రూ. లక్షల కైంకర్యం – పటాన్‌చెరులో పనికి ఆహార పథకం క్రింద నిధులు హాంఫట్, పటాన్‌చెరు'' '' పక్కదారి పట్టిన పనికి ఆహారం బియ్యం– అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన 50 క్వింటాల్స్ – మఠంపల్లి'', '' దళారులపరం–పనికి ఆహారం పథకం – మిర్యాలగుడా ''

3–11–01 ఆంధ్రభూమి – ఒంగోలు – ప్రొక్లయినర్లతో పనులు – కూలీలకు పస్తులు, 4.11.01 ఆంధ్ర భూమి – గుంటూరు, నిధులు యార్డులవి – పెత్తనం ఎం.పిలు, ఎమ్మెల్యేలది.

మేడమ్ స్పీకర్: అపోజిషన్ లీడర్‌గారూ మీరు వినండి, ఏం పద్ధతండీ ఇది?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః 7.11.01 ఆంధ్రభూమి–మహబూబ్‌నగర్ '' పచ్చచొక్కాలకు వరం –పనికి ఆహారపథకం'', 10–11–01 ఆంధ్రప్రభ – సంగారెడ్డి, '' ఎనిమిది లారీల ఆహార పథకం బియ్యం పట్టివేత'', '' పట్టణాలకు చెందని పనికి ఆహార పథకం'' 12.11.01, కామారెడ్డి, ఆంధ్రప్రభ, '' పని లేదు, ఆహారం అంతకంటే లేదు '' 12–11–01 వార్త –హైదరాబాదు. ''బ్లాక్ మార్కెట్‌లకు తరలుతున్న పనికి ఆహార పథకం బియ్యం'', 13–11 ఆంధ్రప్రభ తూఫ్రాన్, '' 13–11–01 ఆంధ్రభూమి –ఎల్కతుర్తి '' బియ్యం లేక ఆహార పథకానికి బ్రేక్'' – 18–11–01 ఆంధ్రభూమి–పాడేరు '' చిలక్కొట్టుడు పనికి ఆహార పథకం –నష్టపోతున్న గిరిజనులు, 18–11–01 ఆంధ్రభూమి – ఒంగోలు '' మిల్లర్లకు కాసుల పంట – కూలీలకు కానుల పంట''

( అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం )

ఇవి నవంబర్ వివరాలు, ఇంకా డిసెంబరు, జనవరివి కలెక్ట్ చెయ్యాలి. చేసి ఇస్తాము. డిస్కషన్ పెట్టండి. ఇటువంటివి రోజూ వస్తూనే ఉన్నాయి. ఈ రోజు ఆంధ్రప్రభ దిన పత్రిక చూడండి. '' పనులు యంత్రాలకు, బియ్యం నేతలకు'' అదిలాబాదు జిల్లాలో ఆహార పథకం తీరు ఇదీ అని వచ్చింది. '' జిల్లాలో ఏ గ్రామంలో చూసినా ఇదే తంతు కొనసాగడం వల్ల నిరుపేద కూలీలకు అసలు పని దొరకకుండా పోతున్నది. కొంత మంది కాంట్రాక్టర్ల స్వార్థపూరిత చర్యల కారణంగా ఈ పథకం పూర్తిగా పక్కదారి పడుతున్నదనడంలో ఏ మాత్రం సందేహం లేదు''

(అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజుః మేడమ్, ...

SRI G. APPALA SURYANARAYANA: Madam Speaker, the newspapers cannot be read in the House.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి. రాజశేఖర రెడ్డిగారూ ఒకటి చెప్పండి.

(అధికారపక్షం నుండి అంతరాయం )

ప్లీజ్ కూర్చోండి, నేను చెబుతాను కదా? Please listen. I had given you opportunity because you are Leader of the Opposition. రాజశేఖర రెడ్డిగారూ బి.ఎ.సిలో అనుకున్నాము దీని మీద. షార్ట్ డిస్కషన్‌లో మాట్లాడుకుందామని నిర్ణయించుకున్నాము. క్వశ్చన్ వచ్చింది. పార్టీకి ఒకటో, రెండో క్లారిఫికేషన్స్ అడగాలి. రోజూ పది ప్రశ్నలు ఉంటాయి. అన్నీ పూర్తి కావడం లేదు. 7 లేదా 8 ప్రశ్నల తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అనుకున్నాము. ఈ రకంగా రెండవ ప్రశ్నకే ఇంత టైం తీసుకుంటే ఎట్లా? మొదటి ప్రశ్నకు 20 నిమిషాలు తీసుకున్నారు. దీని మీద గంటా, ఇరవై నిమిషాలు ఇప్పటికి అయింది. సరే. మిగతా క్వశ్చన్స్ సంగతి ఎట్లా? ఎజెండా ఎట్లా పూర్తి కావాలి? మీకు అవకాశం ఇచ్చాను. చెప్పారు. ఎంత టైం కావాలో చెప్పండి. ఆ వివరాలు నాకు పంపండి, ముఖ్యమంత్రిగారికి పంపుతాను అంటే ఇవ్వలేదు. మరొక అవకాశం ఇచ్చాను. చదివారు. షార్ట్ డిస్కషన్ ఎలవ్ చేసుకుంటే అప్పుడు చెప్పి ఉండవచ్చు కదా? ఎంత సేపు ఇవ్వాలి?అదే కాదు, స్పీకర్ మీద మోటివ్స్ అట్రిబ్యూట్ చేస్తున్నారు. మైక్ ఆపకూడదు. వినరు. పద్ధతి ఉండాలి కదా? ఎట్లా చెప్పండి. మీకు అవకాశం ఇచ్చానా, లేదా?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మీ కన్‌సర్న్‌తో నేను ఏకీభవిస్తున్నాను. మీరు చెప్పేది నూటికి నూరు శాతం వాస్తవమే. ఈ ఒక్క ప్రశ్నకే గంటా ఇరవై నిమిషాలు పట్టిన మాట నిజమే. కానీ సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వం స్పందించాలి. అవసరమైతే కొంత సమయం ఎక్కువ పడుతుంది. మనం ఏమీ చెయ్యలేము. దయచేసి గమనించాలి. 16.50 లక్షల టన్నుల బియ్యానికి సంబంధించిన సమస్య. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బియ్యం సమస్య. ఇంత పెద్ద కార్యక్రమంలో అవినీతి జరిగితే దాని గురించి అడుగుతున్నాము. హౌస్ కమిటీ వెయ్యాలని అంటున్నాము. వెయ్యండి. ఇబ్బంది ఏమిటి? మేడమ్ రెండు, మూడు నిమిషాలలో పూర్తి చేస్తాను.

( అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

ఈ రోజు ఆంధ్ర ప్రభ దినపత్రిక నుండి చదువుతున్నాను. '' ఈ పథకం ద్వారా చేపడుతున్న పనులను కూలీలతో చేయించి వారికి కూపన్ల ద్వారా బియ్యాన్ని అందచేయ్యాల్సి ఉండగా అధికారంలో కొనసాగుతున్న దేశం నాయకులు తమ పెద్దరికాన్ని చెలాయిస్తూ బినామీ పేర్లతో కాంట్రాక్ట్ పనులను పొంది నేరుగా యంత్రాలతో పనులు చేపడుతూ కూలీల నోట్లో మట్టి కొడుతున్నారు. కూలీలకు కనీసం ఒక కిలో బియ్యం కూడా అందచేయకుండా ప్రభుత్వం కేటాయించిన బియ్యాన్ని ఎం.ఎల్ పాయింట్స్ వద్ద నుండి దేశం నేతలు నేరుగా సరిహద్దు జిల్లా అయిన మహారాష్ట్రకు బాహాటంగా తరలిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారికి ఫిర్యాదులు అందినప్పటికీ యంత్రాలతో పనులు చేపడుతున్న కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఈ పనికి ఆహార పథకం క్రింద చేపడుతున్న పనులు అదిలాబాద్ డివిజన్‌లో అనేకంగా అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు వదంతులు వెలువడుతున్నాయి. ఎం.పి వేణుగోపాలాచారి ప్రధాన అనుచరుడు ఒకరు అదిలాబాద్ డివిజన్‌లో కనీసం 40 లక్షల రూపాయల మేర పనులు బినామీ పేర్లతో కాంట్రాక్టు పొంది యంత్రాలతో పనులు చేయిస్తున్న విషయం డివిజన్‌లోని గ్రామాల ప్రజలు బాహాటంగా చెబుతున్నారు. ఈ పనుల కింద ప్రభుత్వం మంజూరు చేస్తున్న బియ్యాన్ని నామినేషన్ పేరిట విడుదల చేస్తూ నేరుగా వారానికి ఒక లారీ బియ్యాన్ని పక్క రాష్ట్రమైన మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అదేమని అడిగిన కొంత మంది నిరుపేదలను ఆ సదరు దేశం నేత బెదిరిస్తూ తమ పార్టీ అధికారంలో ఉందని, తమను ఎవరూ ఏమీ చెయ్యలేరనే ధీమాతో వ్యవహరిస్తున్నాడని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నప్పటికీ ఆ విషయాన్ని బాహాటంగా చెప్పందుకు వారు వెనుకంజ వేస్తున్నారు. ఇటువంటి తరుణంలో మరి కొంత మంది దేశం నాయకులు ప్రజాప్రతినిధులు పనుల్లో కొంత వాటా ధనం ఇచ్చిన చోటామోటా కాంట్రాక్టర్లకు పనులను అప్పగిస్తూ మామూళ్లు దండుకుంటున్నారు. పనికి ఆహారం పథకం పేరిట అధికారులు మొదట ప్రొసీడింగ్స్ తయారు చెయ్యకుండానే కొందరు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఇక్కడి దేశం అధినేతల పేరుతో అధికారులను దబాయించి ముందుగానే పనులు చేపట్టి ఆ తరువాత ప్రొసీడింగ్స్‌ను సంబంధిత ఇంజనీర్లచే తయారుచేయించి వారికి ఎంతో కొంత ముడుపులు ముట్టచెప్పడంతో వారు కూడా ఆ విషయాన్ని ఎదిరించలేకపోతున్నారు. అయితే కొందరు నిజాయితీ పరులైన ఎ.ఇలు ఇదేమని అడిగితే బినామీ కాంట్రాక్టర్లు తమ నేత వేణుగోపాలా చారి పేరు చెప్పి బదిలీ చేయిస్తామని బెదిరించడంతో వారు విధి లేని పరిస్థితిలో యంత్రాలతో చేపడుతున్న పనులకు సైతం బిల్లులు మంజూరు చేయక తప్పడం లేదని తెలుస్తోంది. అయితే ఈ తతంగం ఒక్క అదిలాబాదు డివిజన్‌కే పరిమితం అయిందనుకుంటే పొరపాటే. జిల్లాలోని యాపత్ మండలాల్లో ఇదే విధంగా దేశం నేతల ఆధ్వర్యంలో పనికి ఆహారం పథకం పనులు జరగడం పలువురిని ఆశ్చర్యపరుస్తున్నది. ప్రధానంగా ఎం.పి చారికి అతి సన్నిహితంగా మెదిలే ఎమ్మెల్యేల నియోజక వర్గాలలో వారి అనుచర వర్గం ఈ పనులు చేపడుతూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు జిల్లాలో అనేక వదంతులు వెలువడుతున్నాయి.

ఉ.10.10

జిల్లాలోని కాగజ్‌నగర్, మంచిర్యాల, నిర్మల్, కడెం, ఖానాపూర్, బోథ్ ఆదిలాబాద్ తదితర మండలాల్లో ఈ పనికి ఆహార పథకం పనులు ప్రధానంగా పక్కదారి పడుతున్నాయని కొందరు క్రింది స్థాయి అధికారులతో పాటుప్రతిపక్షాల నాయకులు సైతం నిత్యం

ఆరోపణలు గుప్పిస్తుండగా దేశం నేతలు మాత్రం తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ఓర్వలేకనే ఈ విధంగా ఆరోపణలు చేస్తున్నారని వారిపై వస్తున్న ఆరోపణలను సునాయాసంగా దులిపేసుకుంటున్నారు. ''

(అంతరాయం)

(ప్రతిపక్షం, ప్రభుత్వ పక్షం శాసన సభ్యుల పరస్పర ఆరోపణలు – గందరగోళం)

మేడమ్ స్పీకర్:– రాజశేఖర రెడ్డి గారూ ఏం పద్ధతండీ ఇది? ఎట్లా అండీ? I will not allow. I had already given you ample time. ఇది ఎప్పటికవుతుంది? మీరు కూర్చోండి. I will not allow. మీరు పంపించండి.

(అంతరాయం)

క్వశ్చనవర్ ఈజ్ ఓవర్.

డా. పి. శంకరరావు:– వారిని కంప్లీట్ చేయనివ్వండి.

MADAM SPEAKER: This is not proper. I will not allow anybody. ఎంతసేపు ఇస్తారు? ఎన్ని సార్లు అవకాశం ఇచ్చాను? ఒక్కసారి రికార్డులు తీయండి. నో. కూర్చోండి. ప్లీజ్.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– అధ్యక్షా,

మేడమ్ స్పీకర్:– నో. కూర్చోండి. చాలా టైమ్ ఇచ్చాను. మీరు అన్నీ చదివారు. ఇంకా చదువుతారా? I will not allow. ఏమిటండీ ఇది? మొత్తం చదువుతూ కూర్చుంటే ఎప్పటికి పూర్తి అవుతుంది?

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:– తమాషా చేస్తున్నారు. ఏం పద్ధతండీ ఇది? మైసూరా రెడ్డి గారూ, మీ రూల్స్ పుస్తకం తీయండి. ఎప్పుడు మీరు రూల్స్ చెబుతారు కదా? ఇప్పుడు అది లోపలికి పోయిందా?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:– ఏం పద్ధతండీ ఇది? ఐ విల్ నాట్ ఎలౌ. ఇప్పుడేమైనా బడ్జెటు పైన మాట్లాడుకుంటున్నామా? షార్ట్ డిస్కషన్ పైన మాట్లాడుకుంటున్నామా? గంటన్నరసేపు చదువుతూ ఉంటే ఎట్లా? చాలా అవకాశం ఇచ్చాను. చాలా చదివారు. ప్లీజ్ కూర్చోండి. ఐ విల్ నాట్ ఎలౌ.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, as a Leader of the House I am requesting through you. ఇక్కడ ఆల్ పార్టీస్ ఉన్నారు. అదే మాదిరిగా శాసన సభ్యులం ఉన్నాము. ఇదే విధంగా ఈ హౌస్ పని చేసుకోవాలంటే ఏమి చేయాలో నాకు అర్థం కావడం లేదు. ఈ హౌస్‌లో మేము అందరమూ నిస్సహాయులం తప్ప – ఒక వ్యక్తి చేతిలో హౌస్ అంతా నిస్సహాయులయ్యారు. మీరూ నిస్సహాయతతో ఉంటారా? దాని కంటే ఏమీ లేదు. మీరు ఏమి చేయగలుగుతారో మీరే ఆలోచించండి. హౌస్ అంతా ఆలోచించండి. ఎవరు ఎన్ని చెప్పినా, నా ప్రకారమే హౌస్ నడవాలి, నేను చెప్పిందే జరగాలి, క్వశ్చనవర్ లేదు, ఇంకొకటి లేదు, ఈ రోజు రాష్ట్రంలో మంచి కార్యక్రమాలు వచ్చినా అవి జరగకూడదు అనే యాటిట్యూడ్ తీసుకుంటే ఎలా? నేనయితే బాధతో మాట్లాడుతున్నాను. మేము ఏమీ చేయలేని పరిస్థితికి వస్తున్నాము. ఇక్కడ ఫ్యాక్ట్స్ కంటే ముఖ్యంగా

ఆలోచించండి ఒక నెగటివ్ థింకింగ్ ఏది ఏమైనా పోనీ నేను చెప్పిందే జరగాలి అనే డిక్టేటింగ్‌లోకి వస్తే ఈ హౌస్ కరక్టు కాదు. ప్రజాస్వామ్యంలో ఉన్నాము. రాష్ట్రం పూర్తిగా నష్టపోయే పరిస్థితిలో కూడా మా ఇష్ట ప్రకారం చేస్తాము అనే పరిస్థితి వచ్చింది. చాలా బాధ వేస్తున్నది. మీరు నిర్ణయించండి. సమాధానం చెప్పమంటే చెబుతాము. అవసరం లేదూ వారే మాట్లాడతారు అంటే 24 గంటలూ వారినే మాట్లాడమనండి. వారినే చెప్పనివ్వండి. ప్రజలే ఆలోచించుకుంటారు. అది కూడా డిక్టేట్ చేయండి. మాకేమీ అబ్జెక్షన్ లేదు. ప్రతి రోజూ మైసూరా రెడ్డి గారు రూల్ పొజిషన్ చెప్పేవారు. ఈ రోజు ఆ రూల్ పొజిషన్ లేదు. బుక్ లోపలకు వెళ్లిపోయింది. ఆ పరిస్థితిలో ఉన్నారు. వారే ఆలోచించుకోవాలని చెబుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు లేవనెత్తారు. నా జీవితంలో నేను మొట్టమొదటి సారి చూడడం. ప్రశ్న అడిగేటప్పుడు క్వశ్చనవర్ లో న్యూస్ పేపర్ చదువుతూ వెళ్లడం ఇదే మొదటిసారి నేను చూడడం. చాలా వింతగా జరుగుతోంది హౌస్. ఇప్పుడు మనం ఈ ఫుడ్ ఫర్ వర్క్ చూసినట్లయితే మనకు ఎన్నడూ ఇంత భారీ ఎత్తున పనులు శాంక్షన్ కాలేదు. 5,19,367 వర్క్స్ శాంక్షన్ అయ్యాయి. గ్రౌండెడ్ చూస్తే 3,87,448. చరిత్రలో ఎప్పుడూ లేదు. ఈ స్వల్ప కాలంలోనే 3,2602 వర్క్స్ పూర్తి అయ్యాయి. Never before never completed. నిజంగానే కరవు చూస్తే ఒక సంవత్సరంలో కరవు రావడం , బృందాలు రావడం , ఆ కరవు నిర్ధారించే లోపు ఇంకో కౌంటింగ్ ఇయర్‌లోకి వెళ్లడం ఎప్పుడో నిధులు రావడం అప్పుడు పనులు చేయడం ఏ సీజనూ స్టార్ట్ కాకపోయేది. This is the first time to have completed all the works in large scale in the season in the same accounting year. In the same accounting year the works have been completed. This is not a small thing at all. అన్ని జిల్లాల్లో ఆల్ పార్టీ మీటింగ్ పెట్టారు. విషయాలను చర్చించమన్నాము. అలాగే డెమాక్రటిక్ బాడీస్ ఎలాగైనా చర్చిస్తున్నాయి. రాష్ట్రస్థాయిలో కూడా మూడు సార్లు మీటింగ్ పెట్టాము. అసలు ఆ మీటింగులో లేవనెత్తలేని విషయాలు కూడా ఈ హౌస్‌లో తీసుకు వచ్చి పెడితే – అది కూడా క్వశ్చన్ ఏమిటి? మనం చెబుతున్నది ఏమిటి? Are we anyway relevant with Food for work? అని ఆలోచించుకుంటే చాలా బాధాకరమైన విషయం. Democracy has to be vibrant. We know. We know that .......

(Interruptions)

MADAM SPEAKER: Can we see the record now? ఈ క్వశ్చన్‌లో ఎవరెవరు ఎంతసేపు మాట్లాడారు? Let us see the record.

Dr. Y.S.RAJASEKHAR REDDY: OK. Alright.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What is happening here ......

(INTERRUPTIONS)

ఫుడ్ ఫర్ వర్క్ వచ్చేసరికి భారత దేశంలో ఇంత భారీ ఎత్తున ఏ రాష్ట్రంలో జరగలేదు. రు.139,98,9090 ల వర్క్స్ జనరేట్ అయ్యాయి అంటే ఏమి అనాలి? ఎటలీస్ట్ ఫీల్డ్‌లో ఈ నెగటివ్ యాటిట్యూడ్ లేదు. అక్కడ అందరూ సహకరిస్తున్నారు. కనుక సాధించగలిగాము. అక్కడ సర్పంచ్‌లు శాంక్షన్ ఇచ్చారు. మంత్రులు కూడా శాంక్షన్ ఇచ్చారు. We have made every thing open. ఎందుకంటే తొందరగా అబ్జార్బ్ చేయాలనే ఉద్దేశ్యంతో చేశాము. ఎవరూ అడ్డు పెట్టలేదు. We have left to local people. Whatever work they want, let them choose, let them execute.
ఉ.10.20

ఈ పేమెంట్‌కూడా యస్‌యస్ఆర్ రేట్స్ ప్రకారం యివ్వమన్నాము. ఇంత పెద్ద ప్రోగ్రామ్‌లో కొన్ని యాస్‌పర్షన్స్ వచ్చాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకున్నట్లుగా చెప్పారు. ఒక విషయం ఆయన

చెప్పారు, నేను కూడా చెబుతూ వచ్చాను. Whatever you like you write to us. We will enquire and set it right. But we want this programme to be extended upto 15th June. That is the request that has been made to the Government of India. I presume that the entire House will also join us.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం యివ్వండి.

మేడమ్ స్పీకర్: ఇప్పటికే యాంపుల్ టైమ్ యిచ్చాను. ఇంకా సమయం కావాలంటే ఎలా?

Dr. Y.S.RAJASEKHAR REDDY: I fully agree with what Sri Ashok Gajaplathi Raju had said. ఇంతకుముందు ఎప్పుడూ ఇంత పెద్ద ప్రోగ్రామ్ జరగలేదు. పదహారున్నర లక్షల టన్నుల బియ్యం ఉచితంగా కేంద్రప్రభుత్వం నుండి వచ్చింది. వారి దగ్గర బియ్యం నిల్వలు ఎక్కువగా వుండడం వల్లనో, లేదా మన పరిస్థితిని చూసో '' ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ '' క్రింద బియ్యం యిచ్చారు.

// అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం //

కారణాలు చాలా వున్నాయి. నేను వాటన్నింటి విషయానికి పోదలచుకోలేదు. మంత్రిగారు పంతొమ్మిదిన్నర కోట్ల మ్యాన్‌డేస్ డెవలప్ చేసినట్లుగా చెప్పారు. వారి లెక్కల ప్రకారం పంతొమ్మిదిన్నర కోట్ల మ్యాన్‌డేస్ వున్నా పేపర్ల పైన చాలా వాటిల్లో ప్రొక్లయిన్స్ వున్నాయి, ఎక్స్‌కవేషన్స్ వున్నాయి. కొన్ని చోట్ల పనులు జరగకుండానే మ్యాన్‌డేస్ డెవలప్ చేసినట్లుగా వ్రాశారు. ముఖ్యమంత్రిగారు స్వయంగా 272 మంది ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేసినట్లుగా చెప్పారు. 40 మంది రేషన్ షాప్ డీలర్స్‌ను సస్పెండ్ చేశామని అన్నారు. ఏదిఏమయినా, కేంద్రప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసే విషయంలో వుయ్ ఆర్ వన్. మనమంతా ఒకటే, మాకు అభ్యంతరం లేదు. కేంద్రప్రభుత్వాన్ని ఈ సంవత్సరం జూన్ నెల ఆఖరివరకు ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎక్స్‌టెండ్ చేయండి అని అడిగే విషయంలో మాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. ఈ సంవత్సరం జూన్ వరకు మాత్రమే కాదు, ఆంధ్ర రాష్ట్ర ప్రజల పర్ క్యాపిటా యిన్‌కం నేషనల్ యావరేజ్‌కి సమానంగా వచ్చేవరకు ఈ పథకాన్ని కొనసాగించవలసిందిగా కోరదాము. ఆరు సంవత్సరాల క్రితం మన పర్ క్యాపిటా యిన్‌కం నేషనల్ యావరేజ్ కంటే కేవలం రు. 300 మాత్రమే తక్కువగా వుండగా, ఈనాడు వెయ్యి రూపాయలు తక్కువగా వుంది . అందుకని ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన పర్ క్యాపిటా యిన్‌కం నేషనల్ యావరేజ్‌కి సమానంగా వచ్చేవరకు , ఎంత కాలం అవసరమైతే అంతకాలం '' ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ '' కంటిన్యూ చేయండని కోరుతూ ఎమెండ్‌మెంట్ యిస్తున్నాము. అధ్యక్షా, రికార్డులు తమకు పంపుతున్నాను. In today's Deccan Chronicle also, some irregularities in Food for Work programme have been brought out. ఈ రకంగా జరిగిన యిర్రెగ్యులారిటీస్‌కి సంబంధించిన రికార్డ్ తమకు పంపుతున్నాను. ఇది అదిలాబాదు జిల్లాకు సంబంధించిన సమాచారం మాత్రమే. పనికి ఆహార పథకానికి సంబంధించి అదిలాబాదు జిల్లాలో జరిగినయిర్రెగ్యులారిటీస్, వర్క్స్ శాంక్షన్ కావడంలో జరిగిన యిర్రెగ్యులారిటీస్, వర్క్స్ ఎగ్జిక్యూషన్‌లో జరిగిన యిర్రెగ్యులారిటీస్ యిన్ని వుంటే మొత్తం 22 జిల్లాలలో ఎన్ని జరిగి వుంటాయి? వీటన్నింటి గురించి టోటల్‌గా ఎంక్వయిరీ చేయడం కోసం హౌస్ కమిటీ వేయండి. హౌస్ కమిటీ వేయవలసిందిగా మరీమరీ గట్టిగా కోరుతూ, రికార్డులను తమకు పంపుతున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, '' ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ '' విషయంలో గత శాసనసభలో కూడా చర్చించాము. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో, స్టేట్ లెవెల్‌లో ఆల్ పార్టీ మీటింగ్స్ పెట్టి చేయవలసిందిగా మేము సజెస్ట్ చేయగా, మీరు యాక్సెప్ట్ చేశారు. ''రెగ్యులర్‌గా, పీరియాడికల్‌గా మీటింగ్స్ పెట్టండి . క్రింది నుండి పై స్థాయి వరకు సమస్యలు తెలుస్తాయి '' అని చెప్పాము. స్టేట్

లెవెల్‌లో ఆల్ పార్టీ మీటింగ్ కొరకు అశోక్ గజపతిరాజు గారు పిలిచారు. మేము, సిపిఐ(యం) వారు వెళ్లాము. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ వారు రాలేదు.

// అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ //

ఆ మీటింగ్‌లో డిస్కస్ చేశాము. యిర్రెగ్యులారిటీస్‌కు సంబంధించి , యిర్రెగ్యులారిటీస్ వున్న చోట యాక్షన్ తీసుకోవాలని చెప్పాము. కొంతవరకు యాక్షన్ తీసుకున్నారు. ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి చిన్న చిన్న కొర్రీస్‌తో అడ్డం తగలవద్దని చెప్పాము. ప్రాక్టికల్‌గా కొన్ని చోట్ల వర్క్స్ యింప్లిమెంటేషన్‌లో ఏర్పడిన సమస్యలను గురించి సిపిఐ(యం) వారు చెప్పారు. మంత్రిగారు ఒప్పుకుంటూ " ఔనండీ, మీరంతా టైమ్ ఫిక్స్ చేయండి. విజిట్ చేద్దాము. కొన్ని జరిగిన వర్క్స్ , జరగనట్లు కంప్లయింట్స్ వున్న వర్క్స్ విజిట్ చేద్దాము" అన్నారు. లాస్ట్ అసెంబ్లీలో మనం చెప్పిన తరువాతే కమిటీలను వేశారు. వాటికి మనమే అటెండ్ కాకుండా , మన సమస్యలను చెప్పకుండా, అదే విషయం యిక్కడ డిస్కస్ చేయడం సమంజసం కాదు. వారు కొన్ని విషయాలు చెప్పారు. కొంతమంది పైన యాక్షన్ తీసుకున్నారు. ఇంకా కొన్ని చోట్ల ప్రాబ్లమ్స్ వున్నాయి. మిస్‌యూజ్ చేసే ఆఫీసర్స్ వున్నారు. అందువల్ల తమరు హాఫ్ యాన్ అవర్ డిస్కషన్‌కు అనుమతించి టైమ్ ఫిక్స్ చేయండి. డిస్కస్ చేద్దాము. డిస్కషన్‌కు మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. డిస్కస్ చేసిన తరువాత అవసరం వుందో, లేదో చూద్దాము. మనం క్రియేట్ చేసిన ఫోరమ్స్‌లో మనం డిస్కస్ చేయకుండా , రిప్రజెంట్ చేయకుండా , హౌస్ సమయం వృధా చేయడం సమంజసం కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నా విజ్ఞప్తి ఏమంటే అటువైపు వారు యిటువైపు వారే కాకుండా మేము కూడా వున్నాము. మేము చెప్పేది కూడా వినండి. ఐదు లక్షల పనులకు గాను, 3 లక్షల పనులు అయిపోయినాయని చెప్పారు. జిల్లా మంత్రులను పెట్టారు. హౌస్‌లో చెప్పిన విషయాలకు సంబంధించి డీవియేట్ అయినారు. రెవిన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు ఒక్క విషయంలో పనిచేస్తే ముగ్గురూ బియ్యం యిచ్చినట్లుగా చూపించారు. అయితే, బియ్యం తీసుకుపోయింది మాత్రం కార్యకర్తలే. ఆ కార్యకర్తలు ఎవరో అందరికీ తెలుసు. నేను తమ ద్వారా చెప్పేది ఏమంటే యంత్రాలతో పని చేశారు. కొన్ని చోట్ల పనిచేయకుండా అధికారులను యిన్‌ఫ్లూయెన్స్ చేసి బియ్యం తీసుకున్నారు. ఈ వర్క్స్‌కు సంబంధించి అనేక ఫిర్యాదులు వచ్చాయి. అందువల్ల హౌస్ కమిటీని వేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయి. హౌస్‌లో డిస్కస్ చేసే అవసరం లేదు.

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, లార్జ్ స్కేల్‌లో ఒక కార్యక్రమం యింప్లిమెంట్ అవుతున్నప్పుడు తప్పకుండా కొన్ని అవకతవకలు జరుగుతాయి. సెంట్రల్ గవర్నమెంట్ నుండి గైడ్ లైన్స్ రావడంలో కూడా కొంత టైమ్ లాస్ జరిగింది. ఆ విషయం మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. 12 లక్షల మెట్రిక్ టన్స్ బియ్యం వచ్చేవరకు గైడ్‌లైన్స్ రాలేదు. తరువాత 4 లక్షల టన్నుల బియ్యం యిచ్చినప్పుడు గైడ్‌లైన్స్ యిచ్చారు. వాటిని ఫాలో కావలసి వున్నది. మంత్రులు మొత్తం వర్క్స్ శాంక్షన్ చేయకూడదు అని వున్నది. మంత్రి మీన్స్ గవర్నమెంట్. Government is expected to intervene. అందువల్ల ప్రతిపక్షం చెప్పకూడదనేది కరెక్ట్ కాదు. జనం చూస్తున్నారు మనలను. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నికైన వారికి మంత్రులు యివ్వాలి. సర్పంచ్ అంటే హి ఈజ్ నాట్ ఎ పర్సన్. సర్పంచ్ మీన్స్ గ్రామ పంచాయతీ . సర్పంచ్‌లు యిచ్చినా జరిగే పరిస్థితి లేదు. స్పెషల్ గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేయవలసి వున్నది. జిల్లా పరిషత్ అంటే ఎంటయిర్ బాడీ . వారు చర్చించి ప్రాధాన్యతలను ఫిక్స్ చేయాలి. గ్రామ స్థాయిలో పంచాయతీలను, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తులను, రాష్ట్ర స్థాయిలో మంత్రులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. అన్నింటిని టైఅప్ చేయాలి. హెల్దీ డిస్కషన్ జరగాలి. వర్క్స్‌లో జరిగిన యిర్రెగ్యులారిటీస్‌కు సంబంధించి చర్యలు తీసుకుంటామని గవర్నమెంట్ చెబుతోంది. ప్రతిపక్షనాయకులు పెద్ద లిస్ట్ పంపించారు. అటువంటి వారిపైన గట్టి చర్యలు తీసుకుంటూనే , ఫ్రెష్‌గా గైడ్‌లైన్స్‌ను

ఫ్రేమ్ చేసి గ్రామ పంచాయతీలకు, జిల్లా పరిషత్తులకు 25 పర్సెంట్, 25 పర్సెంట్ చొప్పునఅమలుచేస్తారా? గవర్నమెంట్ జవాబు చెప్పాలని కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను యింతకుముందుపే చెప్పాను. మాసివ్ ప్రోగ్రామ్ అని వారు కూడా ఒప్పుకుంటున్నారు. ఇది టైమ్ బౌండ్ ప్రోగ్రామ్. 10, 15 సంవత్సరాల ప్రోగ్రామ్ అవుతే లీజర్‌గా చేసుకోవచ్చు. ఈనాడు రాష్ట్రంలో కరువు వచ్చింది. కరువు వచ్చింది కాబట్టి ప్రజలకు ఉపాధి కల్పించాలి కాబట్టి, అందుకోసం కేంద్రప్రభుత్వం బియ్యం యిచ్చింది. మొదట డిసెంబర్ అన్నారు. కేంద్రాన్ని రిక్వెస్ట్ చేస్తే మార్చ్ వరకు ఎక్స్‌టెండ్ చేశారు. మనం రెండు, మూడు లక్షల మెట్రిక్ టన్నులు ఖర్చు చేస్తే , పొరుగు రాష్ట్రం అయిన కర్నాటక వారు లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ఖర్చు చేశారు. చంద్రశేఖరరావు గారు చెప్పినట్లు 12 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వచ్చే వరకు మనకు కేంద్రం నుండి గైడ్‌లైన్స్ రాలేదు. అప్పటివరకు మన గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసుకున్నాము. తరువాత కేంద్రం గైడ్‌లైన్స్ పంపించింది. సర్పంచ్‌లకు ఎక్కువ పనులు యిచ్చాము. ఏ ఊరిలో చూసినా సర్పంచ్‌లు చేశారు. వాటర్ షెడ్ వారు, వన సంరక్షణ సమితుల వారు , సాగునీటి సంఘాల వారు, వీరందరికీ పనులు యిచ్చాము. వారు కూడా పనులు చేయాలి కాబట్టి ఆ విధంగా ఆ గ్రూప్స్‌కు యిచ్చారు తప్ప మరొకటి కాదు. 3 లక్షల 2 వేల 487 పనులు యిప్పటికి పూర్తయినాయి. బియ్యం 11 లక్షల 15 వేల 591 మెట్రిక్ టన్స్ ఖర్చు పెట్టాము. ఇంకా 4 లక్షల టన్నుల బియ్యం వుంది. ఇవన్నీ మనం ఆలోచించవలసి వుంది. ఇంతకుముందుపే వారు మాట్లాడుతూ రాష్ట్రం యిబ్బందుల్లో వుంది కాబట్టి సపోర్ట్ చేస్తాము అని అన్నారు. వారు కొన్ని ఆర్టికిల్స్‌ను నెగిటివ్‌గా వ్రాసినవి చదివి వినిపించారు. ఆర్టికిల్స్ పాజిటివ్‌గా ఎక్కువగా వస్తున్నాయి. ఒకటి రెండు నెగిటివ్‌గా వచ్చాయి. ప్రజలలో స్పందన వచ్చే విధంగా ఆర్టికిల్స్ వస్తున్నాయి. ఇటీవల గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. "The undersigned is directed to refer to the letter no. xxxxx dated 21st January, 2002 and 24th January, 2002 from Sri D.C. Rosiah, Commissioner of Relief and Rehabilitation, Government of Andhra Pradesh on the above subject and to say that in view of very good progress made under the "Food for Work Programme" in the state of Andhra Pradesh, it has been decided and accordingly recommended the allocation of 4.00 lakh matric tonnes of rice to the state of Andhra Pradesh so as to undertake the drought relief works under Sampurna Grameena Yojana. సంబంధిత సెక్రటరీ కూడా రికమండ్ చేశారు. చంద్రశేఖరరావు గారు, మిగతావారు కొన్ని సజెషన్స్ యిచ్చారు. ప్రజలంతా మనలను వాచ్ చేస్తున్నారు. మన డిబేట్ వల్ల సెంట్రల్ గవర్నమెంట్‌లో లేనిపోని ఆలోచనలు క్రియేట్ చేసి వచ్చే బియ్యం కూడా రాకుండా ఆపే పరిస్థితి వస్తే మంచిది కాదు. అందువల్ల రాష్ట్రానికి, హౌస్‌కి కూడా నష్టం జరుగుతుంది. ప్రజల్లో అపార్థాలు వస్తాయి. అంతే కాకుండా కొన్ని మెకానిజమ్స్ పెట్టుకున్నాము. జిల్లా లెవెల్‌లో కొన్ని మీటింగ్స్ పెట్టుకొని, అందులో ఆల్ పార్టీస్‌ను యిన్‌వాల్వ్ చేశాము. రాష్ట్ర స్థాయిలో కూడా ఆల్ పార్టీస్‌ను యిన్‌వాల్వ్ చేశాము. వేరియస్ ఫారమ్స్‌లో కాంగ్రెస్ పార్టీ వారు లేరు. మనం ఒక విషయం ఆలోచించాలి. ఆరోజు చెప్పినట్లుగా చేసివుంటే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమయ్యే పరిస్థితి వుండేది.329 పనులను యిప్పటివరకు విజిలెన్స్ వారు వెరిఫై చేశారు. నేను వెరిఫై చేయమని అన్నాను. వారు నాకే రిపోర్ట్ సబ్‌మిట్ చేస్తారు. నిన్న కూడా ఎనలైజ్ చేశారు. ఎనలైజ్ చేస్తే కొన్ని ప్రొసీజరల్ యిర్రెగ్యులారిటీస్ వున్నాయి కాని యాక్చువల్‌గా సబ్‌స్టాండర్డ్ వర్క్స్ 21 వున్నాయి. 329 పనులలో 21 పనులు సబ్‌స్టాండర్డ్‌గా జరిగాయి. 13 పనులకు సంబంధించి డైవర్షన్ ఆఫ్ రైస్ జరిగింది. ఈ రెండు అంశాలకు సంబంధించి ఎకౌంటబిలిటీ ఎస్టాబ్లిష్ చేయండని అన్నాను. కలెక్టర్‌కు పంపించి ఎంక్వయిరీ చేయిస్తున్నాము. బాధ్యులైన వారిపై యాక్షన్ తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌ఆఫ్ ఇండియా వారు 10 శాతం వర్క్స్‌ను ర్యాండంగా వెరిఫై చేస్తున్నారు. ఆ విధంగా ర్యాండం వెరిఫికేషన్ చేసి, బాధ్యులైన వారిపై యాక్షన్ తీసుకోవాలని అనుకుంటున్నాము. వేరియస్ ఫోర్మ్స్‌లో డిస్కషన్ చేసుకొని, ఈ ప్రోగ్రామ్‌కు దెబ్బ లేకుండా , పేద వారికి అన్యాయం జరగకుండా, రాష్ట్రం దెబ్బ తినకుండా, ఎప్పటికప్పుడు యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అటువంటి యిర్రెగ్యులారిటీస్‌కు పాల్పడిన ఉద్యోగులను తీసివేయడానికి ప్రభుత్వం సిద్ధపడుతుంది. ఎక్కడ లారీలు దొరికితే అక్కడ సీజ్ చేసి , కాన్ఫిస్కేట్ చేసి, లారీ ఓనర్స్ మీద యాక్షన్ తీసుకోండని చెబుతున్నాము. రైస్

మిల్లర్స్‌కు సంబంధించి, వారు ఈ కార్యక్రమంలో యిన్‌వాల్వ్ అయితే వారి లైసెన్సులను క్యాన్సిల్ చేయండని చెప్పి ఎలాబరేట్‌గా నిర్ణయం తీసుకుంటున్నాము. ఇంతకుముందు వారు ఒక మాట అన్నారు. ఈ కార్యక్రమాన్ని మనం మన పర్ క్యాపిటా యిన్‌కం పెరిగేవరకు కంటిన్యూ చేయవలసిందిగా అన్నారు. కేంద్రం మనకు వర్షాలు పడక కరువు విపరీతంగా వుందని ఈ ప్రోగ్రామ్ యిచ్చారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్స్ మార్చగలుగుతే, అది వేరే విషయం . అన్నిరాష్ట్రాలు దీన్ని క్లెయిమ్ చేయలేదు. ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలు మాత్రమే కరువు సహాయం కొరకు క్లెయిమ్ చేశారు. అప్పుడు కూడా ఒక మాట స్పష్టంగా చెప్పారు. మరలా నోటిఫై చేయండి అంటే , డిసెంబర్‌లో మరలా క్యాబినెట్ నోటిఫై చేయడం జరిగింది. అంతకుముందు 22 జిల్లాలు వుంటే 2 పంటలు వచ్చే మండలాలు డెల్టా ప్రాంతంలో వుంటే, వాటిని తీసివేసి 900 మండలాలకు సంబంధించి దగ్గరదగ్గర రినోటిఫై చేసి పంపించాము. దానిపై యిచ్చే పరిస్థితి వుంది. మొదట డిసెంబర్ వరకే పెట్టారు. మార్చి వరకు ఎక్స్‌టెండ్ చేయవలసిందిగా అడిగాము. ఈరోజు జూన్‌వరకు ఎక్స్‌టెన్షన్ కావాలని అడుగుతున్నాము. దానికి కారణం వుంది. జూన్‌లో వర్షాలు పడతాయి. అంతవరకు మా రాష్ట్ర ప్రజలకు పని కావాలి, పని కల్పించండి . వర్షాలు పడితే ఉపాధి లభిస్తుంది అని అడుగుతున్నాము. జూన్ వరకు ఎన్ని పనులు వీలయితే అన్ని పనులు చేయాలని అనుకుంటున్నాము. అనవసరంగా ఆవేశకావేశాలకు పోయి లేనిపోని సమస్యలను రాష్ట్రానికి తేవద్దని, అది మంచిది కాదని చెబుతున్నాను. ఇంకా కావాలంటే వారానికి ఒకసారి ఆల్ పార్టీ మీటింగ్ పెడదాము. టెండర్స్‌ను పిలవవలసిందిగా అడిగారు. టెండర్స్‌ను పిలుస్తే కూడా పనులు కావు. పేద ప్రజలకు ఉపాధి కల్పన కోసం ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ యిచ్చారు. సర్పంచ్‌లకు 25 శాతం, జిల్లాపరిషత్ చైర్మెన్‌కు 25 శాతం యిచ్చారు. కలెక్టరేట్ వేరియస్ డిపార్ట్‌మెంట్స్‌ను మెర్జ్ చేయడం కోసం , మిగతా 50 శాతం వర్క్స్ లేటెస్ట్ ఆర్డర్‌లో యిచ్చింది. వాటిని యింప్లిమెంట్ చేద్దాము. మీరు కావాలంటే యింకా పకడ్బందీగా చేయడం కోసం ఆల్ పార్టీ సజెషన్స్ తీసుకుంటాము. గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసి యింప్లిమెంట్ చేద్దాము. కార్యక్రమాన్ని డైల్యూట్ చేసే విధంగా, అపోహలు వచ్చే విధంగా మనం చేయవద్దని హౌస్‌లో అందరినీ కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో చాలామంది యిన్‌వాల్వ్ అయినారు. రాజశేఖరరెడ్డిగారు కూడా యిన్‌వాల్వ్ అయినారు. వారి కాన్‌స్టిట్యుయెన్సీలో యింప్లిమెంట్ చేశారు. వారందరినీ అభినందిస్తున్నాను. కేంద్రం రైస్ యిచ్చినా డబ్బుతో సమానం .కేంద్ర ప్రభుత్వం డబ్బు యివ్వడం లేదు, రైస్ యిస్తోంది, ఉపయోగించుకోండని చెప్పాను. ఆ విధంగా చాలామంది ఎంఎల్ఏలు రాజకీయాలకు అతీతంగా యిన్‌వాల్వ్ అయినారు. సర్పంచ్‌లు, యంపిపిస్, యంపిటిస్, అందరూ యిన్‌వాల్వ్‌కావడం వల్ల ఈమాత్రం చేయగలిగారు. కావాలంటే ఆల్ పార్టీ మీటింగ్‌లో డిస్కస్ చేద్దాము. విజిలెన్స్‌ను ఎట్లా స్ట్రెంగ్తెన్ చేయాలో, యాక్షన్ ఏరకంగా ఫర్మ్ గా తీసుకోవాలో ఆలోచిద్దాము. ఈ శనివారం ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమంటే పెడతాను. నాకు అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను. పర్ క్యాపిటా యిన్‌కం పెరిగే వరకు ప్రోగ్రామ్ తీసుకుంటే తీర్మానానికి ఒప్పుకుంటాము అని వారంటున్నారు. జూన్ వరకు మాత్రమే పెంచండి అని అడిగే అవకాశం వుంది. అందుకోసం అడుగుతున్నాను.

## <u>తీర్మానం</u>

'' రాష్ట్రంలో నెలకొని వున్న కరువు పరిస్థితుల వల్ల కార్మికులకు ఉపాధి కల్పించవలసిన అవసరం వున్నందువల్ల పనికి ఆహార పథకం జూన్ నెలాఖరు వరకు పొడిగించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా కోరుతూ ఈ సభ తీర్మానిస్తున్నది.''

ఉ.10.40

నేను ఒకటే కోరుతున్నాను, ఇందులో కాంట్రవర్సీ లేకుండా ముందుకు పోవలసిన అవసరం ఉంది అవసరమయితే వారానికి ఒక రోజు ఆల్ పార్టీస్ మీటింగ్స్ పెట్టమంటే పెడతాను. మీరు చెప్పండి. నేను ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాను. ఎప్పటికప్పుడు స్ట్రీమ్‌లైన్ చేసుకొందాం . కాబట్టి ప్రతి ఒక్కరు కూడ ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సుదీర్ఘ ఉపన్యాసం విన్నాం . ఇది ఒక మంచి కార్యక్రమం. ఈ కార్యక్రమం కొనసాగవలసిన అవసరం ఉంది. అయితే ఈ కార్యక్రమం సక్రమంగా అమలు జరగవలసిన అవసరం కూడ ఉంది. ఎవరి కొరకు అయితే ఈ కార్యక్రమం ఉద్దేశించబడిందో, గ్రామీణ పేదలకు రెక్కాడితే గాని డొక్క ఆడదో, డొక్క ఆడినా పనులు లేని వాళ్లు ఉన్నారో, వాళ్లకు మేలు చేయడం కోసం ఈ కార్యక్రమం కొనసాగవలసిన అవసరం ఉంది. ఆయనగారు చెప్పినట్లుగా, ఇంకా రెండు, మూడు సంవత్సరాల వరకు కొనసాగించడానికి ఏ మాత్రం అవకాశం లేదు. జూన్ నెలాఖరు వరకు కొనసాగించడమే చాల కష్టమవుతుందని అంటే, అట్లాగే కానీయండి. మాకేమి అభ్యంతరం లేదు. ఎంతవరకు వీలుంటే, అంతవరకు మీ ఇన్‌ఫ్లూయన్సీని కేంద్ర ప్రభుత్వం మీద ఉపయోగించండి. మాకేమి అభ్యంతరం లేదు. కాని మా బాధల్లా, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కార్యక్రమంలో జరుగుతున్న లోటుపాట్లు బయటకు రావాలి. మళ్లీ మళ్లీ ఇటువంటి లోటుపాట్లు జరగకుండా ప్రతి లెవల్‌లోనూ చెక్స్, కౌంటర్ చెక్స్ ఉండాలి. పంచాయితీరాజ్ వ్యవస్థలో మరి ముఖ్యంగా ఎన్నుకోబడిన సర్పంచులను, స్థానిక ప్రజా ప్రతినిధులను ఇందులో పూర్తిగా ఇన్‌వాల్వ్ చేయండి. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్‌ను తప్పనిసరిగా అమలుకాబడాలి. ఇవన్నీ జరుగుతున్నాయా, లేదా చూడటానికి , జరిగినవి సరిగ్గా జరిగాయా లేదా గమనించడాకి ఒక హౌజ్ కమిటీని వేయమని కోరుతున్నాం . ఈ హౌజ్ కమిటీలో మళ్లీ మీ తెలుగుదేశం పార్టీ సభ్యులే మెజార్టీగా ఉంటారు కాబట్టి , హౌజ్ కమిటీని వేయగల్గితే తప్పనిసరిగా లోపాల్ని చూడగల్గుతాం, జరిగిన తప్పులు మళ్లీ మళ్లీ జరగకుండా చూడగల్గుతాం . కాబట్టి మీరు స్థానిక ప్రజాప్రతినిధులను కూడ ఈ కార్యక్రమంలో ఇన్‌వాల్వ్ చేయండి. వాటిని నిర్వీర్యం చేయకండి. ఎవరికొరకు ఈ కార్యమ్రం ఉద్దేశించబడిందో, వారికి నేరుగా మేలు జరిగేటట్లు చూడటానికి ఒక హౌజ్ కమిటీని వేయమని మరొక్కసారి ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, కేంద్రంలో ఉన్నటువంటి మా ప్రభుత్వం ఈ పనికి ఆహార పథకాన్ని అమలు చేస్తున్నది. ఇది చాల మంచి పథకం . దీనిని ఎంత త్వరగా ఇంప్లిమెంట్ చేస్తే, అంత ఎక్కువగా మళ్లీ మళ్లీ బియ్యం ఇస్తామని చెపుతున్నది. అందుకోసమే, రెండు, మూడు సార్లు ఈ స్కీమ్‌ను ఎక్స్‌టెండ్ చేసుకొంటూ పోయారు. మరింత టైమ్‌ను ఎక్స్‌టెండ్ చేయడం కోసం ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. అదే సమయంలో ఇప్పుడు జరిగిన డిస్కషన్‌లో ఈ స్కీమ్ అమలులో చాల అవకతవకలు జరిగాయని సభ్యులు చెప్పారు. వాటిని రెక్టిఫై చేయడం కొరకు రెగ్యులర్‌గా ఆల్ పార్టీస్ మీటింగ్స్‌ను రెగ్యులర్ ఇంటర్‌వెల్స్‌ల్లో కండక్టు చేయాలని చెప్పి కోరుతున్నాను. హౌజ్ కమిటీ అంటే టైమ్ తక్కువగా ఉంది. మార్చి వరకే మనం ఇక్కడ ఉంటాం . గతంలో మనం అనేక హౌజ్ కమిటీలు అడిగి వేయించుకున్నాం . వాటికే మెంబర్స్ అటెండ్ కాలేకపోతుంటే ఇదొకటా? కాబట్టి ఈ సమావేశాలు పూర్తయ్యే లోపల రెండు, మూడు సార్లు ఆల్ పార్టీస్ మీటింగ్స్ పెట్టండి. దాని వల్ల రిజల్ట్సు వస్తాయి. అదే సమయంలో అవకతవకలు జరగకుండా చూడాలి. ఇదే సమయంలో ఒక విషయాన్ని ముఖ్యమంత్రిగారిని అడగదలుచుకున్నాను. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఈ స్కీమ్‌లో గవర్నమెంట్ యొక్క షేర్ 923 కోట్ల రూ.లు ఉందన్నారు. అయితే మామూలుగా రెగ్యులర్‌గా జరిగేటటువంటి వర్క్స్‌ను దీనికి ట్యాగాన్ చేయడం వల్ల ఈ అమౌంట్ వచ్చిందా లేదా పూర్తిగా ఈ కార్యమ్రానికే అలాట్ చేశారా?దాని గురించి చెపితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :– గౌ.ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానంపై మేమందరం ఏకాభిప్రాయంతోనే ఉన్నాం . జూన్ వరకు కాదు,జూలై చివర వరకు మనకు వర్షాలు ఉండవు కాబట్టి జూలై ఆఖరు వరకు స్కీమ్‌ను ఎక్స్‌టెండ్ చేయమంటూ ఈ తీర్మానానికి చిన్న అమెండ్‌మెంట్ చేస్తే మాకేమి అభ్యంతరం ఉండదు. గత సమావేశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులు పెట్టి, జిల్లా రెవ్యూ చేస్తారన్నారు. మీరు ప్రొసీడింగ్స్ తెప్పించుకొని చూడండి. తీరా, సమావేశాలు అయి మేము మా జిల్లాకు వెళ్లితే, మంత్రులు తమ అనుయాయులకు ఇచ్చారు. మా జిల్లాలో అక్కర్లేని రోడ్లను వేశారు. కాబట్టి ఇటువంటి అవకతవకలను

పరిశీలించడానికి మీకేమిటి అభ్యంతరం? చేయని పనులకు బిల్లులు పెట్టుకున్నారు. తిన్న వాళ్లు తిన్నారు అని చెప్పడానికి అభ్యంతరం ఏమిటి? పొక్లెయిన్‌లు, యంత్రాలతో పనులు చేయించారు. వాటి మీద చర్య లేదు. వాటి మీద వివరణ లేదు. కూలీల నోట్లో మన్ను కొట్టారు. నేను వీటి గురించి ఆలోచించమంటే, మీరు ఇర్రిటేట్ అవుతారు ఎందుకు?

మేడమ్ స్పీకర్ :- దోజ్ హూ ఆర్ ఫర్ ది ..........

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్లుగా, హౌజ్ కమిటీని వేస్తే రాంగ్ సిగ్నల్స్ పోయే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆల్ పార్టీస్ మీటింగ్స్ రెగ్యులర్‌గా పెట్టుకుందాం . ఫ్లోర్ లీడర్స్ మీటింగ్స్ పెట్టుకుందాం . మీ యొక్క సజేషన్స్ ఇవ్వండి. క్రింద నుండి పై వరకు పకడ్బందీగా ఏ విధంగా చేద్దామో ఆ విధంగా చేద్దాం . విజిలెన్స్‌వింగ్ నుండి, అదే మాదిరిగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా నుండి రిపోర్టులు తెప్పించుకొని, ఏ విధంగా ఈ కార్యక్రమాన్ని అవకతవకలు లేకుండా చేయాలో చేద్దాం . హౌజ్ కమిటీ అంటే ఈ కార్యక్రమం ఆగిపోయే పరిస్థితి వస్తుంది. దయచేసి అందరూ కోఆపరేట్ చేయవలసిందిగానూ, రాష్ట్ర ప్రయోజనలు కాపాడవలసిందిగానూ కోరుతున్నాను. ఈ హౌజ్ అయ్యే లోపలే రెండు మూడు మీటింగ్స్ పెట్టుకుందాం. మనకు డిటేల్డ్‌గా ఇన్‌ఫర్మేషన్ వస్తుంది. అవసరమయితే రెవెన్యూ మినిస్టర్ ఆధ్వర్యంలో అందరూ ఫ్లోర్ లీడర్స్ కూడ కొన్ని వర్క్స్‌ను రాండమ్‌గా చూడండి. నాకేమి అభ్యంతరం లేదు. దాని వల్ల కార్యక్రమం ఇంకా బాగా జరుగుతుందని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, ప్రొటెస్టు . ఫ్లోర్ లీడర్స్ లేదా అపోజిషన్ పార్టీ వాళ్లతో మీటింగ్స్ పెడతామన్నారు. నాకేమి అభ్యంతరం లేదు. పెట్టమనండి. స్టేట్ లెవల్ మీటింగే కాకుండా, జిల్లా లెవల్‌లో మీటింగ్స్ పెడితే ఇంకా కొంచెం ఉపయోగకరంగా ఉంటుంది. ఏదైనా, హౌజ్ కమిటీని వేస్తే, ఇంకా కూపీలు లాగడానికి అవకాశం ఉంటుంది. హౌజ్ కమిటీని వేయకపోవడం ప్రభుత్వం యొక్క పారదర్శకత్వానికి మచ్చగా ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం అనిపించుకుంటున్నది. హౌజ్ కమిటీని వేయని వైఖరికి నిరశనగా మేము ప్రొటెస్టు చేస్తున్నాం .

శ్రీ నోముల నర్సింహయ్య :- నేను చెప్పిన విషయాల్ని ముఖ్యమంత్రిగారు అర్థం చేసుకున్నా, హౌజ్ కమిటీకి ఒప్పుకోవడం లేదు. హౌజ్ కమిటీని వేయడానికి ఎందుకు భయపడుతున్నారు? ఇది సరైన పద్ధతి కాదు. ఆడలేక గజ్జెలు మోగటం లేదనట్లుగా ఉంది. దీనిని మేము నిరసిస్తున్నాం .

మేడమ్ స్పీకర్ : రిమేనింగ్ క్వశ్చన్స్ డీమ్డ్ టు హేవ్ బీన్ ఆన్సర్డ్ .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- క్వశ్చన్స్ పోస్ట్‌పోన్ చేయండి మేడమ్.

ఉ. 10.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః- అధ్యక్షా, ఎక్కడైనా మిస్‌యూజ్ జరిగినట్లు శాసనసభ్యులు భావిస్తే, వారి వద్ద ఇన్‌ఫర్మేషను ఉంటే నాకు పర్సనల్‌గా లెటర్ రాయండి. పనులు ఇండికేట్ చేయండి. నేను విజిలెన్సు ద్వారా వెరిఫై చేయిస్తాను. తగు చర్యలు తీసుకుని మళ్లీ ఇన్‌ఫాం చేస్తాను. పనులన్నీ ఎలెక్టెడ్ బాడీస్‌కు ఇస్తున్నాము. మీరు కూడా ఇన్‌ఫర్మేషను ఇవ్వగలిగితే యాక్షను తీసుకుంటాము. మీరంతా కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి : – స్పీకర్ మేడమ్, రెండు ప్రశ్నలు మాత్రమే అయినాయి. ఇంకా చాలా మిగిలిపోయాయి. నెక్స్ట్ వర్కింగ్ డేకి వీటి పోస్టు చేయండి. అందరు పార్టీ నాయకులను అడగండి.

మేడమ్ స్పీకర్:– మైసూరారెడ్డి గారూ, ఫస్టు క్వశ్చనుకి 15 నిముషాలైంది. రెండు గంటలు పట్టింది రెండవ ప్రశ్నకి. షార్టు డిస్కషను కంటే ఎక్కువ చేశాం. మిగిలినవి ఇంకోరోజుకు పోస్టు చేయడం జరగదు. ప్రతిసారీ ఇట్లానే జరుగుతూ వుంటుంది. I already said that the remaining questions are deemed to have been answered. క్వశ్చనవరులో క్వశ్చన్సు పూర్తి చేసినట్లయితే కావాలనుకుంటే షార్టు డిస్కషన్సు పెట్టుకోవచ్చు. ఎన్ని గంటలు ఒక్కొక్క క్వశ్చనుకి? షార్టు డిస్కషనులో ఇది ఉంది. అయినా క్వశ్చనుగా వచ్చిందని టేకప్ చేశాం. ఇంత టైము తీసుకున్నారు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి : – మేడమ్, క్వశ్చనవరులో జరిగింది. కాదనడం లేదు. గతంలో కూడా ఇటువంటి సత్సంప్రదాయాలుండాలని రెండు మార్లు రూల్సు బుక్ రిఫర్ చేశాము. ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పాం. ఇప్పుడు మా సభ్యులు కూడా చెబుతున్నారని మౌనంగా ఉన్నాను. అందరూ చెప్పారు కదా. మా సభ్యులకు అన్యాయం జరుగుతుందని మా విన్నపం. కాబట్టి ఈ క్వశ్చన్సు నెక్స్ట్ డే కి పోస్టు చేయండి.

మేడమ్ స్పీకర్:– భవిష్యత్తులో చూద్దాం. ఇప్పుడు సహకరించమని అడుగుతున్నాను.

SRI K. CHANDRASEKHARA RAO: My submission to you is, kindly postpone the questions.

MADAM SPEAKER: I will not postpone.

SRI K. CHANDRASEKHARA RAO: Why are you taking us to task Madam? వారంలో మాకు ఇచ్చింది ఒక క్వశ్చను. మేమేం తప్పు చేశాం? ఇదేం అన్యాయం? వన్ వీక్‌లో వన్ క్వశ్చన్ వచ్చింది.

మేడమ్ స్పీకర్:– హౌసులో అందరు సభ్యులూసహకరిస్తేనే అవుతుందండీ.

SRI K. CHANDRASEKHARA RAO: My humble submission is వారంలో ఒక క్వశ్చను వచ్చింది. గొడవ పేరు మీద ఇవ్వకపోతే ఎట్లా? మేము సహకరిస్తున్నాం. ఎవరు సహకరించలేదో వారికివ్వకండి. As a mercy you have to come to our rescue, Madam. I think you please consider our request. మా క్వశ్చను పోస్టుపోన్ చేయండి దయచేసి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : – అధ్యక్షా, రెండవ క్వశ్చనుకు రెండు గంటలు జరిగింది. రిజల్యూషను కూడా పాస్ చేసుకున్నాం. సమస్య తీవ్రతను బట్టి అంత సమయం పట్టింది. నో ప్రాబ్లెం. ఈవేళ క్వశ్చన్లు లాట్‌లో వచ్చినవి. అవి మెంబర్సు రైట్. తొమ్మిదిన్నర గంటల తర్వాత క్వశ్చన్సుకి ఇచ్చినట్లు సింగిల్ సప్లిమెంటరీ అయినా ఇవ్వండి. వీలు కాకపోతే పోస్టుపోన్ అయినా చేయండి. రెండింటిలో ఏదో ఒకటి చేయండి. లేకపోతే మెంబర్సుకున్న రైట్‌ను హుషష్ చేసినట్లవుతుంది.

మేడమ్ స్పీకర్ : –నేను ముందునుంచీ చెబుతున్నాను. ప్రశ్నలన్నీ చాలా ఇంపార్టెంటువి. అన్నీ మనకు తెలుసు. ఒక్కొక్క ప్రశ్నకు ఇంతింత టైము తీసుకుంటే ఎలా? సభ్యులందరూ కోఆపరేట్ చేస్తే పూర్తవుతాయి. భవిష్యత్తులో ఆ విధంగా సహకరించండి. Please come in another form. Remaining questions are deemed to have been answered.

(అనుబంధము-1)

SRI K. CHANDRASEKHARA RAO: I want to protest.

MADAM SPEAKER: Chandrasekhara Rao garu, come in another form.

SRI K. CHANDRASEKHARA RAO: I want to go on record. వారానికి ఒక క్వశ్చను వచ్చింది. లాటరీ పెట్టారు. దీనికి పార్టీ కాదు. మేము గొడవ చేయలేదు. అందువల్ల మా క్వశ్చనును పోస్టుపోన్ చేయండి. We are at no fault. ఇది అన్‌ఫెయిర్. దీనిని సీరియస్‌గా ప్రొటెస్టు చేస్తున్నాను.

## బనగానపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వంత భవనాల మంజూరు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 46-ఎ(4537-హెచ్)

శ్రీ బి. పార్థసారధిరెడ్డి (పాణ్యం)- గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. 1993-94 సంవత్సరంలో బనగానపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా?
ఆ. ఇప్పటి వరకూ మౌలిక సదుపాయాలు అంటే స్వంత భవనాన్ని సమకూర్చని విషయం కూడా వాస్తవమేనా?
ఇ. అట్టి కళాశాలకు స్వంత భవనాన్ని సమకూర్చడానికి ప్రభుత్వం చర్యలను తీసుకుంటున్నదా?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు) ః-**

అ. అవునండీ
ఆ. అవునండీ
ఇ. అవునండీ

శ్రీ బి. పార్థసారధిరెడ్డి ః- అధ్యక్షా, నా నియోజకవర్గంలో బనగానపల్లిలో 1993-94లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించడం జరిగింది. భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చేక 4 ఎకరాల స్థలాన్ని శాంక్షను చేయడం జరిగింది. ఈ డిగ్రీ కాలేజీకి పక్కా భవనాలు ఎప్పుడు మంజూరు చేస్తారు?

శ్రీ కరణం రామచంద్రరావు ః- అధ్యక్షా, స్థల సేకరణ ఇంకా పూర్తి కాలేదు. గౌరవ శాసనసభ్యులు మరొక క్షేత్రంలో 10 ఎకరాలు కేటాయించమని వినతి పత్రం పంపించారు. స్థల సేకరణ పూర్తి కాగానే కొంత డబ్బు ఇవ్వాలనుకుంటున్నాము. స్థల సేకరణ కోసం ప్రాసెస్‌లో ఉంది.

# బీడీ కార్మికుల సమస్యలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.46-బి (4537 -ఇ)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, ఎన్. రాజయ్య (భద్రాచలం)- గౌరవనీయులైన కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. రాష్ట్రంలో బీడీ ఆకుల పరిశ్రమ సంక్షోభం వల్ల ఉత్పన్నమైన బీడీ కార్మికుల సమస్యలు, వారి అర్థాకలి నిండని పరిస్థితి గురించి ప్రభుత్వానికి తెలుసా? తెలిసినట్లయితే ఆ వివరాలేమిటి? అందుకు గల కారణాలేమిటి?
ఆ. వారి సమస్యలు తీర్చడానికి గుర్తింపు కార్డులు జారీ చేయడం, కనీస వేతనాలు చెల్లించడం వంటి వాటిని చేపట్టడానికి, సాంఘిక సంక్షేమ చర్యలను అమలు చేయడానికి ఏవేని చర్యలు తీసుకున్నారా? తీసుకున్నట్లయితే ఆ వివరాలేమిటి?
ఇ. లేనట్లయితే, కనీసం ఇప్పటికైనా బీడీ కార్మికుల జీవనోపాధిని సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందా?

**కార్మిక మరియు ఫ్యాక్టరీల శాఖ మంత్రి( శ్రీ సుద్దాల దేవయ్య )ః-**

అ. బీడీ ఆకుల పరిశ్రమ సంక్షోభం వల్ల కార్మికులు అర్థాకలి పరిస్థితిలో ఉన్నారనడం వాస్తవం కాదు.
ఆ. బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం, కనీస వేతనాలు చెల్లించడం వంటి వాటిని రాష్ట్ర కార్మిక శాఖ అమలు పరుస్తున్నది. హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ వెల్ఫేర్, సెస్ కమిషనరు ద్వారా కార్మికులకు సాంఘిక సంక్షేమ ప్రయోజనాలను విస్తరింప జేయడమవుతున్నది. వివరాలు గౌరవ సభ్యులకు అందజేస్తాను.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య ః- అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానంలో చాలా అభ్యంతరకరమైన విషయాలున్నాయి. బీడీ వర్కర్సుకు సంబంధించి స్టార్వ్డ్ కండిషన్సు లేవని అంటున్నారు. ఎట్లా వుందంటే, ఒప్పందం ముగిసిపోయింది, అందుకని ఎంతో కొంత పెంచమని అడిగినందుకు ఆ కంపెనీస్‌ను మూసివేయమన్నారు. అంతకు ముందున్న మినిస్టరు గారికి అనేకసార్లు ఫిర్యాదులు ఇచ్చాము. మంత్రి గారు ఇప్పుడు కరువు లేదంటున్నారు. ఇదెలా వుందంటే, '' కోడి గుడ్డంత బంగారం లేని కొంప ఉంటుందా'' అన్నట్లుంది. ఇందులో ఉన్నది మెజారిటీ మహిళలు. అణగారిన మహిళలు, మరో పని లేని మహిళలు. ఏ మాత్రం ఒప్పందం ఖాతరు చేయకుండా, లేబరు డిపార్టుమెంటు రాకుండా, ప్రేక్షక పాత్ర వహిస్తూ వుండటం వల్ల సమస్య పరిష్కారం కావడం లేదు. అక్కడి మహిళలు ఆందోళన చేస్తున్నారు. ఈ విషయం అనేక సార్లు తెలియజేసినప్పటికీ, వారి సమాధానంలో '' ఉత్పన్నం కాదు '' అంటే ఇంతకన్నా ఏం చేయాలి? ప్రభుత్వానికి ఎంతకూ చెవికి ఎక్కదు. ఏమన్నా అంటే ప్రతిపక్షాలకు మైండ్ సెట్ కావాలి, మారాలి అంటారు. మంత్రి గారు వాస్తవాలు తెలుసుకోకుండా చెబుతున్నారు. నేను ప్రత్యేకించి కోరేది, ఒక పాయింటుకు 10 పైసలు చెల్లించమని అడిగితే చెల్లించలేదు. కార్మికులకు రావలసినవి రావడం లేదు.

ఉ 11 .00

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, బీడీకార్మికులు, తెలంగాణా రాయలసీమ జిల్లాల్లో ఎక్కువగా దీనిమీద ఆధారపడి బ్రతుకుతున్నారు . దీనికి సంబంధించిన అంశంపై మంత్రిగారి సమాధానం చాలా అస్పష్టంగా ఉంది . దీనికి కావలసిన మినిమం సదుపాయాలు కూడా లేక వారు ఇబ్బంది పడుతున్న ఈ తరుణంలో గత సమావేశాల సమయంలో ఆ కార్మిక ప్రతినిధులు వచ్చి రాయబారం నడిపి ఉన్నారు . దీనికి కావలసిన అన్ని పటిష్ట చర్యలు తీసుకునే విషయంలో మంత్రిగారి సమాధానం చాలా అస్పష్టంగా ఉంది . వారు చెబుతున్నది ఏవిధంగా ఉందంటే ఎందుకు వెళుతున్నావంటే ఎగెయ్యడానికి అన్నట్లుగా మంత్రిగారి సమాధానం ఉంది . కాబట్టి దీనిని పరిపుష్టం చేయడానికి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ టి జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు బీడీఆకు పరిశ్రమ సంక్షోభంలో లేదని చెబుతున్నారు . వాస్తవంగా గౌరవ మంత్రిగారు తెలంగాణా ప్రాంతం కరీంనగర్ జిల్లా నుండి వచ్చినవారు . వారికి సమస్య తెలియంది కాదు . గతంలో కార్మికులు ఎంత పనిచేయగలిగితే అంత ఆకువేయడం , పొగాకు సప్లయి చేయడం గానీ జరుగుతుండేది. దానివలన వారికి కనీసం వెయ్యి నుండి పదిహేను వందల బీడీలు చేసే అవకాశం ఉంది . కానీ ప్రస్తుతం బీడీ ఆకు కోతవిధించడం వలన కనీసం ఐదువందలు కూడా చేయలేకపోతున్నారు . మనం కనీస వేతనాల చట్టం అమలుచేస్తున్నాము . దానికనుగుణంగా ఆ కార్మికులకు రోజుకు రు 66 ల వేతనం కల్పించాలి . నెలకు నాలుగురోజులు సెలవుదినాలు తీసివేసినా గానీ ....

మేడమ్ స్పీకర్ : క్లారిఫికేషన్ అడగమంటే, వివరంగా మాట్లాడుతూ ఉంటే ఎట్లా ?

శ్రీ టి జీవన్ రెడ్డి : ఎట్లాగండీ, ఇది చాలా ఇంపార్టెంట్ సమస్యండీ .

మేడమ్ స్పీకర్ : మీరు స్పీచ్ ఇస్తే ఎట్లా ? క్లారిఫికేషన్ అడగండి . మీవలన మిగిలిన వారికి అవకాశం లేకుండాపోతుంది .

శ్రీ టి జీవన్ రెడ్డి : నెలకు 26 దినాలు పనిదినాలుగా పెట్టుకున్నాగానీ కనీసం నెలకు పదిహేను వందలు, పదహారు వందలు వేతనం వచ్చేవిధంగా చూడాలి . ఈరోజు కనీసం ఐదువందల రూపాయల వేతనం ఇప్పించలేకపోతున్నాము . దయచేసి వాస్తవం గమనించండి . ఒక కార్మికురాలు ఎంత పనిచేస్తే అంత బీడీ ఆకు, పొగాకు వేసి, ప్రతిమాసానికి వారికి పదిహేను వందల వేతనం వచ్చేవిధంగా చర్య తీసుకున్నప్పుడే బీడీ కార్మికుల సంక్షేమం పరిరక్షించిన వారం అవుతాము . ఇంకొక సమస్య ఏమిటంటే, ఈ బీడీ చేయడం వలన టి బి వచ్చే అవకాశం ఉంది . వారికి హాస్పిటల్ వసతి కర్యాలు కల్పించాలి . ప్రధానంగా తాలుకా కేంద్రాలలో భారతప్రభుత్వం వారి లేబర్ హాస్పిటల్స్ లేవు . లేకున్నా గ్రామీణ ప్రాంతాలలో వైద్యులు పర్యటించి వారికి వైద్య సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నప్పుడే మంత్రిగారు బీడీ పరిశ్రమను రక్షించిన వారు అవుతారు . అన్నింటికంటే ముఖ్యమైన ప్రమాదం మిని సిగిరెట్ . మిని సిగిరెట్ మార్కెట్‌లో ప్రవేశించడం వలన బీడీ కార్మికులకు పని దొరకడంలేదు . దీనిని బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను . అప్పుడే బీడీ పరిశ్రమను ప్రోత్సహించినవారం అవుతాము . దయచేసి రాష్ట్రంలోని లక్షలాది మంది మహిళా బీడీ కార్మికుల ప్రయోజనాలు కాపాడాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, నేను ప్రశ్న అడగడంలేదు . ఇంతకుముందు గౌరవసభ్యులు మాట్లాడినదాంట్లో అన్‌పార్లమెంటరీ పదం ఉంది . దానిని చూచి తీసివేయాలని కోరుతున్నాను .

మేడమ్ స్పీకర్ ః  అన్‌పార్లమెంటరీ  ఉంటే  తీసి వేస్తున్నాను .

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి)ః  అధ్యక్షా, బీడీ వర్కర్లు  అనాథరైజ్డు సెక్టారుకు  సంబంధించిన వాళ్లు .  చాలావరకు హౌస్‌వైఫ్స్  ఉంటారు . పిల్లలకు  పాలిచ్చే తల్లులు  పార్ట్‌టైంగా  పనిచేసుకుంటుంటారు . ప్రభుత్వం  అది చేయలేదు, ఇది చేయలేదు  అనే దానికంటే,  కొన్ని  సూచనలు  చేయదలచుకున్నాను . మంత్రిగారు  కొత్తగా వచ్చారు కాబట్టి వారికి  అవగాహన వచ్చిందనే  చెబుతున్నాను .    ఇందులో సంక్షేమ పథకాలు  భారతప్రభుత్వం  వారివి, రాష్ట్రప్రభుత్వం  వారివి   ఉన్నాయి . ఇంప్లిమెంటేషన్  అధికారం  రాష్ట్రప్రభుత్వానికి  ఉంది .  వారికి  హౌస్‌సైట్స్   ఇచ్చేదానికి  చర్య తీసుకోలేదు .  ఆ విధంగా ఇచ్చినపుడు  కేంద్రప్రభుత్వం నుండి  రు 40 వేల రుణం మంజూరు అవుతుంది .  అందులో రు 20 వేలు సబ్సిడీ, రు 20 వేలు  లోను . అది  ఇవ్వడంలో  లెంగ్తీ ప్రొసీజర్ ఉంది .  దానికి  పిఎఫ్ కార్డు కావాలి,  ఐడెంటిఫికేషన్ కావాలని దానికి  డిస్ట్రిక్ట్ లేబర్  ఆఫీసర్‌కు పంపాలి, డిఎం హౌసింగ్‌కు పంపాలి, ఎ ఇ స్టేట్  హౌసింగ్‌కు పంపాలి . ఆ తరువాత  జిల్లా కలక్టరుకు వెళ్లి, స్టేట్ వెల్ఫేర్ కమీషనరేట్‌కు వెళ్లి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు  పోవలసి  ఉంది .  ఆ విధంగా  కాకుండా  ఐ ఏ వై  హౌసింగ్ స్కీముల మాదిరిగా  కలక్టరుగారికి గానీ, డిఎం హౌసింగ్‌కు గానీ  అధికారం  ఇస్తే, సామాన్యజనం  ఢిల్లీ వెళ్లి  తీసుకునే  పరిస్థితి  లేదు కాబట్టి  ఈ విధంగా  చేయాలని  కోరుతున్నాను .  ఇదివరకు  హుస్నాబాదు, పెద్దపల్లిల వద్ద బీడీ  వెల్ఫేర్ హాస్పిటల్స్ ఉన్నాయి . ఏ కారణంతోనో వాటిని  ఎత్తివేశారు .  వాటిని  తిరిగి  తెచ్చే ప్రయత్నం చేయాలి .   లేకపోతే,  తెలంగాణా ప్రాంతంలో  బీడీ వర్కర్లు ఎక్కువగా  ఉన్నారు  .  రాష్ట్రం మొత్తం మీ 10 లక్షల మంది  ఉంటే,  5 లక్షల మంది  ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్లలో పనిచేస్తున్నారు  .  వారికి   వెల్ఫేర్  యాక్టివిటీస్  ఏ మాత్రం చేయడంలేదు . కేంద్రప్రభుత్వం  స్కాలర్‌షిప్స్ ఉన్నాయి .  హెల్త్ స్కీములు ఉన్నాయి .  వాటిని  ఇంప్లిమెంట్  చేయాలని కోరుతున్నాను .

డా. ఎం ఎస్ పార్థసారథి ః  అధ్యక్షా,  ఈ బీడీ కార్మికులకు  సంబంధించి  ముఖ్యమైన  సమస్య వారికి  గుర్తింపు కార్డులు లేకపోవడం .   ఆ విధంగా  గుర్తింపుకార్డులు  ఉంటే  కేంద్రప్రభుత్వం నుండి  వచ్చే రు.40 వేలతో  వారికి  ఇండ్లు ఉచితంగా వస్తాయి .   అలాగే హాస్పిటల్స్ కూడా   ఏర్పాటు చేయాలి .   మా  కదిరి కానిస్టిట్యుయెన్సీలో  25 వేల మంది  బీడీ కార్మికులు ఉంటే, యాజమాన్యం  7 మందికి మాత్రమే కార్డులు  ఇచ్చింది .  అనార్గనైజ్డ్ సెక్టారు  కాబట్టి  వారికి  ఎప్పుడయినా పని  ఇవ్వని పరిస్థితి  ఉంటుంది .  అందువలన  లేబర్  ఆఫీసర్ ద్వారా  ఖచ్చితంగా  సంవత్సరానికి  రెండు మూడు వేల గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా  ప్రభుత్వం చర్యలు  తీసుకోవాలని  కోరుతున్నాను .

శ్రీ డి శ్రీనివాస్ ః  అధ్యక్షా,  చాలామంది  సభ్యులు  చాలా  సూచనలు  ఇచ్చారు . ప్రశ్నలు  అడిగారు .  ఈ పరిశ్రమకు ఒక ప్రమాదకరమైన  పరిస్థితి  ఏర్పడింది .   గత 5 సంవత్సరాల క్రితం  బీడీ పరిశ్రమ ప్రొడక్షన్  ఎంత  ఉండేది  ?  ఇప్పుడు ఎంతకు  పడిపోయింది  ?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః ప్రజలు   వాడకం  తగ్గించారు .

శ్రీ డి శ్రీనివాస్ ః నాగేశ్వర రావుగారు  అన్నట్లు  బీడీ  వాడకం   తగ్గలేదు .  దానికి  వేరే  కారణాలు  ఉన్నాయి .   రాష్ట్రం నుండి  ఈ  పరిశ్రమ వెళ్లిపోయే రోజులు  భయంకరమైన  పరిస్థితి  వస్తుంది .   దీనిపై  ఏమి చర్య  తీసుకుంటారు ?  ఇది వాస్తవం కాదా  ? రెండవది  బీడీ  కార్మికులను  ఇఎస్ ఐ పరిధిలోకి   తీసుకోవడంలేదు .    ఇదివరకు  లేబర్ మినిస్టరుగారు కృష్ణాయాదవ్‌గారు  చర్యలు తీసుకుంటామని చెప్పడం  జరిగింది .  ఈ కార్మికులను  ఇ ఎస్ ఐ పరిధిలోకి  తీసుకునే విధానం చూడాలని  కోరుతున్నాను .

శ్రీ కె ఆర్ సురేష్ రెడ్డి (బలకొండ)ః మేడమ్‌స్పీకర్, ఈ బీడీ కార్మికులు చాలాచోట్ల అనారోగ్యానికి గురవుతున్నారు . హాస్పిటల్స్‌కు వెళ్లడానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది . ఈ బీడీ కార్మికులకు మొబైల్ హాస్పిటల్స్ ఏర్పాటుచేసే ప్రతిపాదన ఉందా ? ఇంతకు ముందు జరిగింది . ఈ మధ్య జరగడంలేదు . మొబైల్ హాస్పిటల్స్ బీడీ కార్మికులు ఉన్న చోటకు పంపడానికి చర్యలు తీసుకుంటారా ? బీడీ ఇండస్ట్రీని కాపాడుతామని గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు . మినీ సిగిరెట్‌ను నిషేధించితే లక్షలాది మంది కార్మికులను ఆదుకున్నట్లు అవుతుంది . దీనిని నిషేధించడానికి ఏమిచర్యలు తీసుకుంటారు .

శ్రీ టి వెంకట రమణా రెడ్డి (మెట్‌పల్లి)ః బీడి కార్మికుల ఆరోగ్య సంరక్షణకు హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు . ఒక హాస్పిటల్ ప్రత్యేకించి కోరుట్ల హెడ్‌క్వార్టర్స్‌లో ఉంది . కానీ డాక్టర్లు లేరు . గతంలో మొబైల్ హాస్పిటల్ ఏర్పాటుచేశాము . వాహనం ఉండేది అది లేదు . తక్షణమే ఈ బీడీ కార్మికులు హాస్పిటల్స్‌కు రావాలంటే ఖర్చుతో కూడుకుంది కాబట్టి మొబైల్ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను .
ఉ.11.10

అదే విధంగా ప్రత్యేకించి బీడీ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తోంది. రాష్ట్రం నుంచి ఎన్నో ప్రతిపాదనలు వెళ్లినా, వాటిని రిజెక్ట్ చేసినట్లుగా తెలుస్తోంది. మరి అధికారులు ఈ విషయంలో ఏమి చేస్తున్నారు? ఈ విషయంపై ప్రత్యేకించి శ్రద్ధ కనబరుస్తారా?

(మైకు కనెక్షన్ తొలగించబడింది)

శ్రీ ఆర్.పాపారావు (సిరిసిల్ల)ః అధ్యక్షా, బీడీ కార్మికులు తెలంగాణా జిల్లాల్లో, ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని నా నియోజకవర్గమైన సిరిసిల్లలో అనేకమంది ఈ పరిశ్రమపై ఆధారపడి బ్రతుకుతున్నారు. పవర్‌లూమ్ కార్మికుల మహిళలు, చేనేత కార్మికుల మహిళలు, నూటికి నూరు పాళ్లు బీడీ పరిశ్రమపై ఆధారపడి వున్నారు. వారికి కార్మిక శాఖ నుంచి ఎటువంటి సపోర్ట్ వుండడం లేదు. వర్డీ బీడీ అనే పేరుతో వారు చేసిన కొన్ని బీడీలను లెక్కించకుండా వారి శ్రమను దోపిడీ చేస్తున్నారు. వర్డీ బీడీ సిస్టమ్‌ను తీసివేసి, వాటికి కూడా డబ్బులు ఇచ్చే విధంగా కార్మిక శాఖ నుంచి చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా వారికి గృహ నిర్మాణానికై రు.42,000/- చొప్పున ఇస్తామని అంటున్నారు కాని వాస్తవంగా ఇవ్వడం లేదు.

(మైకు కనెక్షన్ తొలగించబడింది)

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్)ః అదిలాబాదు జిల్లాలో బీడీ పరిశ్రమపై ఆధారపడిన మహిళలు, కార్మికులు ఎంతోమంది వున్నారు. కాబట్టి బీడీ కార్మికుల శ్రేయస్సును కాపాడడానికి, వారిని ప్రొటెక్ట్ చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. మినీ సిగరెట్, గుట్కాల వల్ల బీడీ పరిశ్రమ దెబ్బ తింటోంది. అలాగే వీరికి గృహ నిర్మాణానికై రు.20,000/- చొప్పున ఇవ్వడం జరుగుతోంది. కాని రు.42,000/- గృహానికి ఇచ్చే విధంగా ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఆ విధంగా గృహాలను మంజూరు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా పి.ఎఫ్. ల విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి అటువంటివి జరగకుండా వారికి లబ్ది చేకూరేలా బీడీ కార్మికులకు ఇచ్చి, వారిని రక్షించాలని కోరుతున్నాను.

శ్రీ సుద్దాల దేవయ్య ః  మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో రు.49.35 పైసలు, రు.49.92 పైసలు పట్టణ ప్రాంతాలలో వెయ్యి బీడీలకు, ఇస్తున్నాము.  యజమానులు, కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతోంది.  గుర్తింపు కార్డులను కూడా ఇస్తున్నాము. కొన్ని చోట్ల గుర్తింపు కార్డులు రావడం లేదని అన్నారు.  నేను మా అధికారులతో సమావేశమై గుర్తింపు కార్డుల విషయమై సత్వరమే  చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరిగింది.  ఇక వెల్ఫేర్ విషయానికి వస్తే, అందులో చాలా కార్యక్రమాలు వున్నాయి.  చాలా మందికి అవి తెలియదు.  నేను గౌరవ సభ్యులకు పాంప్లెట్స్ కూడా ఇచ్చాను.  సంక్షేమ కార్యక్రమాలను అన్నిటినీ వారికి అమలు చేసిననాడు వారు అభివృద్ధిలోకి వచ్చే అవకాశం వుంది.

హాస్పిటల్స్ విషయంలో కూడా గౌరవ సభ్యులు చెప్పారు, డాక్టర్లు కొన్ని చోట్ల లేరని అన్నారు, వెంటనే డాక్టర్లను నియమించడానికి చర్యలు తీసుకుంటాము.  ఇ.ఎస్.ఐ. పథకంలో బీడీ కార్మికులను చేర్చడం లేదని అన్నారు.  ఆ విషయం మీద కూడా చర్చలు జరుగుతున్నాయి.  ఇక ఇళ్ల విషయానికి వస్తే, భారత దేశంలో, మన రాష్ట్రంలో 39,000 ఇళ్లను తీసుకున్నాము, ఇంకా ఎక్కువ తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః  మంత్రిగారు చెప్పిన సమాధానం సాచివేత, దాటివేత వైఖరితో వుంది.  నేను కోరేది ఒక్కటే. వారికి వేతన సవరణ ఒప్పందం జరిగిన తరువాత యజమానులు తగిన విధంగా స్పందించి, వారికి ఇవ్వవలసిన ది ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం, చట్ట ప్రకారం, ఇచ్చారా లేదా?  ఇవ్వకపోతే మీరు ఏమి చర్యలు తీసుకున్నారు?  నేను స్పెసిఫిక్‌గా అడిగాను.  ఎ.పి. బీడీ సిగార్ వర్కర్స్ పేరుతో అనేక రిప్రజంటేషన్లతో మీ దగ్గరకు వచ్చాము.  దానిని  సరి చేసి భవిష్యత్తులో ఏమి చేస్తారో చెప్పాలి కాని, అది చేసాము, ఇది చేసాము అంటే ఎట్లా?

శ్రీ టి.జీవన్ రెడ్డి ః  అధ్యక్షా, కనీస వేతన చట్టానికి అనుగుణంగా ప్రతి కార్మికురాలు, ప్రతి రోజు ఎంత పని చేయగలిగితే అంత పని కల్పించాలని కోరాము.  ఒక కార్మికురాలు  వెయ్యి బీడీలు చేస్తే రు.49.50 వస్తుందని  గౌరవ మంత్రిగారు  చెప్పారు. ప్రతి కార్మికురాలు రోజుకు వెయ్యి బీడీలు చేస్తుంది.  బీడీలు చేయడానికి, ప్రతి కార్మికురాలికి, ప్రతి రోజు ఆకు, పొగాకు ఇచ్చే ఏర్పాటు చేస్తే, వారిని రక్షించిన వారమవుతాము.  అప్పుడు వారి వృత్తిని రక్షించిన వారమవుతాము.

మినీ సిగరెట్ బ్యాన్  గురించి మంత్రిగారు చెప్పలేదు.  ముఖ్యమంత్రిగారు గతంలో చెప్పారు.  వాటిని నిషేధించకపోతే, ఈ బీడీ పరిశ్రమను రక్షించడం సాధ్యం కాదు.  అందుకని, దీని మీద ఒక తీర్మానం పెడదాము.  Let us move a resolution. గౌరవ స్పీకర్‌గారు అనుమతిస్తే, ఈ సభ ద్వారా ఈ బీడీ పరిశ్రమ సంక్షోభంలోకి కూరుకుపోవడానికి కారణమైన మినీ సిగరెట్‌ను నిషేధించడానికి ఒక తీర్మానం కేంద్ర ప్రభుత్వానికి పంపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.  దయచేసి గౌరవ మంత్రిగారు నా సూచనను పరిగణనలోకి తీసుకుని, అందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు(బుగ్గారం) ః  మేడమ్, బీడీ కార్మికులు నా నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలోను, కోరుట్ల మునిసిపాలిటీలోను ఎక్కువ మంది వున్నారు.  అక్కడ ఆసుపత్రి వుంది, డాక్టరు వున్నారు.  కాని ఆయన రావడం లేదు, ఆసుపత్రిని సందర్శించడం లేదు, పేషంట్స్‌ను చూడడం  లేదు.  ఇదే కాకుండా అక్కడ వెహికిల్ కూడా లేదు.  మా దగ్గర ప్రతి విలేజ్‌లో బీడీ కార్మికులు వున్నారు.  కాబట్టి మొబైల్ ఆసుపత్రి కోసం చర్యలు తీసుకుంటే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మినీ సిగరెట్ల విషయంపై ఇదివరకు ముఖ్యమంత్రిగారు గతంలో స్పందించి చర్య తీసుకుంటామని అన్నారు కాని తీసుకోలేదు. ఇప్పటికైనా సరే, యాక్షన్ తీసుకోవాలి. గుట్కా వల్ల ఆరోగ్యం చెడిపోతుంది కాబట్టి దానిని నిషేధించాలని మనం పత్రికలలో చూసాము. అది కూడా చేస్తే చాలా మందికి లాభం చేకూరుతుంది.

శ్రీ సుద్దాల దేవయ్య : డాక్టర్లకు ఇప్పుడు రు.8,000/- ఇస్తున్నాము. దానిని ఎక్కువ చేయడానికి సెంట్రల్ గవర్నమెంట్‌కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అది వచ్చిన తరువాత డాక్టర్లందరినీ నియమించడం జరుగుతుంది. మినీ సిగరెట్ల విషయం గురించి ప్రస్తావించారు, అది నాకు తెలియదు, నేను తెలుసుకున్న తరువాత ఆ విషయం గురించి మాట్లాడతాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి : గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పారు. మీరు ఒక రిజల్యూషన్ పాస్ చేయండి. It is only to strengthen the Government.

శ్రీ సుద్దాల దేవయ్య : గౌరవ సభ్యులు చెప్పిన విషయం గురించి నాకు పూర్తిగా తెలియదు. ఆ విషయాన్ని గురించి మీరు నాకు ఇప్పుడు చెప్పారు. నేను తెలుసుకున్న తరువాత పరిశీలిస్తాను. గౌరవ సభ్యులందరికీ తెలుసు బీడీ పరిశ్రమ గురించి. ఇప్పుడు సుప్రీం కోర్టు బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడాన్ని నిషేధించింది. అందువల్ల 10 % వరకు బీడీలు త్రాగేవారు తగ్గారు. అందువల్ల కూడా బీడీ పరిశ్రమ సంక్షోభంలో పడింది. యజమానులతోనూ, బీడీ కార్మికుల సంఘం నాయకులతోనూ సమావేశం ఏర్పాటు చేసి, తప్పకుండా కార్మికులకు న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేసుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

SRI T. JEEVAN REDDY: The whole problem is that మినీ సిగరెట్లను నిషేధించడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ సుద్దాల దేవయ్య : జీవన్ రెడ్డిగారూ, నేను స్పష్టంగా చెప్పాను, అన్ని పార్టీల లీడర్లతోనూ మీటింగ్ పెట్టి నిర్ణయం తీసుకుంటాము.

## జీరో అవర్

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి (వెంకటగిరి): అధ్యక్షా, ఇది అగ్రికల్చర్‌కు సంబంధించిన అంశం. జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి రైతులకు రావలసిన సొమ్ము గురించి మాట్లాడుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ పంటల బీమా పథకంలో ఎన్నో లోపాలున్నాయనే విషయం అందరికీ తెలిసిన విషయమే. అసలు అమలు కావడం లేదన్నది కూడా అందరికీ తెలిసిన విషయమే. ప్రతి బీమాదారు అప్పు వున్నా లేకపోయినా బ్యాంకు ద్వారా పోవాలని అనడం వల్ల అప్పు తీసుకోని రైతు దగ్గర 3 % బీమా లేకపోయినా బలవంతపు వసూలు చేయడం, లేకపోతే అప్పు తీసుకున్న రైతు యొక్క చెరకు, ప్రత్తి లాంటి పంటలకు ప్రీమియం ఎక్కువ, రిస్క్ తక్కువ కాబట్టి రైతు భరించలేక నాకు ఇన్సూరెన్స్ వద్దని అంటే కూడా బలవంతంగా రైతు మీద రుద్దడం, శాంపిల్ కటింగ్‌కు మండలాలను ఒక యూనిట్‌గా తీసుకుని లెక్కించడం అర్థం లేని మాట.

ఇంకా ఎన్నో లోపాలు వున్న ఈ పథకం ప్రభుత్వం డ్రౌట్ ఏరియాగా పరిగణించి డిక్లేర్ చేసి రైతు ఇన్సూరెన్స్ కట్టకుండా, రైతుకు ఇవ్వవలసిన క్లెయిమ్ సకాలంలో ఇవ్వకపోవడాన్ని గమనించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో చెప్పాలని తమ ద్వారా కోరుకుంటున్నాను. చిన్న, సన్న కారు రైతులకు ప్రభుత్వమే చెల్లించవలసిన ప్రీమియం సకాలంలో కట్టారా అని అడుగుతున్నాను.
ఉ 11 . 20

ఉదాహరణకు నెల్లూరు జిల్లాలో సుళ్లూరుపేట రైతు సేనా సహకార సంఘానికి చెందిన 1560 మంది సభ్యులు 2000 సంవత్సరం రబీ పంట సందర్భంగా రుణాలు అందజేసిన సమయంలో వారి వద్ద నుండి వసూలుచేసిన 1 లక్ష 45 వేల 235 .55 పైసల భీమా ప్రీమియం క్రింద వసూలు చేసిన మొత్తాన్ని జాతీయ వ్యవసాయ భీమా పథకం క్రింద జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించడం జరిగింది . ఆ డి .డిలు కూడా ఉన్నాయి . దీనిని 3 . 5 . 2001 తేదీని ఆంధ్రప్రదేశ ప్రభుత్వం నెల్లూరు జిల్లా గజెట్లో ప్రచురించారు .

( ఆ కాగితాలను చూపించారు )

జిల్లాలో సూళ్లూరుపేట అనావారీ అంచనాల ప్రకారం ఫలసాయం 50 శాతం కంటే తక్కువగా , మండలస్థాయిలో పంటనష్టం 75 . 85 శాతానికి నిర్ణయిస్తే అదే ప్రాతిపదికపై సదరు మండలాలను కరువుపీడిత ప్రాంతంగా ప్రకటించడం జరిగింది . పైన పేర్కొన్న ఇన్స్యూరెన్స్ కంపెనీ వారు పలుమార్లు రైతు సేనా సహకార సంఘం కోరినా ఇంతవరకు ఖాతరు చేయకుండా రైతులకు చెల్లించవలసిన బీమాసొమ్మును అందించలేదు . ఈ విధంగా రాష్ట్రంలో ప్రకటించబడిన కరువుపీడిత ప్రాంతాలలో ఎంతమంది రైతులకు జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ వారి నుండి రావలసిన ఇన్స్యూరెన్స్ సొమ్ము అందక బాధపడుతున్న వివరాల సమాచారం ప్రభుత్వం వద్ద ఉందా ? ఉంటే, ప్రభుత్వం రైతులను ఆదుకోడానికి కార్పొరేషన్ ద్వారా సొమ్ము ఇప్పించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ? అది ఏ దశలో ఉంది ? ఎప్పుడు చెల్లిస్తారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : మేడమ్, గౌరవ శాసనసభ్యురాలు రెయిజ్ చేసిన ఇస్యూ వారు చేసిన సూచనలు నోట్ చేసుకున్నాను . తదుపరి చర్యలు తీసుకుంటాము .

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, ఇది తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి పంచాయతీరాజ్ సిబ్బందికి గత డిసెంబరు నెల నుండి జీతాలు అందడంలేదు . గతంలో ట్రెజరీల ద్వారా జీతాలు అందేవి . ఈ మధ్యకాలంలో బ్యాంకు ఎకౌంటు తెరవాలని చెప్పారు . గత డిసెంబరులోనే ఎకౌంట్లు తెరిస్తే ఇంతవంకు జీతాలు రాలేదు . వారు నాల్గవ తరగతి ఉద్యోగులు, ఈమధ్యనే నియమించబడిన పంచాయతీ కార్యదర్శులు వారంతా చాలా దీనావస్తలో ఉన్నారు . కనీసం ఈ నెలాఖరు వరకైనా జీతాలు చెల్లించలా ఆదేశాలు ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారిని, ఆర్థిక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రులకు తగుచర్యల నిమిత్తమై తెలియజేయడం జరుగుతుంది .

جناب سید سجاد - اسپیکر صاحبہ آندھرا پردیش میں 1982 سے شہر حیدرآباد میں مسلخ بنے ہوئے ہیں - جہاں پر جانوروں کو ذبح کیا جاتا ہے - ذبح کئے جانے والے جانور کئی مقامات سے شہر حیدرآباد میں لائے جاتے ہیں - شہر حیدرآباد کے اطراف جیسے ایل بی نگر، شمش آباد، بمبئی روڈ وغیرہ سے جانوروں کو شہر میں لایا جاتا ہے - عید کا زمانہ ہے لوگ بقر عید کیلئے جانوروں کو مختلف مقامات سے خرید کر شہر حیدرآباد کو لارہے ہیں - ایل بی نگر، شمش آباد اور بمبئی روڈ پر ضلع رنگا ریڈی کی پولس جانوروں کو لاریوں سے کو اتار کر گا وشالوں کے حوالہ کر رہی ہے - جب کے ان لوگوں کے پاس ویٹرنری ڈاکٹرس کے سرٹیفکٹس ہیں اس کے باوجود بھی پولیس لاریوں سے جانوروں کو اتار کر گاوشالوں کے حوالہ کر رہی ہے - اگر روکنا ہی مقصود ہوتا تو پنچایت والے روک سکتے تھے - یہ غریب لوگ پنچایت میں ٹیکس ادا کر کے ان جانوروں کو خرید کر شہر حیدرآباد لارہے ہیں - پولیس ان غریب لوگوں پر ظلم کر رہی ہے - گائے، بکری، بیل اور بھینس کو پولیس out cut پر روک رہی ہے - لاکھوں روپیوں کے جانوروں جیسے گائے بیل وغیرہ کو روک کر گاؤ شالوں کے حوالہ کر رہی ہے - میں ہوم منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ فوری ایس پی اور ڈی ایس پی رنگا ریڈی کو ہدایات جاری کریں کہ وہ فوری جو جانوروں کو گاؤ شالوں کے حوالہ کئے گئے ہیں انہیں فوری ان غریبوں کے حوالہ کئے جائیں جن لوگوں کے پاس سے یہ جانور لے لئے گئے تھے - ایسا معلوم ہوتا ہے کہ یہ گاؤ شالہ والے عید کے دو تین دن بعد ان جانوروں کو سڑکوں پر چھوڑ دیتے ہیں - میں حکومت سے پرزور مطالبہ کرتا ہوں ایس پی اور ڈی ایس پی رنگا ریڈی کو فوری ہدایات جاری کریں کہ جن گاؤ شالوں کے حوالے جانوروں کو کیا گیا ہے فوری ان لوگوں کے پاس سے لے لیا جائے اور ان غریب لوگوں کے حوالہ کیا جائے جن لوگوں کے پاس سے یہ جانور لے لئے گئے تھے -

---

శ్రీ నిమ్మల కిష్టప్ప ః గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది . తప్పకుండా చర్యలు తీసుకుంటాము .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, నేను ప్రసావించదలచిన అంశానికి సంబంధించిన మంత్రిగారు సభలో లేరు . ఇది హోం మంత్రిగారికి సంబంధించిన విషయం . నా దగ్గర ఫైర్‌స్టేషన్ 1998 లో మంజూరు చేశారు . 99 లో ప్రజలు విరాళాలు ఇవ్వకపోతే, ఎంఎల్ఏ డబ్బులు ఇవ్వకపోతే రాలేదని గట్టికట్టుకుని ఆడారు . 99 లో డబ్బులు తయారుచేసి ప్రజావిరాళాలు రు 50 వేలతో ఒక షెడ్ తయారుచేయించాము . తరువాత వందసార్లు తిరిగాను . తమరిద్వారా మంత్రిగారికి తెలియజేయడం ఇది పదవసారి . మంత్రిగారికి తెలియడంలేదు . ప్రతిసారి అడిగినప్పుడల్లా నాకళ్ల జూస్తాడు . అధికారులకు చెబుతారు అనే నమ్మకం నాకు లేదు . చేస్తే ఇస్తామని చెబుతారు . ఇంకొక విషయం విరాళాలు ఇచ్చిన ప్రజల దగ్గరకు తెలుగుదేశం పార్టీ అనుయాయులు, తెలుగుదేశంపార్టీ నాయకులు వెళ్లి ఈ ఎంఎల్ఏ మంత్రిగారిని అడగడంలేదు , లేకపోతె రెడీగా పెట్టారు . అడిగితే అప్పుడే మోటార్లు వస్తాయని చెబుతున్నారు . నిస్సహాయంగా ఉన్న ప్రభుత్వ దౌర్భాగ్యం ఏమిచేస్తారు ? ఎంఎల్ఏ అడగడంలేదు, రావడంలేదు అని చెబుతున్నారు . ప్రజల దగ్గర నుండి వసూలుచేసి కట్టించినా కూడా ఇంత నిస్సహాయ స్థితిలో మమ్ములను బదనాం చేస్తున్నారు . మా రెస్క్యూకు రావాలి . ఇప్పటివరకు సమాధానం లేదు .

అధ్యక్షా, నాదొక హంబుల్ రిక్వెస్ట్ . ఇన్నిసార్లు తమరిద్వారా విజ్ఞప్తి చేస్తే ఆన్సర్ రావడంలేదు . ఆన్సర్ ఇచ్చేదానికి ఎస్యూరెన్స్ ఇవ్వమనండి .

మేడమ్ స్పీకర్ ః జీరో అవర్లో ఆన్సర్ వస్తుందండీ ?

శ్రీ నోముల నర్సింహయ్య ః నా బాధ అర్థం చేసుకోండి .

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా, నర్సింహయ్యగారు రెయిజ్ చేసినదానిని హోంమంత్రిగారికి చెప్పి దానిపై చర్యలు తీసుకునేవిధంగా ప్రయత్నం చేస్తాను .

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఇది హెల్త్ మినిస్టరుగారికి సంబంధించిన విషయం . ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఆళ్లగడ్డ మండల పి . హెచ్‌సి సెంటర్ ఉంది . దానిని అహోబిలంలో ఏర్పాటుచేశారు . చుట్టుప్రక్కల ఉన్న మండలానికి సంబంధించిన గ్రామాలు అహోబిలానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి . 40 వేల పైగా జనాభా వున్న మండలంలో పి . హెచ్ సి దూరంగా ఉండడం వలన గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజానీకానికి వైద్య సదుపాయం అందుబాటులో లేకుండా పోయింది . ఇది కాకుండా అక్కడి పి హెచ్ సి లో ఒకే డాక్టరు ఉండండం వలన ఆ డాక్టరు వైద్యసేవల నిమిత్తం గ్రామాలకు వెళుతూ ఉండడం, ప్రజలు హాస్పిటల్‌కు వచ్చినపుడు డాక్టరు అందుబాటులో లేకపోవడం వలన చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు . అందువలన మంత్రిగారిని మీద్వారా కోరేది ఏమిటంటే, ఆళ్లగడ్డ మండలానికి మరొక సబ్ సెంటరును ఏర్పాటుచేసి ఇంకొక డాక్టరు వేయవలసిందిగా కోరుతున్నాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి : గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను . దీనిపై చర్య తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ సి కృష్ణాయాదవ్ (హిమాయత్‌నగర్): అధ్యక్షా, 19వ తద రాత్రి 8 గంటలకు దళిత కుటుంబానికి సంబంధించిన సునీత అనే అమ్మాయిని రైల్వే ట్రాక్ దగ్గర అత్యాచారం చేసి, హత్యచేసినట్లు పత్రికలలో వచ్చింది . దళితకుటుంబానికి చెందిన లింగం అనే తోటమాలి వారి అమ్మాయి . తరచుగా ఇటువంటి సంఘటనలు అక్కడ జరగడం వలన , వాళ్ల ఇంటిదగ్గర రాత్రి 8 గంటలకు ఇంట్లోనుండి బయటకు వెళ్లిన తరువాత గంటలోపలన ఈ విధమైన సమాచారం తల్లిదండ్రులకు రావడం, ఇందులో చాలా అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు .

ఉ.11.30

వీరు దళిత మరియుఅతి పేద కుటుంబానికి చెందిన వారు కాబట్టి ఈ సంఘటనపై వెంటనే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని హోం శాఖ మంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ కుటుంబాన్ని ఆదుకోడానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సంఘటనకు బాధ్యులైన వారిని అరెస్టు చేసి ఇటువంటి చర్యలు భవిష్యత్తులో జగరకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- అధ్యక్షా, ఇది రెండు శాఖలకు సంబంధించిన అంశం. పోలీసుకేసుకు సంబంధించినంత వరకు చర్య నిమిత్తం హోమ్ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను. కాంపెన్సేషన్ విషయంలో ప్రభుత్వం ఆలోచించి సహాయం చేస్తుందని తెలియజేస్తున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ జి.వెంకటరెడ్డి (దుగ్గిరాల):- అధక్షా, నా నియోజక వర్గంలోని ఏదుకూరు మండలంలో వాటర్ షెడ్స్ క్రింద 5 చెక్‌డ్యామ్‌లను సాంక్షన్ చేయడం జరిగింది. అక్కడి రైతులకు ఇవ్వకుండా, చెక్‌డ్యామ్స్ కట్టకుండా చెక్స్‌ని డ్రా చేసుకున్నారు. దీనిపైన పిటీషన్ ఇస్తున్నాను.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

## 1. రాష్ట్రంలో న్యూమోనిక్ ప్లేగ్ వ్యాప్తి నిరోధకానికి తీసుకోవలసిన చర్యల గురించి

(**DR. N. JANARDHANREDDY):** Madam Speaker, plague is one of the dreadful communicable diseases. It is an infection of wild rodents with yersinia pestis. It is transmitted among rodents and to humans by the bite of Flea or from contact with infected animals. If a plague victim develops pneumonia, droplets to other individuals can transmit the infection. The incubation period is 2-10 days. Following the fleabites, the organisim spread through the lymphatics to be lymphnodes, which become gradually, enlarged (Bubo). They may reach the blood stream to involve all the organs. When pneumonia or meningitis develops the out come is fatal.

<u>Clinical Types:</u>

1) Bubonic plague
2) Pneumonic plague
3) Septicemic
4) Meningial

<u>Clinical Findings:</u>

1) The symptoms of plague are sudden onset, developing high fever upto 104 F Degrees, vomiting, joint pains, intense headache, severe myalgia and Delirium.

2) The reason for pneumonic plague is due to the presence of organism in lungs. It starts with mild cough, temperature and pain in the chest, in later stages the patient presents with the symptoms of haemoptysis. If the treatment is delayed the patient dies off with respiratory failure.

3) The Anti Plague unit in our State at Palamaner is functioning from the year 1964. The erst while Taluks of Kuppam, Palamaner, Punganur and Madanapalli of Chittoor District were declared as endemic for Plague on the basis of ecological and bacteriological conditions by the World Health Organisation Expert Committee during 1964.

4) There is no case of human plague reported in our State till to date. However, after the recent out break of plague in Sikkim, Himachal Pradesh necessary instructions have been issued to all Distric Medical and Health Officers in the State to take all necessary preventive measures for any possible out break. They were also instructed to conduct necessary awareness camps by conducting Information Education and Communication activities like distributing oif pamphlets, displaying of posters etc., and also take remedial measures and ensure availability of medicines to meet any sort of eventuality. The required medicines i.e., Tetracycline, Doxycycline, Cotrimaxogole, Inj. Streptomycin are available in all the Primary Health Centres and Hospitals in the State. Instructions have also been issued for screening of the new persons coming from the endemic areas.

5) In general the following preventive measures are to be taken by the public:

a) To consult nearest Health Centre when the signs and symptoms appear like cough, fever, painful enlargement of lymph nodes in groin and axilliae.

b) To isolate the patient.

c) Usage of mask.

d) Children should not be allowed near to the patient.

e) Control of rats and fleas.

f) To intimate the health authorities in case of dead rats are found in the dwelling houses.

g) Using of disinfectants like phenyl, dettol to clean the houses.

h) Avoiding of sleeping on floor.

i) Wearing socks and shoes to protect from fleabite.

j) Disposal of solid waste and sanitary from houses / streets.

6) The Government is continuously monitoring the situation to avert any possible out break of disease.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, కాలింగ్ అటెన్షన్‌లో మాట్లాడే ముందు చిన్న సబ్మిషన్. హౌసింగ్ బోర్డుకి సంబంధించిన ముఖ్యమైన ప్రశ్న ఈ రోజు రావాల్సి ఉంది. అది నా నియోజకవర్గంకి సంబంధించింది. ప్రశ్నోత్తరాల సమయంలో సమయాన్ని సరిగా అడ్జస్టు చేసుకోకపోవడం వల్ల నా తాలుకా రైట్ దెబ్బతింది. మీరు మరోఫోరంలో వస్తే ఇస్తామని అన్నారు. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**MADAM SPERAKER:** Please come in another form. I will allow it.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, హెల్త్ మినిస్టర్ గార్కి, ప్లేగు గురించి చెప్పడానికి కారణం, ఫిబ్రవరి 20వ తేదీ న్యూస్‌టైమ్ లో ఒక ఆర్టికల్ వచ్చింది. దానిని యూనియన్ హెల్త్ మినిస్టర్ శ్రీ ఠాకూర్ గారు కన్‌ఫర్మ్ చేశారు. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాంఛల్‌లలో ప్లేగు వచ్చిందని 16 మందిని డిటెక్ట్ చేస్తే అందు నలుగురు చనిపోయారు. మిగతా వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని క్యూర్ అయ్యిందని చెప్పడం జరిగింది. అందువల్ల prevention is better than cure అన్న దృష్టిలో పెట్టుకొని హెల్త్ మనిస్టర్ గారు అన్ని చ ర్యలు తీసుకొంటార న్న ఉద్ధేశ్యముతో మన డైనమిక్ హెల్త్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో సూరత్‌లో ఒక కలామెటీగా ఎస్టాబ్లిష్ చేసింది. ఎంతో మందిని బలిగొందన్న ఉద్ధేశ్యముతో మంత్రి గారు అనేక చర్యలు తీసుకొంటున్నారని చెప్పారు. చాలా సంతోషం. ఎండమిక్ ఏరియాగా చిత్తూరు జిల్లా లో అనేక ప్రదేశాలు ఉన్నాయని నోట్‌లో చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారి నియోజకవర్గమైన కుప్పం, మరియు పలమనేరు, మదనపల్లి, పుంగనూరు ప్రాంతాల్లో ఎండమిక్ ఏరియాగా గమనించించడం జరిగిందని చెప్పారు. ప్లేగు ఎండమిక్ ఏరియాలోకే వస్తుందా ? లేక నాన్ ఎండమిక్ ఏంయాలోకి వస్తుందా, క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. ప్లేగు వచ్చిందంటే రెండు నుండి పది రోజుల్లో స్ప్రెడ్ అయ్యే పరిస్థితి ఉందని చెప్పారు. రక్తంలోకి వెళ్లి ఆల్‌పార్ట్స్ దెబ్బతింటాయని చెప్పారు. నిమోనియా వస్తే, రెస్పిరేషన్ దెబ్బతింటుందని , ఆ రోగి చనిపోతాడని చెప్పడం జరిగింది. మెనంజైటిస్ వస్తే బ్రెయిన్ ఫీవర్ వచ్చి పేషంట్ అనేక విధాల దెబ్బతింటాడని చెప్పారు. మీరు మెడిసిన్స్‌ని ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌లో ఉంచారని చెప్పారు. సంతోషం. ఏదేమైనా అవేర్‌నెస్ ఇంప్రూవ్ చేయడం ముఖ్యం. ఎయిడ్స్‌పై అవేర్‌నెస్ క్రియేట్ చేయడం జరిగింది. అందువల్ల చాలా వరకు అరికట్టగల్గుతున్నాము. prevention is better than cure ని దృష్టిలో పెట్టుకొని awareness of the people is very much needed అనే విషయాలు, ఈ విధానాన్ని మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. నాన్ ఎండిమిక్ ఏరియాకి వస్తుందా ? రాదా ? నాన్ ఎండమిక్ ఏరియాలో మీరు తీసుకొంటున్న చర్యల్ని ఎక్స్‌టెండ్ చేస్తున్నారా ? లేదా ? మీరు తీసుకొంటున్న చర్యలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఉ.11.40

డా.ఎస్. అరుణ (గుంటూరు-2):- మేడమ్ స్పీకర్, ఈ ప్లేగ్ వ్యాధి ప్రీవియస్‌గా ఇండియాలో చాలా సార్లు ఎటాకై చాలా ప్రాణాలను బలిగొంది. ఉత్తరాంచల్, హిమాచల్ ప్రదేశ్‌లలో వచ్చిందని పేపర్లలో చూస్తున్నాము. దానికి మన హెల్త్ డిపార్టుమెంటు చాలా బాగా యాక్ట్ చేసి, కంట్రోల్‌లోకి తీసుకువచ్చింది. ఆంధ్ర రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో కొన్ని చోట్ల ఎండెమిక్‌గా ఉందని అనుకుంటున్నాము. అందుకు ఆరోగ్య శాఖ ఎంత వరకూ జాగ్రత్తలు తీసుకుంది? దానికి అవేర్‌నెస్ చాలా అవసరం. ముఖ్యంగా ఎలుకల వలన ఇది స్ప్రెడ్ అవుతుంది. అందువల్ల దానికై చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలలో కూడా దీన్ని గురించి ప్రచారం చేయాలి.

ప్లేగ్‌లో కూడా రెండు రకాలున్నాయి. బుబోనిక్ ప్లేగ్, న్యూమోనిక్ ప్లేగ్ అని ఉన్నాయి. ప్రజలకు దానిపై అవేర్‌నెస్ ఎంతవరకూ తెచ్చారు? అలా ఎండెమిక్ ఏరియాలలో ఎంతవరకూ జాగ్రత్తలు తీసుకున్నారు? ఈ ఏరియాలలో కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం ఏం జాగ్రత్తలు తీసుకుంటోంది? చిత్తూరు జిల్లాలో ప్రత్యేకమైన శ్రద్ధ ఏం తీసుకుంటున్నారు? యాంటీబయాటిక్సు ఉన్నాయంటున్నారు. డాక్టర్సుకు ఎవేర్‌నెస్ చాలా అవసరం. మరి డాక్టర్సు ఎంత ఎవేర్ అయ్యారో తెలియజేస్తారా? ప్రజలకు ఈ విషయాన్ని రేడియోల ద్వారా, ఇతర ప్రసార సాధనాల ద్వారా ఎంతవరకూ తెలియజేశారు? మన రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు ఈ విషయమై ఏం జాగ్రత్తలు తీసుకుందీ తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఆర్. శోభ :- అధ్యక్షా, ప్లేగ్ భయంకరమైన డ్రెడ్‌ఫుల్ వ్యాధి. ప్రాణాంతకమైనది. ఈ మధ్యకాలంలో మన దేశంలో నార్తరన్ స్టేట్‌లో వ్యాపించి, చాలా మంది చనిపోయారని న్యూస్ పేపర్సు ద్వారా తెలిసింది. మా చిత్తూరు జిల్లాలో కూడా గత కొన్ని సంవత్సరాల ముందు మదనపల్లిలో ప్లేగ్ సోకి, చాలా మంది ప్రాణాలు కోల్పోయారని మా పెద్దలు చెప్పారు. అప్పుడు టౌనులో వాళ్లంతా టౌను వదలి కొన్ని కిలోమీటర్ల దూరంలో గుడారాలు వేసుకుని, పది పదిహేను రోజులుండి ఆ తర్వాత టౌనులోకి వచ్చారని వారు చెప్పారు. అప్పుడు అన్ని వ్యాధి నివారణ చర్యలూ చేపట్టడం జరిగింది. అపుడు కుప్పం, పుంగనూరు, మదనపల్లి, పలమనేరు ప్రాంతాలలో ఈ వ్యాధి ఎక్కువ సోకడం వల్ల ఈ ఏరియాలను డబ్ల్యు.హెచ్.ఓ. ఎడమిక్ ఏరియాలుగా పరిగణించి, వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ మధ్య కాలంలో అటువంటివి వింటున్నాం కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ ప్లేగు గురించి ఎక్కువగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు గౌ. సభ్యులు చెప్పినట్లు కొన్ని ప్రసార సాధనాల ద్వారా ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసి, మెడికల్ అండ్ హెల్త్, జిల్లా మెడికల్ ఆఫీసర్సు ద్వారా వ్యాధి నివారణ చర్యలు ఎంత వరకూ చేపడుతున్నారు? కార్యాచరణ రిపోర్టు తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే వ్యాధిని నివారించడానికి ఏదైనా వాక్సిన్ ఉందా? ఉంటే దానిని మీరు వినియోగిస్తారా? అలా వచ్చే జన్మభూమి నుంచి పడమటి మండలాల్లో ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో ఈ వ్యాధి గురించి, స్లోగన్సు ఇవ్వడం, పాంప్లెట్సు పంచడం, పోస్టర్సు అంటించడం వంటివి చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అక్కడి హాస్పిటల్సులో స్క్రీనింగు టెస్టులు – మదనపల్లి, పుంగనూరు, కుప్పం, పలమనేరు లలో నిర్వహించాలని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్దనరెడ్డి :- అధ్యక్షా, 1964 తర్వాత ఈ రాష్ట్రంలో ఒక్క కేసు కూడా రిపోర్టు కాలేదు. కనుక ఈనాడు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అప్పల సూర్యనారాయణ గారు మాట్లాడుతూ, ఈ ఎండెమిక్ ఏరియాలు ఏవి అని అడిగేరు. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ఈ 3 రాష్ట్రాలూ కలిపి చెబుతూ కుప్పం ఏరియాలోను, పుంగనూరు, మదనపల్లి ప్రాంతాలలో ఉన్నట్లు గతంలో డబ్ల్యు.హెచ్.ఓ. గుర్తించింది. అక్కడ కూడా ఇప్పుడు ఏలాంటి కేసులూ లేవు. మనం భయపడాల్సిన అవసరం లేదని పలమనేరు, మదనపల్లి, పుంగనూరు ప్రాంతాల గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎయిడ్స్ ఎవేర్‌నెస్ ప్రోగ్రాము కూడా చేపట్టడం జరిగింది . ఎక్కడైతే ఎండెమిక్ ఏరియాలు ఉన్నాయో అక్కడ కూడా ఎవేర్‌నెస్ తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని నేను మనవి చేస్తున్నాను. అరుణ గారు మాట్లాడుతూ దీనిని ఎలా ఏ విధంగా కంట్రోల్ చేస్తారని అడిగారు. పందికొక్కులు సామాన్యంగా చాలామటుకు

ఇప్పుడు లేవు. ఎక్కడ ఉన్నా అవి చనిపోతే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశాము. ఆ విధంగా డిస్పోజల్ చేయాలి. డాక్టర్సులో ఈ అవేర్‌నెస్‌ను తీసుకురావడానికి కూడా చర్యలు తీసుకుంటాము. మెడిసిన్సును అన్నింటినీ లభ్యంగా ఉంచుతామని తెలియజేస్తున్నాను. శోభ గారు కూడా ప్రచార సాధనాల వల్ల అవేర్‌నెస్ తీసుకురావలసిందిగా కోరారు. కేసులు లేనపుడు క్వారంటైన్ ఇప్పుడు అవసరం లేదు. పోస్టర్సు, కర పత్రాల ద్వారా అవేర్‌నెస్ తీసుకురావడానికి అన్ని చర్యలూ చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## 2. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో వైస్‌ఛాన్స్‌లర్ల నియామకం మరియు కార్యనిర్వాహకమండళ్లు తిరిగి ఏర్పాటు గురించి

(శ్రీ కరణం రామచంద్రరావు) ః-

వైస్‌ఛాన్స్‌లర్ల నియామకం

ప్రభుత్వం విశాఖపట్టణంలోని ఆంధ్ర విశ్వ విద్యాలయం, గుంటూరు లోని నాగార్జున విశ్వ విద్యాలయం మినహా వైస్ ఛాన్స్‌లర్ల పదవులన్నిటిని భర్తీ చేసింది. ఆంధ్ర విశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్స్‌లర్‌ను నియమించడానికి 3 పేర్లతో ఒక ప్యానల్‌ను సిఫార్సు చేసేందుకు ఏర్పాటయిన సెర్చ్ కమిటీ రెండు సమావేశమయింది . కానీ ఇంకా తన సిపార్సులను అందజేయ లేదు. కొత్తగా నియమించిన వైస్‌ఛాన్స్‌లర్ ఆకస్మిక మరణంతో నాగార్జున విశ్వ విద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ పదవి ఖాళీగా వుంది . నాగార్జున విశ్వ విద్యాలయానికి వైస్‌ఛాన్స్‌లర్‌ను నియమించేందుకు 3 పేర్లతో ఒక ప్యానల్‌ను సిఫార్సు చేసేందుకు సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన పరిశీలనలో వుంది . అంతే కాకుండా హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ల ప్రస్తుత పదవీ కాలం 23-3-2002 తోను, అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ పదవీ కాలం 12-4-2002 తోను ముగుస్తున్నందున పై విశ్వవిద్యాలయాలకు కూడా సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్య తీసుకోవడం జరుగుతున్నది.

కార్యనిర్వాహ క మండళ్ల తిరిగి ఏర్పాటు చేయడం .

ద్రవిడ విశ్వ విద్యాలయం మినహా అన్ని విశ్వవిద్యాలయాల ప్రస్తుత కార్యనిర్వాహక మండళ్ల పదవీకాలం పూర్తయింది . కాని 1991 ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల చట్టం ప్రకారం కార్య నిర్వాహక మండలిని ప్రతి 3 సంవత్సరాలకు అదే సమయంలో తిరిగి ఏర్పాటు చేయాలి. పదవీ రీత్యా సభ్యులు మినహా అధికార సభ్యులు తిరిగి ఏర్పాటు చేసే తరవాత తేదీ వరకు సభ్యులుగా పదవిలో కొనసాగుతారు. విశ్వవిద్యాలయాల ప్రస్తుత కార్యనిర్వాహక మండళ్లను తిరిగి ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది .

డా. కె. హరిబాబు :– అధ్యక్షా, రాష్ట్రాన్ని ఒక నాలెడ్జి స్టేట్‌గా మన సమాజాన్ని ఒక నాలెడ్జి సొసైటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి గారు చేస్తున్న ప్రయత్నం చాలా అభినందనీయం. అయితే రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తున్న తీరు ఏమైనా ఈ ప్రయత్నానికి ఏ విధంగానూ దోహదం చేయడం లేదని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. ఈ రాష్ట్రంలో మన పరిపాలనా వ్యవస్థలో రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి ఎంత ప్రాధాన్యత అయినదో రాష్ట్ర మంత్రి మండలి బాధ్యతలు అంత ప్రధానమయినవే. రాష్ట్ర శాసనసభ బాధ్యతలు ఎంత ప్రధానమైనవో ఒక విశ్వ విద్యాలయ పరిపాలనా వ్యవస్థ కూడా అటువంటిదే. ముఖ్యమంత్రితో సమానంగా ఉండేది వైస్ ఛాన్సలర్ పదవి, మంత్రి మండలితో సమానంగా ఉండేది పాత కాలంనాటి సిండికేట్ అనేది ఈరోజు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ పాలకమండలి. ఈరోజు అసెంబ్లీగా చూస్తున్నాము. ఎకడమిక్ సెనేట్ విశ్వవిద్యాలయానికి ఒక అసెంబ్లీగా ఉన్న విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. అంతటి ప్రధానమైన బాధ్యతలున్నటువంటి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి భర్తీ చేయడంలో మనం చూపుతున్న నిర్లక్ష్యం చాలా బాధాకరం అని మనవి చేస్తున్నాను.

ఉ.11.50

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సుమారు ఒక సంవత్సరం కాలంపాటు వైస్ చాన్సలర్ నియమించకపోవడం వలన ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ పరిపాలనలో ఉన్నాము. కొంతకాలం పాటు విశ్వవిద్యాలయానికి వైస్‌చాన్సలర్‌గా ప్రొఫెసర్ రాఘవులుగారు, కొంత కాలం పాటు ప్రొఫెసర్ విజయనారాయణరెడ్డిగారు ఉన్నారు. గత 4 నెలల్లో రాష్ట్ర ఉన్నత కార్యదర్శి సుధీర్‌గారిని మనం ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్‌గా పెట్టుకొని పనిచేస్తున్నాము. వీరి అందరికి వారియొక్క బాధ్యతలు ఉన్నాయి. వారు ఈ విశ్వవిద్యాలయంలో వారు చేయవలసిన కర్తవ్యాన్ని నిర్వహించడంలో సక్రమంగా పనిచేయలేని పరిస్థితి వుందని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఉధాహరణ మీకు చెప్పదల్చుకున్నాను, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్నటువంటి వారు గత మూడు నెలలుగా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించలేకపోయారు అంటే ఇవాళ ఎంత దారుణమైన పరిస్థితిలో ఉన్నామో మనం అర్దం చేసుకోవలసిన అవసరం వున్నది. ఇంతవరకు వారు విశ్వవిద్యాలయాన్ని విజిట్ చేయలేదు విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి సమస్యలను అర్దం చేసుకొని పరిష్కరించడానికి కూడా ప్రయత్నం చేయలేదని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇవాళ విశ్వవిద్యాలయానికి వైస్‌చాన్సలర్ లేకపోవడం మూలానా యూనవర్సిటీ గ్రాంటు కమీషన్ దగ్గరకు వెళ్లి నిధులు తెచ్చుకోవడంలో ఇబ్బందులు ఎదురు అవుతున్నమాట వాస్తవం కాదా అని నేను మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. సెంటర్ ఫర్ ఎక్సెలెన్సు అనేటటువంటి ప్రతిపాదనకు కోట్ల రూపాయల నిధులు యూనవర్శిటీ గ్రాంట్సు కమీషన్‌లో రావలసి వుండి అక్కడ సమావేశానికి విశ్వవిద్యాలయం ప్రతినిధులు వెళితే మీ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఎందుకు రాలేదు, ఎవరు? అనేటటువంటి పరిస్థితి మనకు తలఎత్తుతుంది అని మనవిచేస్తున్నాను. యుజిసి వారు నేషనల్ ఎక్రిడేషన్ కౌన్సిల్ ఎసెస్‌మెంటు మనం బోదిస్తుంటే వైస్‌చాన్సలర్ లేరు కాబట్టి ఎక్రిడేషన్ పొందలేక పోవడం మూలాన యూనవర్శిటీ గ్రాంట్సు కమిషన్ నిధులు పొందలేనటువంటి పరిస్థితులు విశ్వవిద్యాలయంలో ఉన్న మాట వాస్తవం కాదా నేను అడుగుతున్నాను. ఇవాళ 10వ ప్లాన్ రెవ్యూ కమిటీస్ వేస్తున్నారు, వైస్‌చాన్సలర్ లేరు అందువల్ల సరైనటువంటి చర్య తీసుకొనే అవకాశం లేకుండా పోతుంది. ఈ విశ్వవిద్యాలయంలో దాదాపు 1 1/2, 2 సంవత్సరాలుపాటు రీసెర్చి అడ్మిషన్సు జరగడం లేదు, ఉపాధ్యాయుల నియామకాలు లేవు ఇబ్బందులు ఉన్నాయి. ఇవాళ విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉపాధ్యాయల నియామకం లేకపోవడం మూలానా ప్రయివేటు కళాశాలలు విశ్వవిద్యాలయం కళాశాలల కంటే కూడా ఉన్నత స్థాయిలోకి వేళ్లే పరిస్థితి వుంది. మొదటి ర్యాంక్ వచ్చినటువంటి విద్యార్దులు యూనవర్శిటీ కళాశాలల్లో రాబోయే రోజుల్లో ఆప్లై చేయని పరిస్థితులు వచ్చే అవకాశం వుంది. దీనిని నివారించవలసిన అవసరం వుంది. అలాగే ఎస్.సి, ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టింగ్‌లు జరగడం లేదు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. రిటైర్ టీచర్సుకు యుజిసి పే స్కేల్సు అనుసరించి పెన్షన్ గ్రాట్యువిటి నిర్దారించడంలో చాలా పూర్తి ఇబ్బందులు ఎదురౌతున్నాయి. అట్లాగే జి.ఒ. 95 కూడా అమలు చేయలేకపోతున్నాము. బడ్జెట్ ప్రతిపాదనలో కూడా ఈ రోజు సరిగా ఉండనటువంటి పరిస్థితి వస్తుంది . ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో మూడు సంవత్సరాలుపాటు అధికారంలో

ఉండవలసిన సభ్యులు రాష్ట్రంలో అన్నీ విశ్వవిద్యాలయాల్లో 6 1/2 సంవత్సరాలుపైగా వారే కొనసాగుతున్నారు. మన విశ్వవిద్యాలయాల పట్ల ఎంత శ్రద్ధ చూపుతున్నామో అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఈ విషయంలో సరైన చర్య తీసుకొని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్సును రికానిస్ట్యూట్ చేయవలసిన అవసరాన్ని ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎకడమిక్ సెనేట్‌లో 120 మంది సభ్యులు వుంటే వారు అందరు రిటైరై పోతూ, రిటైరై పోతూ ఈ రోజు 45 మంది సభ్యులు మాత్రమే ఉన్నటువంటి పరిస్థితిని చూస్తున్నాము. సెనేట్‌లో సభ్యులను నియమించమని విశ్వవిద్యాలయం ప్రతిపాదన పంపించినప్పటికి కూడా మనం చర్య తీసుకోవడం లేదు. వాటిని నిర్వీర్యం చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి . దీని మీద మనం చర్య తీసుకోవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. నాకు ఆంధ్ర విశ్వవిద్యాలయంతో విద్యార్థిగా , అధ్యాపకునిగా దాదాపు 32 సంవత్సరాలు అనుభవం వుంది. విశ్వవిద్యాలయంలో నామినేట్ చేసేటప్పుడు శాసన సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించే విషయాన్ని ఆలోచించండి. మిగతా అన్నీ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన శాసన సభ్యులు కూడా ఇవాళ శాసన సభలో ఉన్నారు. శాసన సభ్యులకు కూడా ప్రాతినిద్యం ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించవలసిందిగా నేను మంత్రిగారు దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ విషయాలు దృష్టిలోపెట్టుకొని విశ్వవిద్యాలయాల పరిస్థితి మనం మెరుగుపర్చకపోయినట్లయితే మనం నాల్జెజ్ సొసైటీ ఈ రాష్ట్రంలో నిర్మాణం చేయాలని అనుకొంటున్నామో ఆ ఆశ నెరవేరేటటువంటి పరిస్థితి వుండదు. కాబట్టి వీటి మీద చర్య తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజి వేము, మానేపల్లి : అధ్యక్షా, వైస్‌చాన్సలర్ ఇతర దేశాలకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్నటువంటి రెక్టారును ఇన్‌చార్జి వైస్‌చాన్సులర్‌గా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరుగుతున్నది. అక్కడ ఉన్న వైస్‌చాన్సలర్ బాంబే వెళ్లిపోయిన తరువాత ప్రొఫెసర్ రాధాకృష్ణగారిని ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్‌గా వేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఇద్దరిని ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్‌గా వేశారు. ఈ విశ్వవిద్యాలయంలో రెక్టారుగా ఉన్న వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా నియమించకపోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి చెందిన దళితులు సింహాద్రిగారిని, నాంచారయ్య గారిని వైస్‌చాన్సలర్లుగా నియామకం చేసింది. ఇప్పుడు రెండు విశ్వవిద్యాలయాల్లో వైస్‌చాన్సలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎవరైనా దళితులను ప్రభుత్వం వారు వైస్‌చాన్సలర్‌గా నియమకం చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎస్.సి., ఎస్.టి.బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీలు సుమారు 200 పోస్టులు, సఫాయి, కర్మచారికిసంబంధించిన 61 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవి ఎప్పటిలోగా భర్తీ చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:అధ్యక్షా, రాష్ట్రంలోని అన్నీ విశ్వవిద్యాలయాలో ఒక్క ఆంధ్రా విశ్వవిద్యాలయంలోనే వైస్‌చాన్సలర్ నియామకం జరగని మాట వాస్తవం . నాగార్జున విశ్వవిద్యాలయంలో వైస్‌ఛాన్సలర్ నియామకం జరిగిన తరువాత దురదృష్టవశాత్తు ఆయన చనిపోవడం జరిగింది. ప్రస్తుతం రెండు విశ్వవిద్యాలయాల్లో వైస్‌చాన్సలర్స్ నియామకం జరగలేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సంబంధించి రెండు పర్యాయాలు సమావేశమైనది. ప్యానల్ ఇంకా ప్రభుత్వానికి పంపనందువల్ల జాప్యం జరిగింది తప్ప వేరే ఉద్దేశ్యంలేదు. వీలైనంతత్వరలో వైస్‌చాన్స్‌లర్ భర్తీ చేయాలని ప్రభుత్వం యొక్క ఆలోచన. సమర్థవంతగా అక్కడ కార్యక్రమాలు జరిపించడానికి ఏర్పాట్లు చేయాలనేదే ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం . నాగార్జున విశ్వవిద్యాలయానికి సెర్చ్ కమిటి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. మార్చి ,ఏప్రియల్ నాటికి రెండు , మూడు విశ్వవిద్యాలయాల వైస్‌చాన్స్‌లర్ పదవుల టర్మ్ అయిపోతుంది. వాటిని కూడా తొందరగా భర్తీ చేయాలనే ఉద్దేశ్యంతో అక్కడ కూడా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వీలైనంత త్వరలోనే వైస్‌చాన్స్‌లర్ నియామకం చేయడానికి సెర్చ్ కమిటి వాళ్లను ఫైలు పంపించమని కోరడం జరిగింది. త్వరలోనే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వైస్‌చాన్స్‌లర్ నియామకం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. పాలకమండలుల విషయంలో టర్మ్ అయిపోయిన తరువాత జాప్యం జరిగిన మాట వాస్తవం . మూడు సంవత్సరాల కొరకు పాలక మండలుల ఏర్పాటు చేశారు. ఇతరత్రా కారణాలవల్ల ఆలశ్యం జరిగింది. వాటి అన్నీటిని సమర్థవంతమైన వ్యక్తులతో పునర్నిర్మాణం చేసి తప్పకుండా ఏప్రియల్

ఆఖరిలోపల  పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను.   గౌరవ సభ్యులు  అక్కడ సంబంధించిన  శాసన సభ్యులను కూడా  వేస్తే బాగుంటుందని ప్రతిపాదన చేశారు, అది కూడా ప్రభుత్వ పరంగా పరిశీలన చేస్తాము, సమంజసం అనుకొంటే  అది కూడా పరిశీలనలోకి తీసుకుంటామని మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:  అధ్యక్షా, ఈ  ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్సు త్వరగా ప్రాపర్‌గా వేయనందువల్ల  యూనవర్శిటీలలో ఉన్న వైస్‌చాన్స్‌లర్స్ నియంతలుగా  వ్యవహరిస్తున్నారు.   యుజిసి ఇచ్చేటటువంటి ఇన్‌స్ట్రక్షన్సు  ఫాలో కావడంలేదు,  స్టేటు గవర్నమెంటు ఇచ్చే ఇన్‌స్ట్రక్షన్సు ఫాలో కావడం లేదు. ఎవరికి జవాబుదారీతనం లేకుండా  ఉస్మానియా యూనవర్శిటిలో ఉన్నటువంటి వైస్‌చాన్స్‌లర్ బిహేవ్ చేస్తున్నారు. ఈ అసెంబ్లీలో ఇంతకుముందు  లాంగ్వేజస్ విషయంలో  మిగతా విషయాలలో అనేకసార్లు  మాట్లాడడం జరిగింది.  మేము ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు.   మంత్రిగారు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్సు కూడా ఫాలో కావడం లేదు.  ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఆయనకు ఆయనే ఒక నియంతలాగా అక్కడ ఉన్నాడు. ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చినా ఫాలో కాని వ్యక్తిని ఎందుకు పూస్టు చేయరని నేను అడుగుతున్నాను.   ఎప్పుడైతే  ఒకరి మీద ప్రాపర్‌గా ఆ రకమైన చర్య తీసుకుంటారో అప్పుడే ఆ యూనవర్శిటీలు బాగుపడతాయని చెప్పి లేనట్లయితే  వారికి వారే నియంతలాగా  వ్యవహరిస్తారు.  ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదు, నార్మ్స్ ఫాలో కారు. ఏమైనా అంటే మూడు సంవత్సరాలవరకు నన్ను ఎవరు కదిలించలేరనే తత్వం వుంది. కాబట్టి ఈ ఉస్మానియా యూనవర్శిటి వైస్‌చాన్స్‌లర్   డి.సి.రెడ్డిని వెంటనే  ఊస్టు చేయాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను.  ఈ యొక్క కౌన్సిల్ విషయంలో  ఇంతకుముందే అసెంబ్లీలో కూడా చెప్పాము, అప్పుడు వాగ్దానము చేశారు.  ఇంతవరకు ఇంప్లిమెంటు చేయలేదు. కాబట్టి ఇప్పుడు ఉన్నటువంటి వాగ్దానం ఎప్పటిలోపల ఇంప్లిమెంటు చేస్తారు అది కూడా చెప్పాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

మ.12.00

శ్రీ కరణం రామచంద్రరావు:  అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటి వి.సి. పదవీకాలం మార్చి 23వ తేదీతో  ముగుస్తున్నది. నెల కూడా లేదు.  అతనిని తీసివేయటం కాదు, అతని టర్మ్ అయిపోగానే వేరే వారిని వేస్తాము.

డా. కె. హరిబాబు:  అధ్యక్షా, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 11 నెలలపాటు వి.సి. భర్తీ కాలేదనే విషయం అందరికీ అనుభవమే.  తెలుగు విశ్వవిద్యాలయ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో రాబోయే 1, 2 నెలల్లో పదవులు ఖాళీ అవుతాయి.  పాత అనుభవాల దృష్ట్యా ఇప్పుడే సెర్చ్ కమిటి వేసి ఖాళీలను భర్తీచేసే కార్యక్రమం ఎందుకు ప్రారంభించకూడదు?

శ్రీ కరణం  రామచంద్రరావు: ఉస్మానియా యూనివర్సిటి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలలో ఖాళీ అవుతున్న పోస్టులను భర్తీచేసేందుకు సెర్చ్ కమిటి  ఏర్పాట్లు చేశారు.  శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ వి.సి. పదవీ కాలం కూడా 12.4.2002తో ముగుస్తుంది.  ఆంధ్ర యూనివర్సిటీలో  సెర్చ్ కమిటి పనిచేస్తోంది.  సెర్చ్ కమిటి రెండుమార్లు సమావేశం నిర్వహించటం కూడా జరిగింది.

డా. కె. హరిబాబు:  11 నెలలుగా సెర్చ్ కమిటీరిపోర్ట్ ఇవ్వలేదు.  కాబట్టి ఆ సెర్చ్ కమిటీని తీసివేసి క్రొత్త సెర్చ్ కమిటీని వేసే ఆలోచనేమైనా ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ కరణం  రామచంద్రరావు:  ఆ సెర్చ్ కమిటీని త్వరగా ప్రతిపాదనలు ఇవ్వమని కోరాము.  కొద్ది రోజుల్లో ప్రతిపాదనలు ఇస్తామని చెప్పారు.  ప్రతిపాదనలు సమర్పించిన వెంటనే వి.సి. నియమిస్తాము.

డా. ఎమ్. తిప్పేస్వామి(పలమనేరు): ఎస్.సి., ఎస్.టి. ఖాళీలగురించి చెప్పలేదు.

శ్రీ కరణం రామచంద్రరావు: ఎస్.సి., ఎస్.టి. ఖాళీల విషయమై గౌరవసభ్యులు అడిగారు. వెంటనే నియామకం చేయటానికి ప్రయత్నం చేస్తాము.

## 304వ నిబంధన క్రింద ప్రస్థావించబడిన అంశము
## రాష్ట్రంలో కుటుంబనియంత్రణ అమలు గురించి

డా. డి. శివరామ్: ఫ్యామిలి ప్లానింగ్ ఎంతటి అత్యంత అవసరమైన పథకమో వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. మన దేశం, రాష్ట్రం ఎంతగా అభివృద్ధి చెందినా, ఆర్థికంగా ఎంతగా ఎదిగినా ఆ అభివృద్ధి ద్వారా వచ్చిన ప్రయోజనాలన్నీ, అక్కడ సాధించిన ఫలితాలన్నీ పాప్యులేషన్ ఎక్స్‌పోజర్‌వల్ల నల్లిఫై అవుతున్నాయి. మీకు బాగా గుర్తుండే ఉంటుంది. మేము చిన్నప్పుడు మూడు కోట్ల అంధ్రులమని పాటలు పాడుకునేవారము. ఇప్పుడు ఆ సంఖ్య ఏడున్నర నుండి ఎనిమిది కోట్లు కూడా దాటిపోయింది. రాబోయే 4, 5 సంవత్సరాల్లో అది 10 కోట్లు దాటిపోతుందని అంచనా. ఏమి చేసైనా పాప్యులేషన్ కంట్రోల్ చేయలేకపోతే మనం చేపట్టే కార్యక్రమాలన్నీ వృధా అవుతాయి. ఎంత కష్టపడి ఈ రాష్ట్రాన్ని ముందుకుతీసుకుపోయినా , ఇక్కడ ఉన్న ఇన్‌కమ్ ఎంత పెంచుకున్నా , ప్రొడక్షన్ ఎంత ఎక్కువ చేసినా, కష్టపడి సాధించినదంతా ఈ పాప్యులేషన్ ఎక్స్‌పోజర్‌వల్ల బుగ్గిపాలౌతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాప్యులేషన్‌ను నియంత్రించటం కోసం ఎన్నో కార్యక్రమాల్ని చేపట్టాలి. ఇప్పటికే ఎన్నో కార్యక్రమాల్ని చేపట్టారు. పూర్తి స్థాయిలో దీనిని కంట్రోల్ చేయటం కోసం ఇంకా ఎక్కువ కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా, స్టెప్ బై స్టెప్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. మన ఆంధ్రరాష్ట్రం మొట్టమొదటి స్టేట్. ఈ విషయం మనందరకు తెలుసు. ఫస్ట్ పాప్యులేషన్ పాలసీ తీసుకువచ్చిన స్టేట్ మన ఆంధ్ర రాష్ట్రం. మనం ఈ విషయంలో ఒక ప్లాన్ ప్రకారం వెడుతున్నందుకు ప్రశంశించాలి. గతంలో ఎంతమంది ఎక్కువ సంతానం ఉంటే అంత గౌరవంగా ఉండేది. సంతానలక్ష్మి అని పిలిచేవారు, కుటుంబ గౌరవం పెరిగేది. ఎక్కువ పిల్లలు మంచిదనే రోజులనుండి ఇద్దరు, లేక ముగ్గురు చాలనే దశ కూడా దాటి నేడు ఒక్కరు చాలనే దశకు చేరింది. ఉన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఒక్క బిడ్డ ఉన్నప్పుడు ఏదైనా ప్రమాదవశాత్తుగాని, జబ్బుచేసిగాని బిడ్డ చనిపోతే ఆ కుటుంబానికి వేరే ఆధారం లేకుండాపోతుంది. మనం కుటుంబ నియంత్రణ గురించి మాత్రమే మాట్లాడుతున్నాము. కుటుంబ నియంత్రణ అనేది కుటుంబ సంక్షేమం అనే స్థాయికి నేడు వచ్చినది. తల్లిబిడ్డలను అతి జాగరూకతతో చూసుకుంటేనే ఈ పాప్యులేషన్‌ను నియంత్రించటానికి అవకాశం ఉంటుంది. అప్పుడే ప్రజలనుండి సపోర్ట్ వస్తుంది. ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతోంది. పుట్టే బిడ్డల ఆరోగ్యం కాపాడటమేకాకుండా గర్భిణీ స్త్రీ యొక్క ఆరోగ్యం ప్రసవానికి ముందు, తరువాత కూడా జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉన్నది. భారతదేశంలో, మన రాష్ట్రంలో న్యూట్రిషనల్ కెపాసిటీ చాలామందిలో తక్కువగా ఉంటుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు చాలామంది ఉన్నారు. వారందరికీ, ముఖ్యంగా గర్భిణీతో ఉన్న స్త్రీలకు సరైన స్థాయిలో పోషక పదార్థాలను అందచేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. వారియొక్క ఆరోగ్యం, స్థితిగతులు పెంచగలిగినప్పుడే కుటుంబ నియంత్రణా లక్ష్యం నెరవేరటానికి వీలుంటుంది. అప్పడే సాధారణ వ్యక్తులు కూడా దానిని యాక్సెప్ట్ చేస్తారు. డెలివరీకి ముందు, డెలివరీ తరువాత కనీసం 5 నెలలపాటు పేషంట్‌కు సరైన సపోర్ట్ ప్రభుత్వం అందించాలి. కొంత డబ్బు రూపంలోగాని, మరొక రూపంలోగాని సహాయం అందించాలి. ఇమ్యునైజేషన్ విషయంలో ముందుకువస్తున్నారు. ఇప్పుడు చేస్తున్న సహాయమే కాకుండా మరింత సహాయం అందించాలి.

ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్‌ను పెంచవలసిన అవసరమున్నది. సిటీలలో హాస్పటల్‌కు పోతారు. కాని పల్లెటూర్లలో ఎక్కువశాతం ఇళ్లలోనే డెలివరీస్ అవుతూంటాయి. చాలా ప్లేసెస్‌లో తల్లి లేక బిడ్డ చనిపోయే పరిస్థితి ఉన్నది. దీనిని కంట్రోల్ చేయటానికి ఇన్‌స్టిట్యూషన్ డెలివరీస్‌ను ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉన్నది. ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్ అయినట్లయితే మనకు కొంత రిలయబిలిటీ ఉంటుంది. ప్రతి విలేజ్‌లోనూ ఒక పెద్ద హాస్పటల్ కట్టాలి, మెకనైజేషన్ సెంటర్స్ ఏర్పాటుచేయాలి, ఒకరిద్దరు ఎ.ఎన్.ఎమ్.లను, శిక్షణ ఇవ్వబడిన వ్యక్తులను, సరైన విధంగా డెలివరీ కండక్ట్ చేయగలిగినవారిని పెట్టినట్లయితే గర్భిణీ స్త్రీలకు సరైన పద్ధతిలో డెలివరీ కండక్ట్ చేయటానికి అవకాశం ఉంటుంది. దురదృష్టవశాత్తు ప్రభుత్వం ఎంతమంది ఎన్.ఎమ్.ఆర్. పోస్ట్‌లను శాంక్షన్ చేసినా, ఎంతమంది ఎన్.ఎమ్.ఆర్.లను రిక్రూట్ చేసినా వారు హెడ్‌క్వార్టర్స్‌లో ఉండనందున పూర్తి ప్రయోజనం ఒనగూరటంలేదు. ఏ అర్థరాత్రో, అపరాత్రో డెలివరీ వస్తే అక్కడనుండి పెద్ద హాస్పటల్‌కు తీసుకుపోవటానికి సమయం సరిపోదు, హెడ్‌క్వార్టర్స్‌లో వారు ఉండనందువల్ల అత్యవసర సమయాల్లో వారి సేవలు అందుబాటులో ఉండకుండాపోతాయి. వారికి కబురు అందించినా వచ్చేసరికి రెండు, మూడు గంటల సమయం పడుతుంది. ఈలోపు డెలివరీ ప్రాణాలమీదకు వచ్చి ఇన్‌ఫాంట్‌మ.
మ.12.10

ఃఅదే విధంగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నవారికి ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్ చేయించుకున్నవారికి ఎక్స్‌ట్రా మానిటరీ బెనిఫిట్స్ ఇస్తామని,ఇన్సెంటివ్స్ ఇస్తామని ఇళ్ల స్థళాలు ఇస్తామని, హౌసింగ్ ప్రోగ్రామ్స్ క్రింద ఇళ్లు మంజూరు చేస్తామని, డి.ఆర్.డి.ఎ. తదితర ప్రోగ్రామ్స్ క్రింద లోన్స్ మంజూరు చేస్తామని ఎమ్.ఆర్.ఓ., ఎమ్.పిడి.ఓ. తదితర అధికార్లు ఈమధ్య కాలంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాలలో కూడా ప్రజల్లో ప్రచారం చేయడం వల్ల ప్రజలు చాలా పెద్దయెత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. అయితే అక్కడక్కడ కొన్ని పొరపాట్లు జరిగాయి. అపక్రమాలు కూడా జరిగాయి. ఈమధ్య 60 సంవత్సరాల వ్యక్తికి కూడా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు వార్తలు వెలుబడ్డాయి. అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవలసిన అవసరముంది. ప్రభుత్వం ఎన్నో మంచి ఆశయాలతో ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కల్పించి ఎన్నో సేవలు చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న సందర్భంలోకొంతమంది క్రిందిస్థాయిఅధికారుల వల్ల జరిగే ఇటువంటి చిన్నచిన్న పొరపాట్ల వల్ల మొత్తం ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే ప్రమాదమున్నందున అటువంటి సంఘటనలు పునరావృ తం కాకుండా చూసుకోవలసిన అవసరముంది. ఎందుకంటే కడివెడు పాలలో ఒక్క విషం చుక్క పడినా మొత్తం పాలన్నీ విషమయమయ్యే పరిస్థితి ఉంది కాబట్టి మనం అటువంటి విషయాలపై ఎప్పుడూ కన్నువేసి ఉంచాలి. పైగా మన రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చినప్పటికీ ప్రస్తుతముఖ్యమంత్రి గారి హయాములోనే వినూత్నమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే మనం స్టేట్ పాపులేషన్ పాలసీని ఇంప్లిమెంట్ చేసుకుంటున్నాము. అందులో భాగంగా ప్రతి వెయ్యిమంది శిశువుల జననాలపై ఉన్న మరణాల సంఖ్య 13 నుండి ఏడు శాతానికి తీసుకురావడానికి చేస్తున్న కృషితోపాటు బ్రతికిన పిల్లలకు కూడా తగినరీతిలో అవసరమైన ఇమ్యూనైజేషన్‌తో పాటు వారికి తగిన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన పరిస్థితులు కూడా కల్పించి చిల్డ్రన్ గ్రోత్‌రేటును పెంచడంతో పాటు వారిని బాలారిష్టల బారి నుండి కాపాడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉన్నది. ఆవిధంగా మన పిల్లల సౌభాగ్యంతో పాటు మన రాష్ట్రం యొక్క సౌభాగ్యం కూడా కాపాడుకోగలిగినప్పుడే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. అందులో భాగంగా మన రాష్ట్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తదితర ఆరోగ్య కేంద్రాలలో కాని ఇతర జిల్లా ఆరోగ్య కేంద్రాలలో కాని అన్నిరకాలైన ఆరోగ్య సదుపాయాలు ప్రజలకు విరివిగా కల్పించిన నాడే ప్రజలందరూ ఆరోగ్యవంతులై విలసిల్లి తద్వారా రాష్ట్రం కూడా ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా విరాజిల్లుతుంది.మన ఆరోగ్యశాఖ మంత్రి గారు ఈ విషయమై దృష్టి సారిస్తారన్న నమ్మకం నాకుంది. మా కందుకూరులో వంద పడకల ఆసుపత్రి కొరకు ఎందరో ముఖ్యమంత్రులు చేసినప్పటికీ అది ప్రస్తుత ముఖ్యమంత్రి గారి హయాములోనే సాధ్యమయింది. ఈ సందర్భంగా ఒక విషయాన్ని సభదృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. నా నియోజకవర్గంలోని ఉలవపాడులోని 30 పడకల ఆసుపత్రికి 1992 లో ఎక్స్‌రేను ఏర్పాటు చేసినప్పటికీ ఇంతవరకు అది నిరుపయోగంగానే పడివుంది. ఒకచిన్న ఎక్స్‌రే కోసం అక్కడి ప్రజలు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒంగోలుకు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. ఇంతవరకు ముగ్గురు

మంత్రులు మారిపోయినప్పటికీ పరిస్థితి అలాగే ఉంది. నేను ప్రతి శాసన సభ సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తూనే ఉన్నాను. అయినప్పటికీ ఫలితం లేదు. ఇంతవరకు ముగ్గురు మంత్రులు మారిపోయారు. మళ్లీ నాలుగవసారి అదే మంత్రి గారు వచ్చారు. కనీసం ఇప్పటికయినా ఆ విషయం పరిష్కారమవుతుందని ఆశిస్తాను. కాబట్టి అటువంటి ముఖ్యమైన విషయాలపైకూడా మన ఆరోగ్యశాఖ మంత్రి గారు దృష్టి సారించవలసిందిగా కోరుతున్నాను.

డా.ఎన్.జనార్థన రెడ్డిః మేడమ్ స్పీకర్, కుటుంబనియంత్రణ కార్యక్రమం ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలుజరగనంత చక్కగా అమలు జరుగుతున్నది. ముఖ్యంగా గత ఐదారు సంవత్సరాల నుండి చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 1997 నుండి రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో స్టేట్‌పాపులేషన్ పాలసీని ఏర్పాటు చేసుకొని చిన్న కుటుంబం అనే నార్మ్‌తో ముందుకుపోతున్నాము. ఈ పాపులేషన్ పాలసీని అమలు జరపడంలో మనం పాపులేషన్‌ను కూడా స్టెబిలైజ్ చేయవలసిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని మనం ఎన్నో వినూత్నమైన చర్యలను తీసుకోవడం జరుగుతున్నది. ఒకసారి మన రాష్ట్రంలోని డెమోగ్రాఫిక్ గోల్స్‌ను చూసినట్లయితే ఒక విజన్‌తో మనం ముందుకుపోతున్నాము. నేచురల్‌గ్రోత్ రేట్ ప్రతి వెయ్యి జనాలకు 1999లో 13.5 ఉండగా దానిని 2020 నాటికి 7 శాతానికి తీసుకురావాలని చర్యలు తీసుకుంటున్నాము. క్రూడ్ బర్త్ రేటు 1999లో ప్రతి వెయ్యికి 21.7 ఉండగా దానిని 2020 నాటికి13కు తగ్గించాలని, క్రూడ్ డెత్ రేటు ప్రతి వెయ్యికి 8.2 నుండి ఆరుకు తగ్గించాలని, ఇన్‌ఫెంట్ మోర్టాలిటీని ప్రస్తుతమున్న వెయ్యికి 66 నుండి దానిని 2020 నాటికి 15కు తీసుకురావాలని అదేవిధంగా మెటర్నిటీ మోర్టాలిటీరే టును ప్రస్తుతమున్న వెయ్యి జనాలకు1.54 నుండి 0.5కు తీసుకురావాలని అదేమాదిరిగా కాంట్రసెప్టివ్ ప్రివిలెన్స్ రేటును 59.6 శాతం నుండి 75 శాతానికి అదేవిధంగా టోటల్ ఫెర్టిలిటీ రేటును 2.25 నుండి 1.5 కు తగ్గించాలనే ఆలోచనతో మనం ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ ప్లాన్ చేయడం జరిగింది.

ఈనాడు టోటల్ డికేడల్ గ్రోత్ రేటు చూసినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో 1981-91 దశకానికి 24.2 శాతం నుండి 1991-2001 దశకానికి వచ్చేసరికి అది 13.86 శాతానికి తగ్గిపోయింది. దీనిని భారతదేశ వివరాలతో పోల్చి చూసినప్పుడు 1981-91 దశకానికి భారతదేశంలో 23.8 ఉండగా అది1991-2001 దశకానికి వచ్చేసరికి 21.3 శాతానికి మాత్రమే తగ్గిపోగా మన రాష్ట్రం విషయానికి వచ్చేసరికి అది అది 13.86 శాతానికి పడిపోయింది. అదేవిధంగా 1996-97లో 5 లక్షల 14 వేల కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయగా గత సంవత్సరం అనగా 2001-2002లో 8 లక్షల 14 వేల ఆపరేషన్లు చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఎనిమిది లక్షల ఆపరేషన్లు చేయాలనే లక్ష్యంతో ఉన్నాము. గౌ. సభ్యులు శివరామ్ గారు చెప్పినట్లు గతంలో పిల్లల సంరక్షణ గురించి ఇన్ని ఫెసిలిటీలు లేవు కాబట్టి ఒకరొకరు ఏడెనిమిది మంది పిల్లలను కన్నప్పటికీ అందులో సగం కూడా దక్కేవారు కాదు. కాని ఇప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు అన్న విధానాన్ని ప్రభుత్వం అలుపరుస్తున్నందున పిల్లల ఆరోగ్య సంరక్షణ విషయంలో అన్నిరకాలైనచర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి ప్రభుత్వం ఇమ్యునైజేషన్ గాని తదితర ఆరోగ్య సంరక్షణ చర్యలను అమలు పరచడం కోసం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్ టీచింగ్ హాస్పిటల్స్ తదితర ఆసుపత్రులను డెవలప్ చేయడానికి, ఆయా ఆసుపత్రులలో అన్ని రకాలైన ఆధునిక సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం 1400 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టడం జరుగుతున్నది.

మ 12.20

అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో, అర్బన్ స్లమ్స్‌లో వుండే ప్రెగ్నెంట్ వుమెన్‌కు పోషక విలువలు గల బలవర్థకమైన ఆహారం తీసుకునే కెపాసిటీ వుండదు. అందువల్ల ప్రతి ప్రెగ్నెంట్ వుమెన్‌కు నేషనల్ మేటర్నిటీ స్కీము క్రింద ఈనాడు రూ. 500లు ఇవ్వడం జరుగుతోంది. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో జనని టీమ్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టీమ్సు గ్రామీణ ప్రాంతాలలో వుండే ఎఎన్ఎం లను ఫెసిలిటేట్ చేస్తాయి. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జనని టీము ఏర్పాటు చేయడం

జరుగుతుంది. అక్కడ వుండే ప్రెగ్నెంట్ వుమెన్ ను, చిన్న పిల్లలను క్లోజ్‌గా మానీటర్ చేయమని వారికి తెలియజేయడం జరుగుతోంది.

డిసీజెస్ ప్రివెన్షన్ కోసం ఆరు రకాల వ్యాక్సిన్స్ ఇస్తున్నాం . గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రెగ్నెంట్ వుమెన్‌కు ఇచ్చే డబ్బులు సరిగా ముడుతున్నాయా లేదా చూసే పూర్తి బాధ్యతలను జనని టీములకు ఇచ్చాము. గౌరవ సభ్యులు శివరామ్ గారు మాట్లాడుతూ ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్ గురించి చెప్పారు. గతంలో మన గ్రామీణ ప్రాంతాలలో ఆయాలే డెలివరీస్ చేసే వారు. వాళ్లకు హైజీన్, సానిటేషన్ అంటే ఏమిటో తెలియదు . పూర్తిగా అన్‌సైంటిఫిక్ వే లో, సానిటేషన్, హైజీన్ ఏమాత్రం పాటించకుండా కాన్పులు చేసే వారు. పుట్టిన బిడ్డ ఇన్‌ఫెక్షన్ బారిన పడే వాడు. అందుకే అటువంటి ఇబ్బందులు లేకుండా ఈ రోజు ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్ చేయాలని చాలా క్లోజ్‌గా మానీటర్ చేస్తున్నాం . 55 నుంచి 59శాతం వరకు ఈనాడు ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్ జరుగుతున్నాయి. అయితే 75శాతం వరకు ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్ జరిగేలా ఒక నిర్ధిష్టమైన ఆలోచనతో పని చేస్తున్నాము. ఈ ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్ కోసం రౌండ్ ది క్లాక్ పని చేసే మొత్తం 400 పిహెచ్‌సి లను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ఫోన్, వెహికిల్, కనీసం ఇద్దరు డాక్టర్లు వుండేలా చూస్తున్నాం . అదేవిధంగా ఎఎన్ఎం లు అధికంగా వుండేలా పోస్టింగ్స్ చేయడం జరిగింది. మెడిసిన్స్ కొరత లేకుండా జాగ్రత్తగా మానీటర్ చేస్తున్నాము. ఈనాడు ప్రతి పిహెచ్‌సి లో వుండే డాక్టర్లు తమ ఏరియాలో వుండే ప్రెగ్నెంట్ వుమెన్‌కు సంబంధించి ఎక్స్‌పెక్టెడ్ డేట్ ఆఫ్ డెలివరీని ఐడెంటిఫై చేస్తున్నారు. డేట్ ఆఫ్ డెలివరీ ఎప్పుడు వుందో అక్కడ వున్న ఎఎన్ఎం లకు కూడా తెలుస్తుంది కాబట్టి వారి ద్వారా ప్రెగ్నెంట్ వుమెన్ ను ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్ కోసం ఎంకరేజ్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

అంతే గాకుండా ' సుఖీభవ ' స్కీము ఒక దానిని ప్రవేశ పెట్టడం జరిగింది. పేదవాళ్లు ఎవరైతే ఇనిస్టిట్యూషన్‌కు వచ్చి డెలివరీ చేసుకుంటారో అటువంటి వారికి రూ.300 లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే కొన్ని ప్రాంతాలలో దీన్ని వినియోగించుకోవడం లేదు. కాబట్టి ఈ స్కీమును విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా, దీని ద్వారా వారు లబ్ధి పొందేలా గౌరవ సభ్యులందరూ కృషి చేయాలని కోరుతున్నాను. మా ప్రయత్నం మేము చేస్తున్నాం, మీరు కూడా చేయాలని కోరుతున్నాను. సభ్యులు శివరామ్ గారు మాట్లాడుతూ, ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్ చేసుకుని, ఒకరు లేక ఇద్దరు పిల్లలతో ఆపుజేసుకుని ఫ్యామిలీ ప్లానింగ్ పాటించిన వారికి ఇన్‌సెంటివ్‌గా హౌసింగ్ గాని, డిఆర్‌డిఏ లోను గాని ఇతరత్రా ప్రభుత్వం ఇచ్చే బెనిఫిట్స్ టైఅప్ చేస్తే బాగుంటుందని చెప్పారు. ఆ విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో వుందని మనవి చేస్తున్నాను. 0 –5 సంవత్సరాల పిల్లలకు సరిగా ఇమ్యునైజేషన్ చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సభ్యులు శివరామ్ గారు చెప్పారు. గతంలో పది మంది పిల్లలు పుడితే అందులో చాలా మంది చనిపోయే వారు. **Each child is precious for parents.** ప్రతి బిడ్డకు ఇమ్యునైజేషన్ చేయవలసిన అవసరం వుంది. గతంలో ఆవిధంగా చేయకపోవడం వల్ల రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్స్, గ్యాస్ట్రో ఎంటరైటిస్ తదితర వ్యాధుల మూలంగా చనిపోయేవారు. దాన్ని నివారించడానికి ఈనాడు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

స్పేసింగ్ కూడా చాలా అవసరం . కాన్పుకు మరొక కాన్పుకు మధ్య స్పేస్ వుండడానికి టెంపొరరీ మెజర్స్ క్రింద కండోములు, కాపర్–టి లు వినియోగించేలా హాస్పిటల్స్ ద్వారా విరివిగా ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుంది. కండోములు వాడడం ద్వారా హెఐవి – ఎయిడ్స్‌ను కూడా కంట్రోల్ చేయడానికి అవకాశం వుంటుంది. కాబట్టి కండోములను ఎక్కువగా వాడేలా పబ్లిక్‌ను ఎంకరేజ్ చేయాలని అందరినీ కోరుతున్నాను.

ఈరోజు ముఖ్యంగా ఆరోగ్య రక్షణ స్కీమును పెట్టాము. ఒకరు లేక ఇద్దరు పిల్లల తర్వాత ఆపరేషన్ చేయించుకుంటే, కుటుంబ సభ్యులలో ఎవరికైనా జబ్బు చేస్తే ప్రతి సంవత్సరం రూ.4వేల ఖర్చు వరకు ఈ స్కీము ద్వారా ఇన్సూరెన్స్ చేయడం

జరిగింది. అయిదేళ్లలో రూ.20వేల వరకు ఇన్సూరెన్స్ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఆ కుటుంబానికి వుంటుంది. నేను గతంలో కూడా హెల్త్ మినిస్టర్‌గా వున్నపుడు ట్రైబల్ ఏరియాలైన ఆదిలాబాదు, పాడేరు ప్రాంతాలలోని ప్రజలకు ఆరోగ్యం గురించి అవగాహన లేక, వైద్యం సరిగా లేని పరిస్థితుల వల్ల పడుతున్న ఇబ్బందులను నేను గమనించాను. అటువంటి ఇబ్బందులను తొలగించడానికి ఈనాడు ట్రైబల్ ఏరియాల్లో 8500 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను నియమించడం జరిగింది . వారు ఈనాడు అక్కడ చిన్న పిల్లల ఆరోగ్యంపై చాలా శ్రద్ధ తీసుకుంటున్నారి. అదేవిధంగా 74 మున్సిపాలిటీలలో 192 అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశాము, అవి ఎన్‌జీఓ లద్వారా చాలా చక్కగా పని చేస్తున్నాయి.

ఈనాడు age of marriage చాలా ఇంపార్టెంట్. చిన్న పిల్లలకు పెళ్లిళ్లు చేయడం నేరం . పెళ్లి చేసుకోవడానికి స్త్రీ లకు అయితే 18 సంవత్సరాలు, పురుషులకైతే 21 సంవత్సరాలు ఖచ్చితంగా వుండాలని చట్టం వున్నా, స్త్రీలకు 21 సంవత్సరాలు, పురుషులకైతే 25 సంవత్సరాలుంటే మంచిగా వుంటుందని ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నాం, దీనికి గౌరవసభ్యులందరూ కూడా తమ వంతు కృషి చేస్తూ, ప్రభుత్వంతో సహకరించాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని పాంప్లెట్స్ ద్వారా, టివి ల ద్వారా, ఆడియో-వీడియోల ద్వారా, సినిమాల ద్వారా అన్ని సాధనాల ద్వారా ప్రమోట్ చేస్తున్నాం . విజన్-2020లో నిర్ధేశించబడిన గోల్స్ ఏవైతే వున్నాయో, వాటిని అఛీవ్ చేయడానికి ఈనాడు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇక్కడ వుండే గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను, ఈ నాడు మన రాష్ట్ర ప్రగతి ఫ్యామిలీ వెల్ఫేర్ మీదే ఆధారపడి వుంది. ఈ ఆపరేషన్స్ చక్కగా జరగాలి, దీనికి మీ సహకారం కోరుతున్నాను. ఏవైతే ఎనిమిది లక్షల ఆపరేషన్స్ చేయాలని నిర్థేశించుకున్నామో, ఆ ఎక్స్‌పెక్టెడ్ లెవెల్‌ను అఛీవ్ చేయడానికి సర్పంచులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, ముఖ్యంగా గౌరవ సభ్యులందరూ కూడా సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం . తిప్పేస్వామిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలాసేపు చెబుతూ, ఆపరేషన్ పాలసీ అని, విజన్ అని, ఈ బర్త్ రేట్స్, డెత్ రేట్స్ , ఎంఎంఆర్ లు తగ్గిస్తామని చెప్పారు. మన ఉద్దేశ్యం ఒక్కటే, ఈ రాష్ట్రంలో ఫ్యామిలీ ప్లానింగ్ పాలసీ బాగా ఇంప్లిమెంట్ కావాలి, జనాభా తగ్గాలి, తద్వారా ఈరాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజలందరూ బాగా వుండాలని కోరుకుంటున్నాము. ఇంత మాట్లాడినా, ఇంత చేసినా కూడా దేశంలో మన రాష్ట్రం ఫ్యామిలీ ప్లానింగ్‌లో తక్కువే వుంది, పై స్థాయిలో లేదన్నది స్పష్టం . ఇక్కడ కొన్ని లోటుపాట్లున్నాయి, వాటిని సరిదిద్ది ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేసి బాగా చేయాలని అందరమూ అనుకుంటున్నాం . మనం ఇంత సేపూ ఆపరేషన్స్ గురించి, ట్యూబెక్టమీ, వేసక్టమీ గురించే మాట్లాడాము . కాని ఈ స్పేసింగ్ గురించి, కండోముల గురించి, హెల్త్ ఎడ్యుకేషన్ గురించి తక్కువే మాట్లాడుకుంటున్నాం . వీటన్నింటిని కూడా పరిగణలోకి తీసుకుని, వ్యవస్థలోని లోటుపాట్లను సరిదిద్దుకుని, ఏఏ కారణాల వల్ల ఈ ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమం అనుకున్నంత వేగంగా ముందుకు పోలేకపోతోందో ఆలోచించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆపరేషన్ చేయించుకునే వాళ్లు, ఆపరేషన్ చేసే వాళ్లు, ఆపరేషన్ చేయించే వాళ్లకు ఎవరి భయాలు వారికి వున్నాయి. దీనికి సంబంధించి లోటుపాట్లున్నాయి. ఆపరేషన్ చేసే వాళ్లు ఎంత చక్కగా ఆపరేషన్ చేస్తే అంత చక్కగా ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది.

మ.12.30

ఈనాడు ఉన్న కోర్టులు, ఫోరమ్‌ల వల్ల డాక్టర్ల వల్ల ఏమైనా పొరపాటు జరిగితే శిక్ష పడుతుందని భయపడుతున్నారు. వారికి గవర్నమెంటు నుండి సౌకర్యాలు అందడం లేదు. సౌకర్యాలు కల్పించి చేయమంటే బాగుంటుంది. ఆ విధంగా అయితే పేషెంట్సు భయం లేకుండా చేయించుకుంటారు. పోస్ట్ ఆపరేషన్ కేర్ ప్రభుత్వం వారు డిపార్ట్‌మెంట్ వారు స్కూల్‌లోను చేయవలసివస్తోంది. ఆపరేషన్ థియేటర్లు ఉన్నా చాలి చాలని సౌకర్యాలతో డాక్టర్సును ఆపరేషన్ చేయమని కంపెల్ చేస్తున్నారు. దానిలో ఏమైనా ఇన్‌ఫెక్షన్ వచ్చినా వారిని సస్పెండ్ చేసి డిస్మిస్ చేయడం జరుగుతుంది. వారికి సరైన సౌకర్యాలు కల్పించండి. ఏ వ్యవస్థలో అయినా ఫెయిల్యూర్స్ కామన్‌గా ఉంటాయి. ఫెయిల్యూర్స్ ఉంటే మందలించడం చేయాలి తప్ప చర్య తీసుకోకుండా ఉండాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో డాక్టర్సుకు ఇన్‌సెంటివ్స్ ఇవ్వడం లేదు. అది ఆలోచించాలి. పేషెంట్సుకు ప్రక్కరాష్ట్రాలలో రు.1000లు ఇస్తే , మన రాష్ట్రంలో రు.500 మాత్రమే ఇస్తున్నారు. ప్రజలను ఆపరేషన్ చేయించుకోమని తీసుకువచ్చే హెల్త్ వర్కర్స్ సరిగా పని చేయకపోవడం వల్ల ఈ ప్రోగ్రామ్ ఫెయిల్ అవుతుంది. దీనికి కూడా ఇన్‌సెంటివ్స్ పెంచాలి. డాక్టర్లకు ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలి. దీనిలో అన్ని డిపార్ట్‌మెంట్సును ఇన్‌వాల్వ్ చేయాలి. దీనికి బడ్జెట్ పెంచాలి.

శ్రీ అయ్యాజీవేమ, మానేపల్లిః అధ్యక్షా, పిహెచ్‌సిలను అప్‌గ్రేడేషన్ చేస్తూ రిఫరల్ హాస్పిటల్సుగా చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా? రద్దు చేశారా? మా ప్రాంతంలో సత్యం ఫౌండేషన్ పెట్టిన క్లినిక్‌లలో గవర్నమెంటు డాక్టర్ల సర్వీసెస్ వినియోగించినట్లయితే ప్రజలకు ఎక్కువ సేవ చేయడానికి అవకాశం ఉంటుంది. రోజుకు వంద నుండి రెండు వందల మంది పేషెంట్సు వస్తున్నారు. ప్రభుత్వ డాక్టర్ల సేవలు వినియోగించే రీతిగా చర్య తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, హెల్త్ మినిస్టరుగారు ఫ్యామిలీ ప్లానింగ్ కొన్ని చర్యల వల్ల పెరిగింది అంటున్నారు. నిజమే, కాని కొన్ని విషయాలలో ఎక్కువ చర్య తీసుకుంటే ఎక్కువ ఆపరేషన్సు అవడానికి అవకాశం ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణా కార్యక్రమాలకు సంబంధించిన సౌకర్యాలు ఏర్పాటు చేయమని ఈ హౌస్ ద్వారా చాలాసార్లు చెప్పాము. గ్రామీణ ప్రాంతల వారు అక్కడకు వచ్చే వీలుంది. చాలామంది ఉన్న పూస, పోగు అమ్ముకొని ప్రయివేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. సిజేరియన్ లేకుండా డెలివరీ అయ్యే పరిస్థితి లేదు. మీ దగ్గర ఉన్న పిహెచ్‌సిలలో డెలివరీ ఖచ్చితంగా చేస్తే ఆపరేషన్ రేషియో పెరగడానికి వీలుంది. సుఖీభవలో కొన్ని లోపాలున్నాయి. పిహెచ్‌సిలకు రు.10వేలు ఇచ్చామంటున్నారు. అక్కడికి ఎవరూ రావడం లేదు, డెలివరీ అయ్యే ఛాన్స్ లేదు. ఈ కండోమ్సుకు సంబంధించి దుకాణాలు ఎక్కువ చేయమంటున్నారు. వీటి పరిధిలోనే పెట్టండి. అన్ని రంగాలలో ఉపయోగపడుతుంది. కంట్రోల్ దుకాణాలలో ఇవ్వండి. మొహమాటంతో తప్పుడు వ్యాధులకు గురి అవుతున్నారు. పబ్లిక్ ప్లేసెస్‌లో పెట్టడం వల్ల కర్బ్ అవుతాయి.

శ్రీ ఎమ్.పెద్ద రత్తయ్య(ప్రత్తిపాడు)ః కొన్ని గ్రామాలలో ఇద్దరు పిల్లలుంటే ఆపరేషన్‌కు ఇష్టపడడం లేదు. ఏడెనిమిది మంది ఇద్దరమ్మాయిలున్నారని, అబ్బాయి కావాలని, ఇద్దరు లేక ముగ్గురు తమకు మగపిల్లలున్నారు, ఆడపిల్ల కావాలని, మిగిలినవారు మేము చేయించుకోమని అంటున్నారు. పది , పదిహేను మంది వల్ల ఫరదర్ ప్రోగ్రెస్ ఉండడం లేదు. కంట్రోల్ చేయాలి. ఒక్కరు లేక ఇద్దరు అని చట్టం తెస్తే బాగుంటుంది.

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, ఫ్యామిలీ ప్లానింగ్ ఒక జాతీయ కార్యక్రమం . అందరం రాజకీయాలకు అతీతమైన కార్యక్రమంగా చేస్తే సాధ్యపడుతుంది. కుటుంబ నియంత్రణా శస్త్ర చికిత్సలు చేయించుకుంటే కేవలం రు.500లు గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారికి ఇస్తున్నారు. ప్రభుత్వోద్యోగి ఆపరేషన్ చేయించుకుంటే మనం ఒక ఇంక్రిమెంట్ ఇస్తున్నాము. వారికి సర్వీసు ముగిసే వరకు లక్షల రూపాయలు వస్తాయి. ఈ విధంగా ప్రభుత్వోదోగులకు ఇచ్చినట్లయితే ఈ కార్యక్రమం అమలు బాగుంటుందని ఆ విధంగా చేయడం జరిగింది. ప్రభుత్వోద్యోగులలో ఆర్గనైజ్డ్ సెక్టారును తొలగించడం సాధ్యం కాకపోవచ్చు.

చదువుకొని అవగాహన ఉండి, ఉద్యోగస్తులకు ఇచ్చే ఇన్‌సెంటివ్స్ గ్రామీణ ప్రాంతాలలో వారికి కూడా ఇస్తే బాగుంటుంది. గర్ల్ ప్రొటెక్షన్ స్కీమ్‌లో రు.5 వేల రూపాయలు వస్తాయంటే కరీంనగర్‌లో వేల సంఖ్యలో ఆపరేషన్ చేయించుకున్న అర్హులైన నిరుపేద కుటుంబాల వారు లబ్ది పొందలేక పోతున్నారు. ఈ స్కీమ్‌లో మూడు సంవత్సరాల వయస్సు మించకూడదని ఉన్నది కన్సిడర్ అయి వచ్చే సరికి రెండు సంవత్సరాలు అవుతుంది. ఇంప్లిమెంటేషన్‌కు వచ్చే సరికి ఐదు సంవత్సరాలు పడుతుంది. అందువల్ల ఈ స్కీమ్ సరిగా అమలు అయ్యేట్టు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. కనీసం రు.10 వేలు ఆపరేషన్ చేయించుకున్న నాడు బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే అవి పెరిగి చేతికి వచ్చేసరికి చాలా డబ్బులు అవుతాయి.

మ. 12.40

డా. ఆర్. రవీంద్రనాధ్ రెడ్డి(అలంపూర్): మేడమ్ స్పీకర్, మే నెల 11,2000 సంవత్సరం నాడు భారతదేశంలో 100 వ కోటి పాపను మనం వెల్‌కం చేశాము. ఈ రెండు సంవత్సరాలలో రెండున్నర కోట్ల జనాభా మళ్లీ యాడ్ అయింది. ప్రతి సంవత్సరము ఒకటిన్నర కోటి జనాభాను కలుపుతూ పోతే 30 సంవత్సరాల తరువాత మన దేశ జనాభా చైనా దేశ జనాభాను దాటిపోతుంది. పాప్యులేషన్‌కు, సోషల్ యాక్టివిటీకి, మన ప్లానింగ్‌కు అన్నిటికీ సంబంధం ఉంది. కాస్‌కేడింగ్ ఎఫెక్ట్ ఉంటుంది. ప్లానింగ్ దెబ్బతింటుంది. దీని విషయంలో జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది. సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్‌లు జాగ్రత్త పడాలి. ఇది చాలా సీరియెస్ విషయం. ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్ రీప్రొడక్షన్ అండ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్‌లో ఎలిస్టిక్ అప్రోచ్ తీసుకుంటున్నారు.

మేడమ్ స్పీకర్: క్లారిఫికేషన్ అడగండి.

డా. ఆర్. రవీంద్రనాధ్ రెడ్డి క్లారిఫికేషన్‌కే కొంత ఉపోద్ఘాతం చెప్పాలి.

మేడమ్ స్పీకర్: అవసరం లేదు. క్లారిఫికేషన్ అడగండి.

డా. ఆర్. రవీంద్రనాధ్ రెడ్డి: హాలిస్టిక్ అప్రోచ్ తీసుకుంటున్నారు. చాలా సంతోషం. నేషనల్ కమిషన్ ఫర్ పాప్యులేషన్ వారు బ్యాక్‌వర్డ్, వీకర్ సెక్షన్స్, ఎస్.సి. ఎస్.టి, మైనారిటీస్‌లను ఇంప్రూవ్ చెయ్యడానికి కొన్ని పాయింట్స్ మీద తీర్మానాలు చేశారు. ప్రభుత్వం వాటిని పాటిస్తుందా, లేదా? ప్రధానంగా చైల్డ్ ఎడ్యుకేషన్ మీద, ఫ్యామిలీ ఎడ్యుకేషన్ మీద స్ట్రెస్ చేశారు. స్మాల్ ఫ్యామిలీ నార్మ్ మీద ప్రమోట్ చెయ్యాలని చెప్పారు. బేసిక్ నీడ్స్ – న్యూట్రిషన్, రూరల్ రోడ్స్, డ్రింకింగ్ వాటర్ మీద శ్రద్ధ వహించి వెంటనే వాటిని ప్రొవైడ్ చెయ్యాలని చెప్పారు. 14 సంవత్సరాల వరకూ కంపల్సరీ ఎడ్యుకేషన్ బిల్లు పెట్టుకోబోతున్నాము. రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్స్ అండ్ డెత్ విషయంలో నూరు శాతం రిజిస్ట్రేషన్ ఉండాలని చెప్పారు. యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం విషయంలో మీ స్టాఫ్ ఇచ్చే ఫీడ్ బ్యాక్ నూటికి నూరు శాతం కరెక్ట్ కాదు. ఇన్‌ఫ్లేషన్ ఫిగర్స్ ఇస్తున్నారు. తోచిన లెక్కలు చెబుతున్నారు. ఆర్.సి.హెచ్ క్రింద ఎన్.జి.వొల ద్వారా కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌కు ట్రెయినింగ్ ఇచ్చి, గ్రామాలకు పంపుతున్నారు. అది మంచి కార్యక్రమం. వారు చక్కగా చేస్తున్నారు. వారి డేటా పర్‌ఫెక్ట్‌గా ఉంటోంది. కానీ దురదృష్టం, వారికి నెలకు రు.200 మాత్రమే ఇస్తున్నారు. అది కూడా నెల నెలా ఇవ్వడం లేదు. రెండు నెలలకో, మూడు నెలలలో ఇస్తున్నారు. ఎ.ఎన్.ఎం లకు రు. 8 వేల నుండి రు. 10 వేల వరకూ ఇస్తున్నారు. వారితో కంపేర్ చేస్తే, వీరికిచ్చేది చాలా తక్కువ. దానికి కూడా ఇబ్బంది పెడుతున్నారు. ఫ్యామిలీ ప్లానింగ్ టార్గెట్ విషయంలో వీరు ముందుంటారు. వీరికి ప్రయారిటీ ఇవ్వాలి. ఇన్సెంటివ్స్, డిస్‌ఇన్సెంటివ్స్ విషయం ఆలోచించాలి. గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు జీతభత్యాలు పెంచుతున్నారు. అదర్ ద్యాన్ ఎంప్లాయిస్ కూడా ఆపరేషన్స్ చేస్తున్నారు. వారికి కూడా గవర్నమెంట్ ఎంప్లాయిస్‌తో పాటు ఇన్సెంటివ్స్ ఇవ్వాలి.

(బెల్)

మేడమ్, చాలా వాల్యుబుల్ పాయింట్స్ చెబుతున్నాను. మంత్రిగారికి తెలియనివి కూడా చెబుతున్నాను. అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

ప్రధానంగా మంత్రిగారికి చెప్పేది, నాన్స్‌స్కాల్‌పల్ వేసక్టమీ విధానం ఈ మధ్యనే ఇంట్రడ్యూస్ చేశారు. బ్లడ్‌లెస్ రెవల్యూషన్ అని 1997లో వచ్చింది. కరీంనగర్ జిల్లా ముందుంది. దీనిని ప్రచారం చేసే అవసరం ఉంది. 97 శాతం ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ ఫీమేల్‌కు జరుగుతున్నాయి. మేల్‌కు మార్చాలి. ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ (ఐ.ఇ.సి) క్యారీ చెయ్యాలి. మేల్‌ను టార్గెట్ చెయ్యాలి. అందుకు ఫ్యామిలీ కమిషన్ ఫర్ పాప్యులేషన్ తీర్మానాలు ఖచ్చితంగా పాటించాలి. ఆపరేషన్స్ ప్రమోట్ చెయ్యాలి. లీగల్ కాంప్లికేషన్స్ వస్తున్నాయి. వాటి విషయంలో కూడా శ్రద్ధవహించాలని కోరుతున్నాను. అప్పుడే టార్గెట్ పూర్తి అవుతుంది.

మేడమ్ స్పీకర్‌: రవీంద్రనాధ రెడ్డిగారూ, 1.00 గంటకు బడ్జెట్ ప్రెజెంటేషన్ ఉంది. ఈ లోగా క్లారిఫికేషన్స్ మంత్రిగారు ఇవ్వవలసి ఉంటుంది. డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీ జె. బాబాజీ రావు(గోపాలపురం): అధ్యక్షా, పాప్యులేషన్ విషయంలో పెద్ద సమస్యగా ఉంది. దీనికి కారణం లేట్ మ్యారేజెస్, అవిద్య అనే కారణాలున్నాయి. తల్లిదండ్రులిద్దరికీ ఎడ్యుకేషన్ అవసరం. దాంతో పాటు గ్రామ స్థాయిలోప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డిబేట్స్ ఏర్పాటు చెయ్యాలి. ట్రాన్స్‌పోర్ట్ కోసం వెహికిల్స్‌ను ఏర్పాటు చెయ్యాలి. అదే విధంగా పుట్టిన బిడ్డలకు ఇమ్యునైజేషన్‌కు గాను కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చెయ్యాలి. ప్రాథమిక ఆర్యోగ్య కేంద్రాలలో కోల్డ్ స్టోరేజిలను ఏర్పాటు చెయ్యడానికి ఏం చర్యలు తీసుకుంటారు? క్వాలిఫైడ్ డాక్టర్స్ ఉండాలి. చాలా పి.హెచ్.సిలలో సర్జరీలు చెయ్యడానికి వీలు లేక వేరే చోటకు పంపుతున్నారు. చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎంత మంది ఎలిజబుల్ కపుల్స్ ఉన్నారు? ఎంత మంది ఆపరేషన్స్ చేయించుకుంటున్నారు? ఒక అబ్బాయి కానీ అమ్మాయి కానీ ఆపరేషన్ చేయించుకుంటే విధిగా ఇందిరా ఆవాస యోజన పథకం క్రింద ప్రయోజనం కల్పిస్తారా? ఆలోచించడం కాదు, విధిగా చెయ్యాలి. గతంలో 1970 ప్రాంతాలలో రు. 100 ఇచ్చే వారు. అప్పటికీ, ఇప్పటికీ వేల్యూలో తేడా ఉంది కనుక దానిని రు. 1000కి పెంచుతారా?

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, పి.హెచ్.సిలలో క్రొత్త బిల్డింగ్స్ కట్టిన తరువాత అక్కడ కూడా ఆపరేషన్స్ చేస్తున్నారు. రౌండ్ ది క్లాక్ పి.హెచ్.సిలు ఇచ్చారు. కానీ వాటిలో వాచ్‌మెన్ పోస్టులు లేవు. రాత్రి పూట కుక్కలు తిరగడం వల్ల డెలివరీ అయిన వారికి ఇబ్బందిగా ఉంది. వాచ్‌మెన్ ఉండడం లేదు. ఇస్తారా? కుటుంబ నియంత్రణ చేసే డాక్టర్స్ చిత్తశుద్ధితో చేస్తున్న వారికి వరుసగా మూడు సంవత్సరాల పాటు మొదటి శ్రేణిలో వస్తే, వారికి ఇన్‌సెన్టివ్స్ ఇస్తారా? ఎలిమెంటరీ స్కూల్ టీచర్స్‌కు రాష్ట్రపతి అవార్డ్ ఇచ్చే విధంగా వీరికి కూడా ఏర్పాటు చేస్తారా?

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, మా నియోజక వర్గంలో క్యాంప్ పెట్టి ఫ్యామిలీ ప్లానింగ్ పేరుతో నేను ప్రత్యేకంగా ఇన్సెంటివ్స్ ఇచ్చి, ఆపరేషన్ చేయించుకున్న వారికి ప్రతి ఒక్కరికీ చీరె ఇచ్చాము.. లాటరీ విధానం కూడా ఏర్పాటు చేసి, దానిలో వస్తే, రు. 5000, రు. 6000 వరకూ విలువ గల బహుమతులు అందచేస్తున్నాము. ఇది ప్రభుత్వ కార్యక్రమం కాదు, జాతీయ కార్యక్రమం. అందరూ స్పందించవలసిన అవసరం ఉంది. మంత్రిగారు ఇన్సెంటివ్స్ ఇవ్వడం లేదు. కుపల్సరీగా ఇస్తారా? మాండేటరీ చేసి, లెజిస్లేషన్ ఏదయినా తెస్తే బాగుంటుంది.

డా. జి. ఉమ : మేడమ్, డబుల్ పంక్చర్ ల్యాప్రోస్కోపిక్ సర్జరీ విషయంలో గ్రామీణ ప్రాంతాలలో సరైన అవగాహన లేదు. పాప్యులేషన్ కంట్రోల్ కోసం దానిపై అవగాహనకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ జి. జైపాల్ యాదవ్(కల్వకుర్తి): అధ్యక్షా, లోకల్ బాడీస్‌లో ఇద్దరు పిల్లలు ఉంటే ఎలిజిబిలిటీ ఉంటుంది. ప్రభుత్వ పథకాలలో కూడా అదే విధానం ఉంటే ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాం చక్కగా సక్సెస్ అయ్యే అవకాశం ఉంది. జిల్లాలలో అక్కడి జనాభా ప్రకారం ఎక్కువ కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ చేయించుకుంటే ఆ జిల్లాలకు ప్రత్యేకంగా పథకాలు మంజూరు చేస్తారా? మహబూబ్‌నగర్ జిల్లాకు 429 ఆర్.సి.హెచ్.ఎస్‌లు పైలెట్ ప్రాజెక్ట్ క్రింద శాంక్షన్ చేశారు. వాటిని ఎప్పుడు ప్రారంభిస్తారు?

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, తిప్పేస్వామిగారు చెప్పారు. పి.హెచ్.సి క్రింద 627 కొత్త హాస్పటల్స్ కట్టాము. మంచి ఆపరేషన్ థియేటర్స్ కట్టాము. బెడ్ స్ట్రెంగ్త్ పెంచాము. ఫ్యామిలీ హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రాం పెద్ద యెత్తున్న క్యాంప్స్ నిర్వహిస్తున్నాము. ఆపరేషన్స్‌కు సౌకర్యాలు లేవు, స్కూల్స్‌లో, చౌల్ట్రీస్‌లో చేస్తున్నారని అన్నారు.అది వాస్తవం కాదు. ఫెయిల్యూర్స్ గురించి చెప్పారు. ఒకటి, రెండు కేసులు ఉంటే ఉండవచ్చు. కరెక్ట్ చెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నాము.

మ 12.50

అదే విధంగా హేమ గారు సంబంధం లేకపోయినా వేరే హాస్పిటల్స్ గురించి చెప్పారు. దానిని గురించి కూడా చర్య తీసుకుంటాము. నర్సింహయ్య గారు పిహెచ్‌సి లలో సౌకర్యాలు కల్పించమన్నారు. 627 హాస్పిటల్స్‌లొ ఈ నాడు ఆపరేషన్ థియేటర్స్ కట్టాము. సుఖీభవ ను సరిగా అమలు చేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నాము. కండోమ్స్ విషయంలో వెండింగ్ మెషీన్స్ పెట్టాలని అన్నారు. అది సాధ్యం కాదు కానీ హైవేస్ దగ్గర, ధాబాస్ దగ్గర వీలయిన చోట్ల ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ క్రింద కానీ ఫ్యామిలీ ప్రోగ్రామ్ క్రింద కానీ పెట్టడం జరిగింది. పెదరత్తయ్య గారు ఇద్దరు ఆడపిల్లలున్నా, ఇద్దరు మగపిల్లలున్నా మూడవ పిల్లవానికి పోతున్నారని చెప్పారు. ఇది అక్కడక్కడా జరుగుతోంది. మనం అయితే మోటివేట్ చేస్తున్నాము. వన్ ఆర్ టూ చిల్డ్రన్ అన్నది చట్టం ఏమీ లేదు.

అదే విధంగా జీవన్ రెడ్డి గారు గవర్నమెంట్ ప్రోత్సాహం గురించి అడుగుతున్నారు. ఈ నాడు కేంద్రప్రభుత్వం ఇస్తున్నది ఒక కేసుకు రు.120 లు మాత్రమే. దానిని రు.500 లకు పెంచి రు.25 కోట్లు రాష్ట్రప్రభుత్వం అదనంగా భరిస్తున్నదని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ సర్వెంట్స్‌కు ఇంక్రిమెంట్స్ ఇస్తున్నారు అంటే అది మేము చేసింది కాదు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. ఈనాడు నన్ను ఏమి చేయమంటారు? బాలికల సంరక్షణ పథకం వుమన్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కు తెలియజేస్తాను. అది సక్రమంగా అమలు చేయడానికి అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుంది. రవీంద్రనాథ్ రెడ్డి గారు వారు కూడా డాక్టరే. నాకు మొత్తం తెలుస్తుందని నేను చెప్పడం లేదు. తెలియనివి వారి నుంచి తెలుసుకునే ప్రయత్నం చేస్తాను. దానిలో తప్పు లేదు. ఫ్యామిలీ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ స్మాల్ ఫ్యామిలీ నారమ్స్ న్యూట్రిషన్ వాటి అన్నిటిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. డెత్స్ అండ్ బర్త్స్ దాదాపు నూరు శాతం రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం ఉద్దేశ్యం. ఇమ్యునైజేషన్ గురించి సరిగా ఇన్‌ఫర్మేషన్ రావడం లేదన్నారు. ఈ నాడు జననీ కార్యక్రమం ద్వారా టోటల్‌గా సర్పంచులను రెవ్యూ చేయమన్నారు. వాటిని అన్నిటినీ రెవ్యూ చేస్తాము. వాటి అన్నిటి సమాచారం తెప్పించుకుంటాము. ఇన్సెంటివ్స్ పెట్టమన్నారు. వాటి గురించి ఆలోచన చేస్తాము. బాబాజీ రావు గారు, రెడ్యానాయక్ గారు, గద్దె బాబూ రావు గారు, వెంకట్రావు గారు, ఉమ గారు, జైపాల్ యాదవ్ గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. వాటిని అన్నిటినీ పరిశీలించడం జరుగుతుంది అని మనవి చేస్తున్నాను.

ఈ ఫ్యామిలే వెల్ఫేర్ ఆపరేషన్స్ ఏవైతే జరుగుతున్నాయో వాటికి మీరు అందరూ ప్రోత్సహించి అధిక సంఖ్యలో చేయించే విధంగా మీరు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మేడమ్, దయచేసి సమస్య తీవ్రతను గూర్చి అర్థం చేసుకోండి. గౌరవ మంత్రి గారు సమస్యను దాట వేయడం కాదు. అమ్మా మీకు కూడా తెలుసు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఆపరేషన్ చేయించుకుంటే ఒక ఇంక్రిమెంట్ ఇస్తున్నది. నేను ఏమంటున్నానంటే – ఫోర్త్ క్లాస్ ఎంప్లాయి ఆపరేషన్ చేయించుకుంటే కనీసం నెలకు రు. 50 నుంచి 100 లు బెనిఫిట్ అవుతుంది. ఆయన రిటైర్ అయ్యేనాటికి లక్ష రూపాయలు సహాయం అందుతుంది. ఒక ఐఏఎస్ ఆఫీసర్ ఆపరేషన్ చేయించుకుంటే కేంద్రప్రభుత్వం ఇంక్రిమెంట్ ఇస్తున్నది. అతి సామాన్యుం, నిరుపేద గ్రా మీణ ప్రాంతంలో ఉన్న కుటుంబం వారికి కుటుంబం పట్ల అవగాహన ఉండదు. వారికి ప్రోత్సాహంగా ఇన్సెంటివ్స్ ఇస్తారా? ఉద్యోగస్తులు ఆర్గనైజ్డ్ సెక్టార్ కాబట్టి దానిని తొలగించడం సాధ్యం కాదు కాబట్టి ఆన్ పార్ ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగికి ప్రోత్సాహం ఇస్తున్నారో అదే విధంగా ఆపరేషన్ చేయించుకున్న నిరుపేదలకు ఇవ్వవలసిన అవసరం ఉంది.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:- ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రతి కుటుంబం కూడా వారి కుటుంబం కోసం వారు చేసుకోవాలి. ఏదో ప్రభుత్వం కోసం చేస్తున్నది కాదు. మన కోసం చేసుకుంటున్నాము. ఈనాడు ఇన్సెంటివ్స్ పెట్టింది మా ప్రభుత్వం కాదు. ప్రభుత్వ ఉద్యోగులకు పెట్టిన ఇన్సెంటివ్స్ కేంద్రప్రభుత్వం రు.120 లు ఇస్తుంటే మేము అదనంగా రు.380 లు ఇస్తున్నాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- మేడమ్ ప్లీజ్ ట్రై టు అండర్‌స్టాండ్ ది ఇస్యూ. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఇస్తున్నారు. నిరుపేదలకు ఇవ్వడం లేదు. ఈ వ్యత్యాసాలను తొలగించవలసిన అవసరం ఉంది. ఆ బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:- దే ఆర్ గెట్టింగ్ ది బెనిఫిట్. ముఖ్యంగా గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఆపరేషన్స్ చేయించుకుంటున్నారు. ఇన్సెంటివ్స్ పొందుతున్నారు. దానిలో ఏమీ లేదు. ఈ నాడు ప్రభుత్వం కూడా ఐఏవై హౌసింగ్, డిఆర్‌డిఏ పథకాల ద్వారి వీరికి సహాయం అందించడం, ఆదరణ ద్వారా సహాయం అందించడం కోసం ఆలోచన చేస్తున్నది. ఇన్సెంటివ్స్ అందించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది అని సవినయంగా మనవి చేసుకుంటున్నాను. ఈ నాడు రాష్ట్రంలో 144 ఎలిజిబుల్ కపుల్స్ ఉన్నారు. ఆల్‌రెడీ 80 లక్షల మంది ఫ్యామిలీ వెల్ఫేర్ అడాప్షన్ చేసుకోవడం జరిగింది. ఇంకా 60 లక్షల మంది ఉన్నారు. దాదాపు ఈ సంవత్సరం సుమారు 8 లక్షలు చేయాలని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. దాని కోసం ఆలోచన చేస్తున్నాము. టార్గెట్ లేదు. ఈ విధంగా ఈనాడు గవర్నమెంట్ ఎంప్లాయీస్‌కు వీరికి డిస్పారిటీ చూపిస్తున్నారు అంటున్నారు. ప్రతి కుటుంబం కూడా వారి బాగు కోసం వారు చేసుకుంటున్నది. మోటివేట్ చేస్తున్నాము. గవర్నమెంట్ ఎంప్లాయీస్‌ది ఈనాడు మా ముందు ఉన్న సమస్య కాదు.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- రాష్ట్రంలో సామాన్యుల గురించి లక్ష్యం లేదు. రాష్ట్రంలో సామాన్య రైతుకానీ, రైతు కూలీ గ్రామీణ ప్రాంతంలో ఉన్న దళిత, బలహీన వర్గాల వారు ఆపరేషన్ చేయించుకుంటే ఉన్నత వర్గాల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు ఆపరేషన్ చేయించుకుంటే ఏ విధంగా ఆర్థిక సహాయం ప్రోత్సాహం ఇస్తున్నారో దానితో సరిసమానంగా వీరికి కూడా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదా, లేదా? చెప్పండి. బాలిక సంరక్షణ పథకం నూటికి నూరుపాళ్లు అమలు చేయడం లేదు. కనీసం ఐఏవై క్రింద ఇల్లు మంజూరు చేయించండి అంటే వారు అంగీకరించడం లేదు. సరయిన విధానం లేదు.

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి(సిర్పూర్):- 24 గంటలు వైద్య సేవలు అందిస్తామని పిహెచ్‌సిలు , కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ అవి పూర్తిగా 24 గంటలు వైద్య సేవను అందించడం లేదు అన్నది వాస్తవం.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- పాపం జీవన్ రెడ్డి గారు చాలా అమాయకులు. ఆయన ఇన్సెంటివ్స్ అడుగుతున్నారు. వారు సివిల్ సప్లయ్స్ మినిస్టర్‌గా ఉన్నారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. ఆపరేషన్ చేయించుకుంటే ఇన్సెంటివ్స్ ఇస్తారా?

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- జీవన్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఈ రోజు రు. 120 లు మాత్రమే ఇస్తున్నారు. రు. 380 లు బికాజ్ ఈ కుటుంబాలు వేజెస్ కోల్పోతున్నారు కాబట్టి వేజెస్ పెరిగాయి కాబట్టి దాని కోసం చంద్రబాబు నాయుడు గారు చేసింది. అది కూడా జీర్ణించుకోలేకపోతే ఎట్లా? మీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఏమి ఇస్తున్నారో పోయి చూసుకోండి. రాజ్యలక్ష్మి గారు చెప్పింది 400 పిహెచ్‌సిలలో రౌండ్‌ది క్లాక్ చేశాము. ఎక్కడైనా సరే గౌరవసభ్యులు నా దృష్టికి తీసుకు వస్తే, ఎక్కడైనా జరగకపోతే అన్ని చర్యలు తీసుకుంటాము.

Madam Speaker:- Now, Presentation of Budget.

## 2002-2003 సం .నకు బడ్జెట్ సమర్పణ